
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 355, పేజీలు : 12 వెల : 6.50


అయోధ్య మందిరంలో మరో రెండు రాముని విగ్రహాలు

పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ పథకాల్లో మార్పులు

5లో



## సమితి భద్రతామండలి సంస్కరణలపై భారత్ కృషి భేష్!

### ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ చైర్మన్ డెన్నిస్ ఫ్రాన్సిస్

**ఐక్యరాజ్యసమితి, జనవరి 24:** ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలిలో సంస్కరణలు రావాలని భారత్ అవిరళ కృషిచేస్తోందని, సమితి సర్వప్రతినిధుల సభ ఛైర్మన్ డెన్నిస్ ఫ్రాన్సిస్ చెప్పారు. భద్రతామండలి సంస్కరణల పరంగా ప్రగతి ఇప్పటికీ మందగమనంతోనే ఉందని, అయితే భారత్‌కృషిమాత్రం ప్రశంసనీయమని డెన్నిస్ అన్నారు. సంస్కరణల పరంగా భారత్ ఇప్పటికే జి4 దేశాలతో సంప్రదింపులు జరిపిందని, సంస్కరణలకు గడువు వచ్చే రెండేళ్లలోనే మొత్తం సంప్రదింపులు అన్నీ పూర్తిచేయాలని భావించినట్లు తెలిపారు. ఈనెల 22నుంచి 26వరకూ ఫ్రాన్సిస్ భారత్‌లో పర్యటిస్తున్నారు. భారత ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ ప్రతినిధులతో సమగ్ర చర్చలుజరుపుతున్నారు. సుస్థిరత, బహుపాక్షికత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా వంటి వాటిపై ఆయన భారత ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. సంస్కరణల ప్రరంగాప్రగతి ఇప్పటికీ మందగమనంతోనే ఉందన్న అంశంతో ఏకీభవిస్తూ మరింతకృషి జరగాలని అంతర్‌ప్రభుత్వాలతో సంప్రదింపులు సభ్యదేశాలమధ్య సమగ్రస్థాయిలో జరగాల్సి ఉందని, సంస్కరణల ప్రక్రియను మరింత వేగవంతంచేసేందుకు రాజకీయ ధృఢసంకల్పం కూడా అవసరమని ఆయన అన్నారు.

## డిగ్రీ కాలేజీల్లో 290 పోస్టుల భర్తీ ఆరంభం

### ఫిబ్రవరి 13 దాకా దరఖాస్తులకు అవకాశం

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో డిగ్రీ కళాశాలల్లో290 లెక్చరర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అర్హులైన అభ్యర్థులు ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 13 అర్ధరాత్రి 11.59 గంటల వరకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.గతేడాది డిసెంబర్ 30న మొత్తం240 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా..తాజాగా మరో50పోస్టులను పెంచుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.
సబ్జెక్టుల వారీగా పోస్టుల ఖాళీలు బయోటెక్నాలజీ 4,బోటనీ,20,కెమిస్ట్రీ23,కామర్స్ 40,కంప్యూటర్ అప్లికేషన్స్ 49, కంప్యూటర్ సైన్స్ 48, ఎకనామిక్స్ 15, ఇంగ్లిష్ 5,హిస్టరీ15, మేధమేటిక్స్ 25, మైక్రో బయోలజీ 4,పొలిటికల్ సైన్స్ 15,తెలుగు7,జువాలజీ 20 చొప్పున మొత్తం290 పోస్టులను భర్తీ చేయనున్నారు.వేతనం పరంగా ఈ పోస్టులకు ఎంపికైన వారికి నెలకురూ.57,700-రూ.1,82,400 వరకు వేతనం ఉంటుంది.వయో పరిమితిని విషయాన్ని గమనిస్తే 2023 జులై1 నాటికి అభ్యరుల వయస్సు 42 ఏళ్ల మించరాదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు,ఎక్స్ సర్వీస్‌మెన్,ఎన్‌సీసీ కేటగిరికి చెందినవారికి మూడేళ్లచొప్పున వయో ≫2

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు



### వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

### పంట పెట్టుబడి సాయంతో పాటు ప్రకృతి విపత్తులలో పరిహారం: సిఎం జగన్


**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఉంది.
ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ- క్రాపింగ్, బహు ళార్ధక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది.50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటి కప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.
గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్ల బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు.ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గతప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీమొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు ≫2

## లోకేష్ రెడ్‌బుక్ కేసు విచారణ 30కి వాయిదా

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వహయాంలో కుంభకోణాలపై కేసుల దర్యాప్తును ప్రభావితం చేసేలా కీలక సాక్షులను భయభ్రాంతులకు గురిచేసేలా నారా లోకేష్, అధికారులను బెదిరిస్తున్నారన్న సిఐడి పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది. గతంలో ఆయన ఇచ్చిన 41ఏ నోటీసులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సిఐడి అధికారులు న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలు చేసారు. ≫2

## 'జనసేన'కు గ్లాసు గుర్తు ఖరారు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకి గాజు గ్లాసును గుర్తుగా ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు విడుదల చేసింది.. ఈ ఉత్తర్వులు ఈమెయిల్ ద్వారా జనసేనపార్టీ కేంద్ర కార్యాలయానికి అందాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేనపార్టీ అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తును కేటాయించాల్సిందిగా ఎపి ఎన్నికలసంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది.
గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన సంగతి విదితమే. ఈ ఉత్తర్వు కాపీలను పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారంపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు అందజేశారు.



## పవన్‌తో కొణతాల భేటీ

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి.. తాజాగా ఎస్వీబిసి మాజీ ఛైర్మన్ ప్రముఖ నటుడు పృధ్వీరాజ్, ప్రముఖ సినీ నృత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ పార్టీలో చేరారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ≫2

## నీటిలో తేలిన ఆధార్ కార్డులు!



రాళ్లగెడ్డలో నీటిలో పడేసి ఉన్న వాటిని తీస్తున్న వాలంటీర్

### గిరిజనుల 236 ఆధార్ కార్డులు రాళ్లగెడ్డలో ప్రత్యక్షం

### ఈ ఘటనపై ఉన్నతధికారుల విచారణకు ఆదేశాలు

### హుకుంపేట పోస్టుమాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ

### కార్డులను ఆరబెట్టి గిరిజన లబ్ధిదారులకు అందజేత

**పాడేరు/ హుకుంపేట,జనవరి24,ప్రభాతవార్త:** గిరిజనులకు సంబంధించిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా లబ్ధిదారులకు అందించాల్సి ఉండగా హుకుంపేట తపాలా శాఖ పోస్టుమాస్టర్ విధులపట్ల ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని ఆధార్ కార్డులను పంపిణీ చేయకుండా సమీపంలో ఉన్న రాళ్లగెడ్డలో పారేసిన సంఘటనపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ విచారణకు ఆదేశించారు. అంతేకాకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హుకుంపేట పోస్టు మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ సంబందిత వ్యవహారంపై హుకుంపేట మండల తహాశీల్దార్ రాజ్యలక్ష్మి విచారణ జరిపించామన్నారు. రాళ్లగెడ్డలో గిరిజనులకు సంబందించిన ఆధార్ కార్డులు పారేయడంపై విచారణ జరిపి ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,హుకుంపేట పోలీస్ స్టేషన్,తపాలాశాఖ ఉన్నతధికారులను ఫిర్యాదు చేసినట్టు మండల తహాశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.వివరాల్లోకి వెళితే హుకుంపేట మండలం దిగుడుపుట్టు,డి.చింతలవీధి,గత్తూం,దాలిగుమ్మడి,జీలుగుపుట్టు,శోభకోట,మర్రిపుట్టు,బారాపల్లి,బారామసి,కుంతుర్ల గ్రామాలకు చెందిన 236 ఆధార్ కార్డులు హుకుంపేట పోస్టల్ బ్రాంచ్ పోస్టాఫీసుకు వచ్చాయి. అయితే వీటిని సంబందిత గిరిజనులకు పోస్టల్ సిబ్బంది ద్వారా ఆయా గ్రామాలకు వెళ్లి డెలివరీ చేయాల్సి ఉంది.
అయితే పోస్టు మాస్టర్ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడే ఆధార్ కార్డులను కొన్నిరోజులు పోస్టాఫీసులో లబ్దిదారులకు పంపిణీ చేయకుండా ఎవరికీ తెలియకుండా హుకుంపేట రాళ్లగెడ్డలో వీటిని పారేయడంతో గెడ్డలో ప్రత్యక్షం అయ్యాయి. ఈ కార్డులు గెడ్డలో కొట్టుకుపోతాయనుకున్నారు. అయితే మరుసటి రోజు హుకుంపేటకు చెందిన వాలంటీర్ హరి బహిర్భూమికి వెళ్లగా గెడ్డలో కొన్ని కొట్టుకుపోతూ,నీటిలో పడి ఉన్న ఆధార్ కార్డులను గుర్తించి వాటిని కొంతమంది సహకారంతో నీళ్లలో నుంచి బయటకు తీసారు. దీంతో ఆధార్ కార్డులను పరిశీలించగామండలంలో ఉన్న ≫2



బుధవారం విశాఖలో మాట్లాడుతున్న షర్మిల

## ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

### టిడిపి, బిజెపితో కుమ్మక్కై రాష్ట్రాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీ

### జగన్ పార్టీనుంచి కాంగ్రెస్‌లోకి రానున్న 120 మంది

### విశాఖలో మీడియాతో పిసిసి చీఫ్ షర్మిల

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త:** బిజెపితో వైఎస్సార్సీ కంటికి కనిపించని పొత్తు అని, టిడిపి అందరికీ చెప్పుకుంటూ పెట్టుకున్న పొత్తు అని రెండు పార్టీల వారు బిజెపికి తొత్తులుగా మారి వారి భుజాలపై మోస్తూన్నారని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బుధవారం ఆమె ఒక హోటల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ముందుగా కొంత మంది వైఎస్సార్సీ నుండి ముఖ్యనాయకులు ≫2

## చంద్రబాబు బెయిలుపై 'సుప్రీం'కు ప్రభుత్వం

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగు రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి. టిడిపి అదినేత చంద్రబాబు బెయిల్‌పై ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేసింది.ఈ కేసులో ఆయన సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉన్నందున ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరింది,ఇన్నర్ రింగు రోడ్డు కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ఆయన ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు సన్నిహితులకు అనుకూలరీతిలో వ్యవహరించారని సిఐడి ఆరోపణ,ఆ క్రమంలోనే ఆయన ఉండవల్లిలో ఉంటున్న నివాసగృహాన్ని లింగమనేని రమేష్ అనే వాణిజ్య,స్థిరాస్థి వ్యాపారి నుంచి పొందారని సిఐడి అభియోగించింది.ఈ కేసులో ఆయనతో పాటు అప్పటి పురపాలకశాఖ మంత్రి పి,నారాయణ, ఆయన బంధువులు నిందితులుగా ఉన్నారు.ఈ వ్యవహారంలో హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేసూనత సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది.చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఎపి హైకోర్టు బెయిల్ ఇచ్చింది.దానిపై సిఐడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

**కోడికత్తి కేసులో శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్**

కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో ఎస్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచినచ సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని. దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది దర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యకినత ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టును వివరించారు. వాదనలు విన్న దర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

### నేడు షర్మిల, 29న చంద్రబాబు, 30న జగన్ ఏలూరు రాక

### వివిధ పార్టీల అగ్రనేతల పర్యటనలతో పెరిగిన ప్రచార హోరు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన పార్టీలు పోటా పోటీగా ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తూ తమ సత్తా చాటుకుంటుంటే బిజెపి సైతం తనదైన శైలిలో రాష్ట్రంలో పురంధరేశ్వరి ద్వారా ప్రచార కార్యక్రమాలకు పదును పెట్టింది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ సైతం తామేమి తక్కువ కాదంటూ రాష్ట్ర రాజకీయాల్లో నూతన మార్పులు తీసుకువచ్చేందుకు వైఎస్.రాజశేఖరరెడ్డి తనయు రాలు వైఎస్.షర్మిలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించి రాష్ట్ర రాజకీయాల్లో రసవత్తర పోరుకు తెరలేపింది. ఈ తరుణంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించే ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం జోరందుకుంది. ఇందులో భాగంగానే రాజకీయ పార్టీల అగ్రనేతలు ముందస్తు ఏలూరు జిల్లా పర్యటనలు తీవ్ర చర్చకు దారితీసి 2024వ సంవ త్సరం ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల రణరంగం తీవ్ర పోటీని తలపిస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఏలూరు జిల్లాలో ప్రధాన పార్టీల అగ్రనే తలు తరచు పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తుండటం రాజకీయ నేతల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఇప్పటికే అధికార పార్టీ జిల్లాలో అసెంబ్లీ బరిలోకి దింపే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు శంఖం పూరించి గత నాలుగున్నర సంవత్సరాలుగా వెఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టే విధంగా కృషి చేస్తుంది.
అదే విధంగా ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు సైతం తమ అభ్యర్థులను అధికారికంగా ఇంకా పూర్తిగా ప్రకటించకపోయినప్పటికీ అసెంబ్లీ నియో జకవర్గ ఇన్‌చార్జిలను నియమించి వారిని సైతం నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ అధికార పార్టీ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది. వీటితో పాటు బిజెపి సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తమ పునాదులు వేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. అయితే ఎన్నికల కమిషన్ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాని స్పష్టం చేయడంతో ఏలూరు జిల్లలో పార్టీల అగ్రనేతలు సభలు నిర్వహించడానికి తేదీలు ఖరారు చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25వ తేదీన ఏలూరు నగరంలో నూతన పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల తొలిసారి పార్టీ ముఖ్య నేతలతో ఎన్నికల సన్నాహక సదస్సు నిర్వహిస్తుండగా, 29వ తేదీన ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో గల భీమడోలు గ్రామంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహణకు టిడిపి నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మరో వైపు ఈ నెల 30వ ≫2



ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకలకు హాజరైన ప్రధాని మోదీ

## కాంగ్రెస్ పార్టీవి చెత్త రాజకీయాలు: సిఎం జగన్

**తిరుపతిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెత్త రాజకీయాలకు నాంది పలుకుతూ, కుటుంబంలోనే చీలిక తెచ్చి డర్టీ రాజకీయాలు చేయడం పార్టీ సాంప్రదాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం తిరుపతిలో జరిగిన ఓ మీడియా సంస్థ విద్యాసంస్థకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యారంగంలో తమ ప్రభుత్వం తీసుకున్న అనేక మార్పులను వివరిస్తూ, అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. రాజకీయాల అంశానికివస్తే రాష్ట్రంలో చెత్తరాజకీయాలు నడుస్తున్నాయని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చీలిక తెచ్చి, తమ బాబాయిని వివేకానందరెడ్డిని మంత్రిగా చేసి, తమపై పోరాటానికి పావుగా వాడారనే విషయాన్ని గుర్తు చేశారు. చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ మరోసారి తమపై తమ సోదరిని ప్రయోగించిందని, దేవుడే వారికి గుణపాఠం చెబుతారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రతి పక్షాలన్నీ ఏకమై తమ ప్రభుత్వంపై కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలన్న దృఢ సంకల్పంతో విద్యారంగంలో సమూలంగా మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మనబడి నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రాథమిక విద్య నుండి ఇంగ్లీష్ మీడియంను విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు. అమ్మఒడి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియంను ప్రాథమిక విద్య నుండి అమలు చేయాలన్న ఉద్దేశాన్ని కొందరు పెద్దలు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తాము ఎవరిపైన కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విషయంలో కూడా చట్టం తన పని తాను చేసుకొంటూ వెళుతుందన్నారు.

## నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

≫ గిరిజన గ్రామాలకు చెందిన 236 మంది గిరిజనుల పేర్లతో ఆధార్ కార్డులు ఉన్నాయి. ఈ విషయంపై సంబందిత అధికారులకు సమాచారం అందటంతో ఎంతో విలువైన ఆధార్‌కార్డులను లబ్దిదారులకు అందించ కుండా గెడ్డలో పోస్టు మాస్టార్ పారేయడంతో ఉన్నతధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించి విచారణకు ఆదేశించారు. రాళ్లగెడ్డలో పారేసిన ఆధార్ కార్డులను బయటకు తీసి ఈ కార్డులను ఆరబెట్టి సంబందిత గ్రామాలకు వెళ్లి ఆధార్ కార్డులను అందజేసారు. అయితే ఉద్దేశ పూర్వకంగానే పోస్టు మాస్టర్ రాళ్లగెడ్డలో ఆధార్ కార్డులను పారేసారని నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. ఇదిలా ఉండగా ఆధార్ కార్డులను గెడ్డలో పడేసిన సంఘటనపై తపాలాశాఖ ఉన్నతధికారులు తీవ్రంగా పరిగణిస్తూ ఈఘటనపై బుధవారం హుకుంపేటవచ్చి విచారణ నిర్వహించి వెళ్లినట్టు తెలిసింది. ఆధార్‌కార్డు అన్నింటికీ ఆధారంగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పథకాలు పొందటానికి ముఖ్యభూమిక పోషిస్తున్న ఈ కార్డులను పోస్టు మాస్టార్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

≫ విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరాంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేలమెగావాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితరప్రక్రియలు చురుగ్గా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు, మీటర్ల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రాన రైతులు అదనంగా ఒక్క రూపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు. ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## విచారణ 30కి వాయిదా

≫ గతంలో 41ఏ నోటీస్ కింద సిఐడి విచారణకు హాజరైన సందర్భంగా విధించిన ఆంక్షలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం, ఈ కేసుల్లో కీలక సాక్షులుగా ఉన్న అధికారులు, న్యాయస్ధానంలో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారులు పేర్లను రెడ్‌బుక్‌లో రాసానన్నారు.

వారి సంగతి తేలుస్తానని లోకేష్ పలు మీడియా సంస్ధలకు ఇచ్చిన ఇంటర్వూల్లో బెదిరించిన విషయాన్ని ఆధారాలతో సహా నివేదించింది. రెడ్ డైరీ పేరుతో కీలక సాక్షులను బెదిరిస్తున్న లోకేశ్ అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని పిటిషన్‌లో అభ్యర్దించింది. ఈ కేసులో జారీ చేసిన నోటీసులను తీసుకునేందుకు లోకేష్ విముఖత వ్యక్తం చేసారు. ఈ నోటీసులు అందించేందుకు వెళ్లిన సిఐడి అధికారులకు అందుబాటులోకి రాలేదు. దాంతో నోటీసులను పోస్టు లోకేష్ నివాసానికి పంపారు. ఆ నోటీసులను తీసుకునేందుకు లోకేష్ నిరాకరించారు.

నోటీసులను లోకేష్ మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించినా కుడా ఆయన స్పందించలేదన్నారు. దాంతో ఆ విషయాన్ని కుడా సిఐడి అధికారులు న్యాయస్దానం దృష్టికి తీసుకెళ్లారు. న్యాయస్థానం ద్వారా నోటీసులు జారీ చేయాలని కోర్టు రిజిస్ట్రార్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. లోకేష్‌గాని, ఆయన తరపున న్యాయవాదులుగాని విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని లోకేష్ తరపు న్యాయవాదులు ఏసీబీ న్యాయస్దానాన్ని కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

## కొణతాల భేటీ

≫ ఈసందర్భంగా వీరికి పార్టీ కండువాలు కప్పి పవన్ సాదారంగా ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని, పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పవన్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో చురుగ్గా ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్పంచుకోవాలనిచెప్పారు. ఈసందర్భంగా పృధ్వీరాజ్ తన కుటుంబసభ్యులను పవన్‌కు పరిచయం చేశారు. ఇదిలా ఉండగా మాజీ సీనియర్ నాయకుడు కొణతాలరామకృష్ణ బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు.



న్యూఢిల్లీలో రిపబ్లిక్‌డే వేడుకలకు సిద్ధమైన డిఆర్‌డిఓ శకటం

## అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకే వారికి సంక్షేమంలో భాగస్వామ్యం: సజ్జల

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అణగారిన వర్గాల అస్దిత్వాన్ని నిలిపేందుకు, సంక్షేమంలో వారిని భాగస్వామ్యులను చేసేందుకు సిఎం జగన్ ఎందరు ఎన్ని అడ్డంకు సృష్టించినా అడుగులు ముందుకు వేస్తుంటారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ల సంక్షేమ సంఘం 2024- డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు.

పథకాలు, సంస్కరణల్లో సీఎం జగన్ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసారు. అణగారిన వర్గాలను తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. టిడిపి హయంలో పథకాలు కొందరికే దక్కేవన్నారు. సిఎం జగన్ అర్హులైన వారిని వెతికి మరీ ఇచ్చారన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళలో జరిగినంత సంక్షేమం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరుగలేదన్నారు. ఎన్నికలు జరుగబోతున్నాయి. మీ భవిష్యత్తు మారాలంటే, మీరంతా ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి, ఏ చిన్న తేడా జరిగినా పేదలకు జరుగుతున్న మంచి దూరరమైపోతుంది. ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయి. వారి అనుకూల ప్రసారమాధ్యమాలు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నాయి. అభివృద్ధికి పబ్లిసిటి అవసరంలేదని సిఎం జగన్ భావించారు. ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దళిత, బహుజన బంధువు సిఎం జగన్ ఉన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలను మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లుగా గుర్తింపును ఇచ్చింది.

## వైఎస్ వివేకా హత్యకేసు నిందితుడు దస్తగిరికి బెయిల్ మంజూరు

**పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న షేక్ దస్తగిరికి కిడ్నాప్‌కేసుకు సంబంధించి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయాన్ని దస్తగిరి తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఎర్రగుంట్లలో ఓ ప్రేమ వ్యవహారంలో అమ్మాయిని కిడ్నాప్ చేశారన్న కేసులో దస్తగిరిని పోలీసులు అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు గత 86 రోజులుగా కడప జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వేముల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదైంది. ఈ కేసును అటాచ్ చేశారు. ఈ రెండు కేసులపైన సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న దస్తగిరికి బెయిల్ మంజూరైంది.

## పోస్టుల భర్తీ ఆరంభం

≫ సడలింపు కల్పించారు. అభ్యర్థులు దరఖాస్తు రుసుం రూ.250తో పాటు ప్రాసెసింగ్ ఫీజు రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్, తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలతో పాటు మరికొందరికి ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు. పరీక్ష విధానం, మార్కులు కేటాయింపు విధానాన్ని గమనిస్తే, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటుంది. మెత్తం 450 మార్కులకు పరీక్ష ఉంటుంది. పేపర్-1జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీతో ఉంటుంది. 150 ప్రశ్నలకు 150మార్కులు. ఈపరీక్షకు150 నిమిషాలు కేటాయించారు. అలాగే, అభ్యర్థులు ఎంచుకున్న సబ్జెక్టుపైనే పేపర్-2 పరీక్ష ఉంటుంది. 150 ప్రశ్నలకు 300 మార్కులు ఉంటాయి. 150 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒక్కో తప్పు సమాధానానికి 1/3 నెగెటివ్ మార్కు ఉంటుంది. ఈపరీక్షకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు ఉండాల్సిన విద్యార్హతలు, సబ్జెక్టుల వారీగా పరీక్ష సిలబస్, కేటగిరీలు, జోన్‌లవారీగా పోస్టులు.. తదితర పూర్తి వివరాలను పిడిఎఫ్‌లో చూడోచ్చని ఎపిపిఎస్సీ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

≫ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరే వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గొంపా గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు కొయ్యా ప్రసాద్‌రెడ్డి తో పాటు సుమారు 120 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని వాటికి టిడిపి , వైఎస్సార్సీ బిజెపి కుమ్మక్కు రాజకీయాలే నిదర్శనం అని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత పది సంత్సరాలు ప్రత్యేకహోదా కల్పిస్తామని చెప్పితే కాదు 15 సంత్సరాలు ప్రత్యేక హోదా కావాలని మాయ మాటలు చెప్పిన బిజేపీ అధికారంలోకి వచ్చిందని అప్పడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రత్యేక హోదా కోసం మాట్లాడకుండా ఉండి పేకేజీ అని ప్రజల వద్దకు తీసుకుని చంద్రబాబు వచ్చారని తెలిపారు. అదే సమయంలో అధికారం కోసం వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకొని రాలేరని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తీసుకొని వస్తానని చెప్పి తనకు 25 మంది ఎంపీలు కావలని అడిగారని గుర్తు చేసారు. దీంతో ఆంధ్ర ప్రజలు జగన్‌కు ఎన్నుకోవడం తో అధికారంలోకి వచ్చినతరువాత ఒక్క సారైనా ప్రత్యేక హోదా కోసం గాని పేకేజీ కోసం గాని అడిగిన దాఖలాలు లేవని ఆమె విరుచుకుపడ్డారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతేక హోదా అని రైల్వే జోన్ అని ఎన్నో చెప్పి వాటికి కోసం పోరాటాలు చేసారని ఇప్పుడు ఆ పోరాటాలు ఎక్కడ ఉన్నాయని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ హైయాంలో గంగవరం పోర్టు నిర్మాణం చేపట్టి కొంత వాటా ప్రభుత్వానికి ఉంచి గంగవరం పోర్టుకు అనుమతులు ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డి అని ఆమె చెప్పారు. అటువంటి ఆయన కడుపున పుట్టిన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ గంగవరం పోర్టు ను సర్వనాశనం చేసి ఆరు వందల కోట్లు రూపాయలకు అమ్మకాలు చేసారని ఆదాని చేతుల్లో పెట్టారని దీంతో ప్రజలకు గంగవరం పోర్టు పూర్తిగా దూరం చేసారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఇందిరాగాంధీ శంఖుస్దాపన చేసిన స్టీల్‌ప్లాంట్‌ను అడ్డగోలుగా అమ్మోస్తానని ప్రకటిస్తే వాటి కోసం మాట్లాడేది లేదని , పోలవరం రాష్ట్రానికి ఒక వరం అని అటువంటి పోలవరం సర్వనాశనం చేసారని , పేకేజీలు తీసుకొనిరాలేరని , ప్రత్యేకహోదా తేలేరని రైతులను ఆదుకోలేరని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. వైఎస్సార్సీ, టిడిపి పోవాలని తిరిగి కాంగ్రెస్ అధికాంలోకి వస్తూందని ఆమె ఆశా భావాన్ని వ్యక్తం చేసారు. అప్పట్లో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అన్ని కార్యక్రమాలు చేపట్టారంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలియజేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మన రాష్ట్రాన్ని తుంగలోకి తొక్కిందని అటువంటి పార్టీని బంగాళఖాతంలో కలిపేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త నడుంబిగించి ఒక సైనికుడై పోరాటం చేయ్యాలని ఆమె పిలుపు నిచ్చారు. ప్రతీ కార్యకర్త కూడా రెండు నెలలపాటు కష్టపడాల్సిన సమయం ఆశన్నమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, ఏపీ మాజీ మంత్రి రఘువీరా రెడ్డి , ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. ఎపిసిసి ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, సోడదాసు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

≫ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ పార్టీ అధినేత వైఎస్. జగన్మోహనరెడ్డి ఏలూరు జిల్లాలో సభ నిర్వహించడానికి తేదీ ఖరారు చేసి సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ విధంగా ఏలూరు జిల్లాలో పార్టీ అగ్రనేతల వరుస పర్యటనలు చేయనుండటం ఎన్నికల సభలకు శంఖారావం పూరించినట్లు అయ్యింది. ఈ సభలు తర్వాత ప్రజల నాడి తెలుసుకునేందుకు కొంత వరకు అవకాశం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా నెల రోజులు ముందు మాత్రమే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెలాఖులోగా పార్టీల ముఖ్య నేతలు ప్రాథమిక స్థాయిలో ముఖ్య నాయకులను ఉత్సాహపరిచి ఆయా పార్టీలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు 25,29,30 తేదీల్లో జరిగే పార్టీల అగ్రనేతల పర్యటనలు పార్టీ కేడర్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పవచ్చు. ఇదిలా వుంటే ఐదు రోజుల తేడాలో మూడు ప్రధాన పార్టీల ప్రజాకర్షణ కలిగిన అధినేతలు పర్యటించనుండటంతో ఆయా పార్టీల జిల్లా నేతలు ఏర్పాట్లలో తీవ్రంగా నిమగ్నం అవ్వగా మరోవైపు ఆయా సభల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వుండేందుకు పోలీసు శాఖ గట్టి భద్రతా చర్యలు చేపడుతుంది. ఇంత తక్కువ సమయంలోనే మూడు ప్రధాన పార్టీలు ఏలూరు జిల్లాలో సభలు నిర్వహిస్తుండటం బట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయా ప్రధాన పార్టీలు ఏ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయనేది అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అగ్రనేతల వరుస పర్యటనలతో ఏలూరు జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటి నుండి రాబోయే రెండు నెలల కాలం ఎన్నికలకు ముఖ్యపాత్ర పోషించనున్న నేపథ్యంలో ఇప్పటికే అధికార పార్టీ తమ వ్యూహాలకు పదును పెడుతుండగా ప్రతిపక్ష పార్టీ ప్రతి వ్యూహాలు రచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఏలూరు జిల్లాలో అప్పుడే ఎన్నికల వాతావరణం జోరందుకుందని చెప్పవచ్చు.

### వారం - వర్జ్యం

తేది : 25-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.24, పునర్వసు ఉ.8.16
వ.సా.5.00-6.44, దు.ఉ.10.35-11.20
2) మ.3.05-3.50, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.45-8.30,
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

### వారఫలం

**మేషం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**వృషభం:** ఆధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**మిథునం:** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. చిరునవ్వును చెరగనివ్వరు.

**కర్కాటకం:** కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది. ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధిస్తారు.

**సింహం:** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి. ధనలాభం.

**కన్య:** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**తుల:** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**ధనుస్సు:** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం:** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్టుగా భావిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**కుంభం:** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**మీనం:** బంధుమిత్రులను కలుసుకుంటారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు. వస్తు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 294972
2nd Prize Rs.7000/- 32840
3rd Prize Rs.3500/-
10761 25019 51959 51962 55842
60194 80594 86232 94785 98565
4th Prize Rs.200/-
0640 1367 2071 2794 4323 4568 5698
6485 6543 9027
5th Prize Rs.100/-
0152 1687 1826 3436 4214 4805 4866
6863 6988 9491
6th Prize Rs.50/-
0076 1295 2215 3544 5302 7366 9100
0083 1298 2444 3710 5353 7597 9132
0087 1325 2453 3791 5713 7815 9143
0147 1378 2478 3830 5928 7905 9208
0229 1411 2520 3967 5975 8107 9309
0271 1431 2559 3984 6009 8142 9360
0755 1452 2599 4489 6055 8225 9457
0809 1513 2771 4624 6217 8226 9684
0826 1602 2778 4679 6339 8242 9895
0854 1794 2801 4800 6492 8356 9994
0872 1951 2941 4826 6512 8437
1001 2047 3093 4858 6585 8546
1148 2159 3165 5193 6606 8618
1281 2198 3434 5206 7185 8622
1282 2203 3529 5298 7336 8900

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 963856
2nd Prize Rs.7000/- 34904
3rd Prize Rs.3500/-
09135 09626 21864 41239 47288
49531 60888 65350 66586 96031
4th Prize Rs.200/-
0866 4848 6354 6522 7208 7298 7870
8807 9336 9868
5th Prize Rs.100/-
1281 2158 2507 4276 4954 7052 7388
8326 8380 8874
6th Prize Rs.50/-
0028 1057 2683 5097 6201 7963 9520
0070 1086 2714 5121 6323 8061 9552
0197 1308 2859 5151 6422 8113 9558
0336 1419 2995 5166 6458 8289 9599
0353 1602 3283 5333 6549 8444 9686
0416 1609 3348 5387 6626 8542 9728
0474 1674 3512 5540 6884 8543 9799
0492 1678 3701 5552 7233 8650 9916
0524 1762 3707 5582 7270 8886 9931
0610 1896 4219 5618 7490 9118 9959
0688 1913 4265 5801 7735 9142
0689 2155 4482 6039 7776 9184
0748 2391 4489 6056 7787 9421
0997 2474 4854 6104 7837 9462
1016 2622 4885 6186 7878 9504

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 651177
2nd Prize Rs.7000/- 03683
3rd Prize Rs.3500/-
02200 03739 12703 13630 47068
63301 68038 71503 78002 99056
4th Prize Rs.200/-
0875 0961 2426 6658 7229 8387 8706
8890 8989 9283
5th Prize Rs.100/-
0470 1889 2284 4241 4396 5062 5277
6549 8530 9441
6th Prize Rs.50/-
0055 1624 2927 4618 6071 7729 9102
0109 1798 3068 4633 6102 7812 9107
0151 2049 3142 4852 6338 7887 9201
0203 2085 3280 4888 6396 7920 9263
0242 2189 3488 5064 6417 7975 9417
0707 2253 3505 5352 6636 8032 9503
0785 2329 3607 5404 6882 8122 9575
0793 2359 3658 5434 6908 8155 9634
0974 2489 3820 5563 7152 8328 9661
1099 2505 3933 5710 7187 8573 9741
1212 2520 4079 5759 7349 8686
1446 2581 4213 5919 7366 8728
1456 2583 4319 5936 7374 8772
1467 2588 4326 5950 7576 8925
1504 2842 4400 5988 7634 8938

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 469647
2nd Prize Rs.7000/- 92803
3rd Prize Rs.3500/-
07434 38155 38635 41038 48973
54405 61444 62027 71186 86449
4th Prize Rs.200/-
0404 2938 4232 4915 5109 5340 6560
6796 8018 8267
5th Prize Rs.100/-
1191 1425 3128 3832 4122 4812 7555
8777 8897 9993
6th Prize Rs.50/-
0093 1236 2179 3992 5311 6735 8788
0137 1373 2207 4149 5432 6994 8901
0160 1407 2268 4359 5522 7011 8923
0228 1424 2275 4446 5575 7191 8972
0301 1498 2306 4589 5576 7212 9223
0446 1501 2411 4698 5809 7231 9411
0476 1583 2498 4772 6121 7273 9452
0534 1642 2654 4918 6181 7291 9553
0571 1662 2714 4921 6255 7449 9643
0924 1786 2838 4940 6357 7473 9717
0967 1789 3008 4953 6402 7501
0978 1891 3264 5071 6467 7624
1084 1901 3337 5078 6552 7659
1141 2050 3541 5111 6555 8096
1196 2125 3853 5215 6710 8481

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 867321
2nd Prize Rs.7000/- 15781
3rd Prize Rs.3500/-
21079 38604 38847 49935 62925
65481 67669 89686 97216 99128
4th Prize Rs.200/-
0351 2454 3264 3273 4475 4906 5175
5981 8976 9571
5th Prize Rs.100/-
0418 2522 2781 4435 4979 5706 6740
8091 8329 8421
6th Prize Rs.50/-
0099 1216 2585 4399 5867 7769 8981
0252 1291 2597 4423 6004 7839 9162
0392 1485 2658 4445 6009 7872 9196
0409 1512 2780 4491 6034 7917 9282
0554 1622 2803 4588 6116 8071 9439
0594 1639 3086 4668 6156 8212 9529
0620 1743 3239 4720 6175 8237 9615
0667 1787 3544 4868 6378 8419 9677
0849 1811 3641 5031 6401 8634 9825
0910 2028 3891 5401 6479 8639 9970
0947 2058 3895 5502 6488 8678
0975 2060 4169 5511 6572 8769
0993 2147 4320 5530 7130 8854
1072 2548 4347 5712 7426 8965
1089 2571 4384 5764 7718 8972

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 126117
2nd Prize Rs.7000/- 41708
3rd Prize Rs.3500/-
06945 20366 24791 28512 57640
60479 65805 73073 95986 96574
4th Prize Rs.200/-
0189 0800 2207 2706 4026 4358 4548
6464 7379 7990
5th Prize Rs.100/-
0148 0238 3621 6528 6745 7007 7772
9230 9263 9995
6th Prize Rs.50/-
0247 1960 3876 5371 6731 7726 8937
0351 2075 4038 5645 6770 7774 9021
0522 2089 4092 5702 6779 7776 9305
1049 2134 4115 5751 6901 7817 9477
1072 2258 4286 5773 6953 7855 9562
1125 2505 4360 5793 7102 7892 9636
1178 2512 4574 5876 7114 7971 9705
1188 2779 4614 5960 7171 8037 9722
1226 2830 4672 5988 7326 8207 9897
1300 2911 4704 5998 7380 8251 9951
1308 2994 4934 6046 7436 8257
1539 3025 4989 6258 7643 8580
1819 3152 5112 6263 7651 8648
1900 3418 5182 6379 7675 8673
1947 3860 5315 6639 7676 8840

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 335282
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
22792 28315 30490 38817 57658
59121 62706 65445 76484 78485
4th Prize Rs.200/-
0353 1644 2913 4355 5756 6437 7908
8322 8365 8691
5th Prize Rs.100/-
0152 0839 1025 1431 5517 5816 5965
6132 6512 9938
6th Prize Rs.50/-
0205 2075 2981 4440 6478 7997 9324
0240 2104 3041 4484 6558 8249 9342
0479 2114 3136 4491 6588 8379 9628
0634 2197 3140 4512 6831 8447 9643
0796 2240 3230 4522 6868 8511 9648
0993 2252 3311 4696 7011 8519 9694
1028 2320 3340 4745 7231 8582 9719
1112 2327 3636 5138 7484 8656 9751
1147 2485 3667 5376 7687 8940 9867
1273 2642 3722 5443 7701 8973 9887
1407 2682 3847 5660 7729 9066
1805 2685 3910 6096 7787 9119
1860 2709 3928 6216 7927 9129
2044 2716 4317 6268 7948 9132
2058 2944 4333 6303 7954 9176

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 583731
2nd Prize Rs.7000/- 28817
3rd Prize Rs.3500/-
12661 24958 28045 46282 47863
51101 54656 74472 83653 87469
4th Prize Rs.200/-
0848 1897 2098 6043 6386 6714 8507
9213 9454 9570
5th Prize Rs.100/-
1452 1966 4375 4880 5052 7080 8049
8154 8574 9485
6th Prize Rs.50/-
0054 1467 2753 4602 6190 8283 9135
0253 1608 2955 4741 6192 8295 9214
0342 1723 3138 4754 6274 8316 9288
0386 1758 3188 4783 6339 8363 9437
0536 1797 3226 4962 6364 8430 9531
0643 1863 3304 5104 6559 8477 9543
0713 1956 3310 5387 6658 8519 9784
0787 2291 3363 5578 6685 8592 9830
0890 2304 3785 5742 6710 8612 9853
1025 2327 3830 5849 6907 8632 9904
1064 2475 4367 5903 6951 8707
1065 2497 4462 5907 7793 8793
1167 2617 4515 5937 7831 8815
1168 2632 4521 5999 7924 8846
1433 2639 4585 6163 8279 8926

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 155180
2nd Prize Rs.7000/- 25571
3rd Prize Rs.3500/-
18689 24192 26750 43327 53333
91143 93936 94183 95980 97645
4th Prize Rs.200/-
2254 2410 3226 4727 4817 4857 4887
7304 8479 9445
5th Prize Rs.100/-
0726 0753 2038 4859 4955 6010 6379
7319 9008 9851
6th Prize Rs.50/-
0235 1829 3131 4429 6107 8009 9357
0306 1880 3416 4553 6167 8036 9440
0594 2013 3520 4580 6329 8199 9482
0700 2087 3552 4835 6619 8246 9541
0968 2148 3691 4928 6785 8362 9621
0974 2198 3827 5044 6802 8388 9694
1110 2226 3976 5427 6823 8441 9753
1114 2435 3992 5523 7088 8454 9774
1188 2488 4055 5565 7179 8518 9879
1208 2494 4100 5636 7226 8739 9915
1229 2670 4136 5686 7545 8891
1265 2703 4343 5703 7677 9062
1404 2861 4349 5785 7721 9081
1601 2923 4391 5799 7950 9084
1640 3049 4406 6086 8008 9286

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 237343
2nd Prize Rs.7000/- 65622
3rd Prize Rs.3500/-
03376 05232 13920 18318 19202
25700 39226 63923 72267 96066
4th Prize Rs.200/-
0251 1631 2249 2672 3326 3494 5814
6166 6332 8113
5th Prize Rs.100/-
1909 2947 4005 4623 5624 6446 6893
8291 8380 9384
6th Prize Rs.50/-
0189 1544 2801 4443 5608 6872 8532
0301 1606 2880 4521 5639 7052 8746
0489 1820 3169 4572 5647 7216 8994
0555 1879 3252 4629 5657 7356 9356
0606 2181 3391 4720 5754 7529 9664
0717 2213 3499 4789 6038 7714 9737
0774 2234 3595 4932 6161 7981 9818
0828 2279 3770 5070 6262 8037 9898
0883 2282 3868 5142 6427 8094 9911
0906 2341 4149 5143 6461 8143 9942
0913 2421 4169 5182 6601 8206
0996 2536 4306 5304 6612 8310
1119 2548 4340 5394 6629 8356
1147 2729 4361 5459 6700 8393
1423 2773 4437 5583 6750 8492

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:24/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 638896
2nd Prize Rs.7000/- 84433
3rd Prize Rs.3500/-
16236 27865 38217 49645 51413
62122 73206 73983 84980 95885
4th Prize Rs.200/-
1307 1801 2345 2585 2834 4291 5346
7070 7838 8393
5th Prize Rs.100/-
0788 1023 1121 5598 7832 8644 8792
9274 9398 9962
6th Prize Rs.50/-
0128 1933 3446 4795 6149 7659 9100
0315 2041 3566 4828 6191 7942 9190
0341 2082 3587 4874 6241 7975 9236
0418 2197 3889 4997 6379 8255 9239
0540 2281 3914 5015 6412 8261 9334
0738 2300 3919 5107 6632 8287 9350
0836 2675 3963 5210 6984 8401 9501
0844 2687 4109 5248 7013 8719 9712
1200 2849 4173 5488 7022 8752 9741
1299 2883 4314 5592 7171 8773 9933
1414 2964 4414 5610 7272 8839
1671 3039 4437 5834 7281 8856
1795 3070 4479 5895 7298 9012
1815 3148 4515 5931 7311 9014
1846 3423 4682 6045 7608 9077

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 237191
2nd Prize Rs.7000/- 26604
3rd Prize Rs.3500/-
15484 26926 37988 48714 59630
61777 72968 83767 83984 94300
4th Prize Rs.200/-
0267 2545 3661 4352 4722 6418 6474
6821 7103 7362
5th Prize Rs.100/-
0924 0933 1686 4226 4558 4914 5565
8577 8977 9986
6th Prize Rs.50/-
0095 1130 2302 3565 5248 7037 9095
0097 1163 2487 3673 5355 7105 9105
0119 1324 2558 3843 5448 7118 9266
0121 1450 2601 3846 5668 7148 9320
0154 1461 2698 3867 5724 7600 9432
0195 1583 2753 3876 5752 7822 9473
0279 1617 2854 3983 6020 8013 9750
0404 1630 2888 4176 6116 8057 9823
0467 1635 2966 4260 6299 8118 9936
0653 1682 3016 4274 6333 8212 9984
0705 1928 3042 4407 6348 8739
0736 1995 3105 4723 6721 8803
0798 2022 3226 4852 6726 8896
1023 2205 3484 4933 6904 8916
1062 2287 3495 4938 7003 8933

# భరద్వాజ తీర్థంలో తైఅమావాస్య తెప్పోత్సవం నిర్వహించండి: హిందూ ధార్మిక మండలి



ధర్మకర్తల మండలి చైర్మన్‌కు ధార్మిక మండలి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** పురాణప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సంప్రదాయాలకు,స్థానిక ఆచారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం హిందూ ధార్మిక మండలి సభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి కె.యస్.రామారావు కు రాతమూలకంగా విన్నవించారు. ఇక్కడ ప్రస్తుతం తై అమావాస్య సందర్భంగా స్వామి అమ్మవార్లకు షోడశాభిషేకాలు నిర్వహిస్తున్నారని వివరించారు.

**తెప్పోత్సవం నిర్వహించండి:**

కాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన స్థల పురాణంలో ఆలయానికి సంబంధించిన కైలాస గిరుల్లో వెలసిన దేవుళ్ల వారికి నిర్వహించే పూజలు, అభిషేకాలకు సంబంధించి స్పష్టంగా పేర్కొన బడి ఉందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు వివరించారు. కొన్ని ప్రధాన ప్రాంతాల్లో వెలసిన దేవాలయాలకు సంబంధించి వివరిస్తూ అక్కడ ఏడాదిలో ఒక్క రోజే స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ పూజలు అభిషేకాలు నిర్వహిస్తారని ధార్మిక మండలి పేర్కొంది.ఈ ఏడాది ఫిబ్రవరి 9న తై అమావాస్య సందర్భంగా భరద్వాజ తీర్థంలో పూజలు నిర్వహిం చుటకుఆలయం సన్నాహాలు చేస్తుందని వివరించారు. భరద్వాజ మహర్షి ఇక్కడ తపస్సు చేసుకొనుటకు తీర్థాన్ని ఏర్పాటు చేసు కున్నారని ఇక్కడ శివలింగాన్ని ఏర్పాటు చేసుకొని తపస్సు చేసుకుంటూ స్నాన మాచరించటానికి కొలను ఏర్పాటు చేసుకున్నారని దాంతో ఇక్కడ వెలసిన స్వామిని భరద్వాజేశ్వరుడని, తీర్థాన్ని భరద్వాజ తీర్థంగా స్థల పురాణంలో పేర్కొన్నట్లు మండలి సభ్యులు గరికపాటి రమేష్‌బాబు వివరించారు.1893లోనే ఇక్కడ తెప్పోత్సవం నిర్వహించేవారని వివరించారు.నేడు భక్తుల సంఖ్య పెరిగిందని పురాతన ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతేకాక దేవస్థానం లోబావి పరిసరాలను అభివృద్ధి చేయటం అభినందనీయమని అలాగే తెప్పొత్సవంను నిర్వహిస్తే సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని వివరించారు.

**ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత: చైర్మన్**

శ్రీకాళహస్తీశ్వరాలయ గత రెండేళ్ళుగా తాను చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆచార వ్యవహారాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలికి వివరించారు.భరద్వాజ తీర్థంలో 1893వరకు తెప్పొత్సవం నిర్వహించినట్లు చెబుతున్నారని ఏ కారణాల చేత ఆపివేసారో తెలియదన్నారు. కానీ తై అమావాస్య రోజు ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను తరలించి ఇక్కడ పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రజలకు దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇక్కడ తెప్పొత్సవం నిర్వహించుటకు తానుకూడా ఆలయ ఇఓ రామారావు, అర్చకులు,స్థానాచార్యులకు సూచించామన్నారు. అయితే ఆగిన ఉత్సవంను నిర్వహించుటకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించుకోవాల్సి ఉందన్నారు.ప్రయత్నం అయితే చేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలి సభ్యులకు వివరించారు.వినతి పత్రం అందించిన వారిలో ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్,మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లి కుమార్,కన్నా వెంకటేశ్వర్లు,జీవి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీతో కలిసి నడవడానికి పోటీనా?

## రాష్టానికి అన్యాయం చేసినా బాబు, జగన్, పవన్ మాట్లాడరా?

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కి ప్రధాని నరేంద్ర మోడీ అన్యాయం చేసినా. చంద్రబాబు, సీఎం వైఎస్ జగన్, పవన్ కళ్యాణ్ మాట్లాడరా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు నిలదీశారు విజయ వాడలో మీడియాతో మాట్లాడిన ఆయన దేశంలో మత ఘర్షణలు, రెచ్చ గొట్టేలా బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. దేశ ఐక్యత గురించి కాకుండా మతం గురించి ఆలోచన చేసేలా మోడీ విధానాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రధాని హోదాలో మోడీ ఒక మతానికి ఎలా కొమ్ముకాస్తారు? అని నిలదీశారు. ఇక ఏపీకి మోడీ అన్యాయం చేసినా బాబు, జగన్ పవన్‌లు మాట్లాడరా? మోడీతో కలిసి నడవడానికి వీరు పోటీ పడుతున్నారా ? అని మండిపడ్డారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన చంద్ర బాబును అవమానించారని వ్యాఖ్యానించారు. శ్రీనివాసరావు. పోలీసులు కూడా చట్ట ప్రకారం పని చేయాలని సూచించిన ఆయన ప్రజలే నా స్టార్లు అంటున్న సీఎం వైఎస్ జగన్ కు ఆ ప్రజలే బుద్ది చెబుతారు అని హెచ్చరించారు. ఈ రెండు నెలలు ఎన్నికల సంఘం ఏపీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసరా పేరుతో మళ్లీ మహిళలని మాయ చేస్తున్నారు అని విమర్శించారు. అంగన్వాడీ మహిళలపై ఇచ్చిన జీవో నంబర్ 2 ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. ఇక టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదంపై స్పందించిన ఆయన. మూడేళ్ల స్పీకర్ తమ్మినేని సీతారాం నిద్ర పోయారా? ప్రజాస్వామ్య విలువ ఉందా? గంటా శ్రీనివాసరావు మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదించారు. విలువలు లేని, రూల్స్ పాటించని స్పీకర్‌ను ముందుగా తొలగించాలి డిమాండ్ చేశారు సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు.

## తిరుమల సమాచారం

# కాంగ్రెస్‌కు మంచిరోజులు రావాలి

## - శ్రీవారి సేవలో మాజీమంత్రి పల్లంరాజు

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు అన్ని విధాలా సంక్షేమపథకాలు అందించి, వారిని ఆదుకునేది కాంగ్రెస్ పార్టీఅని, మళ్ళీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులురావాలని దేవదేవుడు ఏడుకొండలస్వామిని వేడుకున్నట్లు మాజీకేంద్ర మంత్రి పల్లంరాజు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకత్వం బలపడుతుందని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.



రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వేసవి సెలవుల దర్శనాలకు ఆన్‌లైన్ టిక్కెట్లకు అనూహ్య స్పందన

## - ఎస్ఇడి, అంగప్రదక్షిణ, బుక్ చేసుకున్న భక్తులు

**తిరుమల, జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల్లోని భక్తులు సమయం దొరికినపుడు వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు రావడానికి ఉవ్విళ్ళూరుతుంటారు. ఇందుకు తమతమ ప్రయత్నాలు చేసుకుని ఆ దేవుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకునేందుకు లక్షలాదిగా తరలివస్తున్నారు. అలాంటిది వేసవిసెలవుల్లో భక్తుల రద్దీ ఏమేరకు ఉంటుందో ఊహించుకోవచ్చు. రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనాలను బుధవారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఇందులో ప్రతిరోజూ 25వేల వరకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఉచితంగా రోజువారీగా జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లుతోబాటు వెయ్యిమందికిపైగా దివ్యాంగులు,వయోవృద్ధుల దర్శనాల టోకెన్లను టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. ఉదయం 11గంటలకు విడుదలైన ఈ టిక్కెట్లన్నీ కొన్నినిమిషాల్లో లక్షలాదిమంది భక్తులు బుక్‌చేసుకోవడం విశేషం. వేసవిసెలవులు రానున్న మార్చి 30నుండి మొదలవుతాయి. దీంతో ఏప్రిల్‌నెల పూర్తిగా భక్తుల రద్దీతో ఏడుకొండలు కిటకిటలాడుతాయి. ఆనెలలో వారాంతంలో సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. సామాన్యభక్తులు దేవుని దర్శనానికి వచ్చి కష్టాలు పడకుండా ముందుగానే తమతమ దర్శనాలను వీలున్నరోజు బుక్‌చేసుకునేలా టిక్కెట్లు జారీఅయ్యాయి. ఇందులో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు అనూహ్యస్పందన లభించింది. 7.50లక్షల టిక్కెట్లు 2.45గంటల వ్యవధిలో భక్తులు అందుకున్నారు. అంగప్రదక్షణ టోకెన్లను రోజుకు 750 టోకెన్ల లెక్కన (శుక్రవారం మినహాయించి)20వేల టోకెన్లు , వృద్ధులు,దివ్యాంగులకు అదే రీతిలో దర్శనాల టోకెన్లు ముందుగానే 5నిమిషాల వ్యవధిలో బుక్‌చేసుకున్నారు. దీన్ని బట్టి రానున్న వేసవిసెలవుల ఏప్రిల్ నెలలో రద్దీ ఏమేరకు తిరుమలలో ఉండనుందో అంచనావేయవచ్చు. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సరాసరి 80వేలమందివరకు ఏడుకొండలస్వామిని దర్శించుకుంటున్నారు. వేసవిసెలవుల ముందుగానే విడుదలైన ఆన్‌లైన్‌లో టిక్కెట్లకు మాత్రం అనూహ్యస్పందన కనిపించింది.

# అందరికీ శుభాలు కలగాలి

## - తాండూరు ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణాప్రజలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రహదారుల అభివృద్ధిలో రాష్ట్రం గణనీయ ప్రగతి

## - నాలుగేళ్లలో 2300 కిమీ నిర్మాణం

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పటిష్టమై రవాణా.రహదారి వ్యవస్థ విస్తరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా గతేడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను సాధించింది. 2022-23 వార్షిక ప్రణాళికలో రాష్ట్రానికి రూ.12,130 కోట్లు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వం ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక ప్రణాళిక కింద ఆమోదించిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారుల ప్రాజెక్టులను పరిశీలిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల సంతృపినత చెందితేనే ఆ మేరకు ఆర్థిక సంవత్సరం ఆఖరులో నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో పూర్తి సంతృపినత చెందినందున రికార్డు స్థాయిలో వార్షిక ప్రణాళిక నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ కే నిధులు మంజూరు చేయడం విశేషం.రోడ్డు రవాణా వ్యవస్థ రోజు రోజుకి విస్తరిస్తోం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతీయ రహదారుల అభివృద్ధికి కావసనిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి దేశంలోని రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి.

ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశాల జాబితాలో భారత్. చైనాను అధిగమించిందని వరల్డ్ ర్యాంకింగ్ నివేదిక ద్వారా తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడినడ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2019 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 2300 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది.



# టిడిపి-జనసేన పొత్తుపై జగన్ కుయుక్తులు

## - జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలోనే ప్రకటిస్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సోషల్ మీడియా వేదికగా కథనాల ప్రచారంలో జగన్‌రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. టిడిపి-జనసేన సీట్ల కేటాయింపులో నీచ రాజకీయానికి జగన్ తెరలేపారన్నారు. దురుద్ధేశ్యంతో తప్పుడు నివేదికలు విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు సహించరని జగన్‌రెడ్డి గుర్తించాలని అన్నారు. టిడిపి-జనసే సీట్ల కేటాయింపు పేరుతో వైకాపా నేతలు నకిలీ లేఖ విడుదల చేశారని, ఇందులోఎలాంటి వాస్తవం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు నమ్మొద్దని పేర్కొన్నారు.. తప్పుడు ప్రచారాలతో బతికే జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలో అధికారంగా విడుదల చేస్తామని, అంతవరకు ప్రజలు పార్టీ శ్రేణులు జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ.. కాన్వాయ్‌ని అడ్డుకున్న సొంత పార్టీ శ్రేణులు!

## - అధికార వైఎస్సార్సీలో మంచినీటి బిల్లుల కష్టాలు

**కుప్పం, జనవరి 24 ప్రభాతవార్త** అధికార వైఎస్సార్సీ పెద్ద నేతలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిల్లుల చెల్లింపు వ్యవహారాలు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయి. దీంతో తలలుపట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలో, కార్యకర్తలో నిరసనలు, ధర్నాలు చేస్తే పర్వాలేదని భావించే అధికార పార్టీ నేతలకు సొంత పార్టీకి చెందిన శ్రేణులే రోడ్లపై వచ్చి



వి.కోటలో మంత్రి పెద్దిరెడ్డి కారును అడ్డుకున్న వైఎస్సార్సీ శ్రేణులు

బిల్లుల కోసం నిరసనలు తెలపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా బుధవారం కుప్పం పర్యటనకు వచ్చిన రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నిరసన సెగ తగిలింది. వి.కోట పట్టణంలో మంత్రి కాన్వాయ్ రాగానే రోడ్డు పక్కన ఉన్న వైఎస్సార్సీ శ్రేణులు పలువురు పోలీసులను తోసుకుని రోడ్డుపై వచ్చి మంత్రి కారుకు అడ్డంగా నిలిచారు. దాదాపు నాలుగేళ్ల గడుస్తున్నా ఇంతవరకు తమకు మంచినీటి బిల్లులు చెల్లించకపోవడంతో తమ పరిస్థితిని మంత్రికి వివరించారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి పూర్తి వివరాలు ఇస్తే బిల్లులు అందేలా చూస్తామని చెప్పి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా వైఎస్సార్సీ అధికారంలో వచ్చిన సమయం నుంచి ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు పలువురు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో బిల్లులు అందుతాయనే ఆశతో వీరు గ్రామాల్లో నీటిని సరఫరా చేశారు. అయితే ఏళ్ల గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే సుమారు 17కోట్లు, పలమనేరులో దాదాపు 20కోట్ల దాకా మంచినీటి బిల్లులు సరఫరా దారులకు అందాల్సి ఉందని అధికార పార్టీ నేతలే పేర్కొంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో అయితే ఇప్పటికే నీరు సరఫరా చేసిన వైఎస్సార్సీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు తెలిపారు. పదిరోజుల క్రితం సైతం శాంతిపురం మండలంలో వీరు వైఎస్సార్సీ సమావేశంకు హాజరు కాకుండా బయట నిరసన తెలిపారు. నెలలు, ఏళ్లు గడుస్తున్నా తమకు బిల్లులు అందకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి, ఇళ్లల్లో ఉన్న బంగారం తాకట్టు పెట్టి సైతం నీటిని సరఫరా చేస్తే తమకు బిల్లులు రాకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంచినీటి బిల్లుల చెల్లింపు వ్యవహారం అధికార పార్టీ పెద్ద నేతలకు తలనొప్పిగా మారిపోయింది. నీటి సరఫరా చేసిన సొంత పార్టీ నేతలకు ఎంత నచ్చజెబుతున్నా వారు అంగీకరించకపోవడంతో ఎక్కడ ఎన్నికల వేళ తంటాలు పడాల్సి వస్తుందోననే ఆందోళనకు సైతం లోనవుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం మంచినీటి సరఫరా దారులకు బిల్లులు చెల్లిస్తుందా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ లోపే బిల్లులు పడితే పరిస్థితులు చక్కబడుతాయని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

# బాధపడొద్దు టిడిపి అండగా ఉంది!

## - కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని పరామర్శించిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుంఖంలో మునిగిపోయిన కుటుంబాలను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులేనని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు జగ్గంపేట, పెద్దాపురం, తుని రూరల్, కాకినాడ సిటీ నియోజక వర్గాల్లో పర్యటించారు. మొదటగా జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త పడాల వీరబాబు (45) కుటుంబాన్ని పరామర్శించారు. వీరబాబు చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 19న గుండెపోటుతో మరణించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, కుమార్తెలు ఆశాజ్యోతి, హర్షిణి, తల్లి సూర్యాకాంతంలను భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించి బాసటగా



నిలిచారు. పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో పార్టీ కార్యకర్త బుద్దాల సుబ్బారావు ( 70) కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన గుండెపోటుతో మరణించారు. వారి భార్య చెల్లాయమ్మ, కుమారులు సూరిబాబు, రాజబాబులను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెల్సుకున్నారు. సుబ్బారావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం తుని రూరల్ నియోజకవర్గం తేటగుంట గ్రామంలో పార్టీ కార్యకర్త ఈసరపు నూకరాజు (63) కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. నూకరాజు కుమారులు రాజు, సత్తిబాబు, కుమార్తెలు నాగమణి, చిన్న నాగమణి, వరలక్ష్మిలను ఓదార్చారు.

# జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల కుట్ర : పురందేశ్వరి




**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** సీఎం జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ది పొందాలనే కుట్ర దాగి ఉందని బాజపా (బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. ఈ అంశంలో ఎన్నికల కమీషన్ మరోసారి పరిశీలన చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా జగన్ చెప్పుకుంటూ మోసం చేస్తున్నారు.ఈ వాస్తవాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. విజయవాడలో గాప్ చలో అభియాన్‌ను ఆమె ప్రారంభించారు. ఓటర్ల జాబితాలో వైకాపా ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు . ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు. ఏపీలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.రాష్ట్రంలో అధికార పార్టీ బరి తెగించి వ్యవహరిస్తోందన్నారు. ఎక్కడిక్కడ అరాచకాలు చేస్తోందన్నారు.ఇందుకు తగిన మూల్యం ఆ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. దేశంలో నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధానిగా రికార్డు సృష్టిస్తారన్నారు.



ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్

# పోటాపోటీగా ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

**జగ్గయ్యపేట, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంకల్పంతో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పోటాపోటీగా జరుగుతుండటం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మట్టిలో మాణిఖ్యాలను వెలికితీసి వారి క్రీడా నైపుణ్యాలను గుర్తించి బంగారు భవిష్యత్తును కల్పించేందుకు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు స్ఫూర్తిదాయకంగా జరుగుతున్నాయన్నారు.

కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ కాశీ అనురాధకిషోర్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కామనగరువులో రైల్వేలైన్ ఏర్పాటుపై నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త:** కోటిపల్లి.. నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా అమలాపురం మండలం కామనగరువు గ్రామంలో స్థల సేకరణను స్థానికులు నిరసించి రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్నారు. కామనగరువు దసరా బుల్లోడు మేజర్ డ్రైన్‌ను ఆనుకుని రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించడం వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మేజర్ గ్యాస్ పైపులైన్ల మధ్యలో రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించే తీరును నిరసించారు. తహసీల్దార్ పరమట శ్రీపల్లవి ఆ ప్రాంతానికి చేరుకుని రైతులతో స్థానిక నాయకులతో చర్చించారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు, నక్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో పరిటాల రవి వర్ధంతి

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి పరిటాల రవి 19వ వర్ధంతిని బుధవారం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జాతీయ కార్యాలయంలో పరిటాల రవి విగ్రహానికి పలువురునేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు..శాసన సభ్యునిగా, మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసినసేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు. పార్టీ సీనియర్ నేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, శాసనమండలి సభ్యుడు వెంపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, జీవి ఆంజనేయులు, మాజీమేయర్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నం. 15/TO/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 22.01.2024
పనిపేరు: 1నం. రాజమహేంద్రవరం న్యాయసేవాసదన్ బిల్డింగ్ యొక్క టెర్రేస్‌పై లీకులు వగైరా అరికట్టడానికి అంచనా మొత్తం: రూ.2,70,000/-తో మరమ్మతులు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు స్వీకరణకు తేదీ: 29.01.2024 మ.3.00గం. నుండి 05.02.2024 మ.3.30గం.వరకు. వివరాలకు www.eprocurement.gov.in దర్శించండి. ఫోన్: 0883-2479400.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), రాజమహేంద్రవరం.
DIPR.No. 12559/CL/Advt/1/1/2022-23 తేది: 24.01.2024

వార్త


సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.

-మహాత్మాగాంధీ

# సంక్షోభంలో యువజన సంక్షేమం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనేచెప్పొచ్చు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆసక్తిని రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి పెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు పడడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మధనపడతారు.అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతికరంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మన నేతలు ఎప్పుడూ వక్కాణిస్తుంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని,సమాజాన్ని ముందుకు నడిపేది కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పదే పదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో సిద్ధించేవికావని,పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా,సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని పదేపదే చెప్తుంటారు. ఇందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు.దేశంలో ఒకరిద్దరుకాదు కోట్లాది మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు హోంగార్డు ఉద్యోగాలకు వెళుతున్నారు. ఏదో ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు సంసిద్ధులవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు, మరి కొందరు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసినవారు ఈ ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. అంతేకాదు ఈ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది.ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నారు. గత ప్రభుత్వం కూడా కొన్ని ఉద్యోగాలు భర్తీచేసినా పేపర్లు లీక్‌కావడం లాంటి సమస్యలతో నియామకాలకు బ్రేక్‌పడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించింది. దీంతో గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు.వేలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు.దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మి ప్రసన్నం ఉంటుంది. గత యేడాది కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు లీక్ కావడం, మరికొన్ని ప్రాంతాల్లో వాటిని అమ్ముకోవడం జరిగింది.ఈ కేసుకు సంబంధించి దాదాపు వందమందినిపైగా అదుపులోకి తీసుకొని విచారించారు. అందులో కొందరు ఇప్పటికీ జైళ్లల్లోనే ఉన్నారు. ఈసారి ఎలాంటి అవకతవకలకు, లీక్‌లకు అవ కాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించబోతున్న ట్లు అధికార గణం ప్రకటిస్తున్నది. అయితే లక్షలాది మందికి ఉపాధి దొరక్క రోడ్ల మీద ఉంటే ఒకటో, రెండో లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు ఉపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికాదు.అలా కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్‌గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండి చేయిచూపుతున్నారు. దీనికితోడు వివిధ పథకాల కింద రుణాలు మంజూరు చేయిస్తామనే దళారుల చేతిలో మోసపోయిన యువజనులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా ఈ లక్ష్యాన్ని చేధించే అవకాశాలుంటాయి.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు.



ఆడమ్‌స్మిత్

నమ్మకాన్ని సాధించడం అన్నది ప్రేమించబడడానికి మించిన గొప్ప బహుమతి అవుతుంది.



జె.మెక్‌డొనాల్డ్

# వ్యవస్థనే మార్చుకునే వెలుగుచుక్క ఓటు

**ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతోపాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటివద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఏపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతి ఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.**



రుద్రరాజు

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజల చేతిలోనే సార్వభౌమాధికారం ఉంటుంది. అటువంటి ప్రజాస్వామ్య మనుగడకు నవసమాజ నిర్మాణానికి ఓటే పునాది. సమర్థ పాలనకు ఓటు ఆయువు. తమను పాలించే పాలకులను నిర్ణయించడానికి సమర్థులైన వారిని ఎన్నుకోవడానికి, అవినీతిపరులను గద్దె దింపడానికి ఓటు సామాన్యుడి చేతిలో ఉన్న పాశుపతాస్త్రంలాంటిది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. 1952లో సాధారణ ఎన్నికల సందర్భంగా 326 అధికరణ కింద భారత రాజ్యాంగం కింద సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది.దీని ప్రకారం 21 యేళ్ల పైబడిన పౌరులు అందరూ కుల,మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశాన్ని రాజ్యాంగం పౌరులందరికి కల్పించింది. అయితే 1988 రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 యేళ్లకు తగ్గించారు. 18 ఏళ్ల నిండిన పౌరులందరూ ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారాతాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు.దీని ద్వారా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని ఓటు చాటుతుంది. ఈ ప్రజాస్వామ్య క్రతువులో ఓటర్లందరూ భాగస్వాములై ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కుకు సార్థకత చేకూరుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. ఓటు ఓ బ్రహ్మాస్త్రం అది ప్రభుత్వాల్ని మారుస్తుంది. ఓటు ఓ ఆగ్రహం. దుష్టనేతల్ని దునుమాడుతుంది. ఓటు ఓ వ్యక్తీకరణ, మన ప్రాధాన్యతలు ఏమిటో మనకెలాంటి పాలన కావాలో పాలకులకు అర్థమయ్యేలా ఓటు చెబుతుంది.అంతేకాదు ఓటుఅనేది ఓ బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవాళ్లంతా పాల్గొని తీరాల్సిన పవిత్ర ఉద్యమం. మనం ఓటు వేయకపోతే పోయేది ఏముంది? ఎవరో ఒకరు గెలుస్తారు.ఎవరు గెలిచినా ఏం జరుగుతుంది కనుకా 'ఇదీ మనలో చాలా మందిలో ఉన్న నిర్లిప్తత. అంతే కాదు సమకాలీన రాజకీయాల్ని అసహ్యించుకుని కొందరు అవినీతికి రగిలిపోయి, మరికొందరు అభ్యర్థి చరిత్ర తెలిశాక ఇంకొందరు మొత్తం వ్యవస్థంటేనే విరక్తి వచ్చి మరి కొందరు ఇలా ఆలోచించేవాళ్లూ ఆలోచించగలిగేవాళ్లూ కాస్తోకూస్తో బాధ్యతగా ఉండేవాళ్లంతా ఒక్కొక్కరే పోలింగ్‌కు దూరమైపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఎలా కొనసాగుతోంది. ఆలోచించగలిగేవాళ్లు ఓటు వేయకపోతే, చట్టసభలు ఆలోచనలేని వాళ్లతో నిండిపోతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది మన బాధ్యత.ఓటు వేయడం అనేది మన ప్రాథమిక హక్కు. మన ఓటును వినియోగించుకోవడానికి కొద్దిపాటి సమయంకూడా కేటాయించకుండా పాలనలో రౌడీలు, గూండాలు, దుర్మార్గులు అందలం ఎక్కేస్తున్నారు అని విమర్శించే హక్కు మనకి లేదు. ఓటు వేయకుండా నీతికి, న్యాయానికి, సమర్థతకి, ప్రతిభకి ఈ దేశంలో స్థానం లేదు అని ఘోషించే హక్కు మనకులేదు.ఓటు వేయకుండా రోడ్లు చండాలంగా ఉన్నాయి అని ఫిర్యాదు చేసే హక్కు మనకు లేదు. మనం వేసే ఒక్క ఓటుతో దేశం బాగుపడుతుందా అని ఉదాసీనత వ్యక్తంచేయడంలో అర్థం లేదు. ఎందుకంటే ఒక్క ఓటుతోనే ఓటమి పాలయిన వాళ్లు, ఒక్క ఓటు తేడాతోనే కూలిపోయిన ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయి. దివ్యాంగులు,వృద్ధులు సైతం పోలింగ్ రోజు క్యూలో నిలబడి ఓట్లు వేస్తూ ఉంటే యువత మాత్రం సెలవు దినమైన పోలింగ్ రోజున కాలక్షేపం చేయడం ఎంతవరకు సబబు.మనంఓటు వేయకపోతే దొంగోట్లు పడే అవకాశం కూడా లేకపోలేదు.





అటువంటి అవకాశాన్ని మనం ఇవ్వకూడదు.ప్రభుత్వ ఏర్పాటులో మన అభిప్రాయం ప్రతిబింబించాలి అంటే ఖచ్చితంగా మన ఓటును మనం ఉపయోగించాలి. ముఖ్యంగా నేటి సమకాలీన సమాజంలో యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి నమోదు చేసుకున్నా ఓటు వేయడానికి ఆసక్తి కనబర్చడం లేదు. దేశ భవిత తమ చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని యువత విస్మరిస్తున్నారు.యువతరం సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా ఆ స్థాయిలో ఓటర్ల సంఖ్య పెరగకపోవడమే ఇందుకు నిదర్శనం. భారత్‌లో ముఖ్యంగా పట్టణాల్లో విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలు పోలింగ్‌లో పాల్గొనే విషయంలో ఉదాసీనత కనబరుస్తారు. వారు ఓటు వేయకపోవడమే కాకుండా, ఓటింగ్‌లో పాల్గొనలేదంటూ గర్వంగా చెప్పుకోవడమూ కనిపిస్తుంది. ఓటు వేయడంలో నిర్లిప్తత ప్రదర్శించే ఈ యువత రేపుప్రభుత్వం తమఆకాంక్షలను పట్టించుకోవడం లేదని ఎలా ప్రశ్నించగలదు? ఓటు వేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా అనామకులను అందలమెక్కించిన వారమవుతాము. ఓటు వేయడం పట్ల మన యువత ఉదాసీనత వల్లే మనదేశంలో 60 శాతం పైబడి పోలింగ్ జరగడం గగనమైపోతూఉంది. ఎందుకంటే మన రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించారే కానీ అది నిర్బంధం కాదు.అదే బెల్జియం, ఆస్ట్రేలియా, బొలీవియా, గ్రీస్, సింగపూర్, పెరూ వంటి దేశాల్లో ఓటు వినియోగం తప్పనిసరి. లేకపోతే శిక్షలు కూడా ఉన్నాయి. మనం అటువంటి విధానాలు అనుసరించకపోవడం వల్లే ఓటింగ్ శాతం తగ్గిపోతుంది అనే విమర్శలున్నాయి. ఈనేపథ్యంలో ఓటు విలువలను వివరించి ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలాచైతన్యవంతం చేసే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భవించిన రోజు జనవరి 25నకేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తోంది. 18 ఏళ్ల నిండిన దేశపౌరుడిని ఓటరు జాబితాలో చేర్పించి గుర్తింపుకార్డు అందచేసి హక్కునుకల్పిస్తోంది.అర్హులైన ప్రజలందరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా 2011 సంవత్సరం నుండి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్లదినోత్సవం నిర్వహిస్తున్నది. అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు.ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరచడమే ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ఈ రోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయడం,విద్యార్థులకు ఆటపాటలు,వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడంతోపాటు ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఓటు విశిష్టతను తెలియచేసే విధంగా థీమ్ ప్రకటించి ఓటర్లలో చైతన్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 థీమ్‌లో భాగంగా ఈ సంవత్సరం 'ప్రతి ఓటు గణన, ఏ ఓటరు వెనుకబడి ఉండకూడదు' ఇది ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి ఏఒక్క ఓటరు మిగిలిపోకూడదు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనే అవకాశాన్ని కలిగి ఉండేలాచూడాలని, ప్రతి ఓటు లెక్కలోనికి రావాలని ఏ ఓటరును విస్మరించకుండా న్యాయమైన, ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థ పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎన్నికల సంఘం విభిన్నమైన పద్ధతులను అనుసరిస్తూ ఉంది. దానిలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటును ఇంటి వద్దే వినియోగించుకునే విధంగా ఓట్ ఫ్రమ్ హోమ్ అనే నినాదాన్ని కూడా తీసుకువచ్చింది.ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతో పాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఏపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతిఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●

# తెలంగాణలో భౌగోళిక పునర్విభజన జరగాలి

వేదాంతం హరికుమార్

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతం 1948లో భారతదేశంలోని డొమినియన్‌లో చేర్చబడినప్పుడు హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ కలిసి 8జిల్లాలు. 1 అక్టోబర్ 1953న వరంగల్ జిల్లాను విభజించడం ద్వారా ఖమ్మం జిల్లా ఏర్పడింది. 1నవంబర్ 1956న హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భద్రాచలం డివిజన్ కాగా, అశ్వారావుపేట తాలూకా కొన్ని భాగాలు ఖమ్మంజిల్లాలో విలీనం అయినవి. మెరుగైన పరిపాలన కోసం హైదరాబాద్ జిల్లాను 15 ఆగస్టు1978న హైదరాబాద్ అర్బన్‌జిల్లా, హైదరాబాద్‌రూరల్ జిల్లాగా విభజించారు. హైదరాబాద్ అర్బన్ జిల్లాను చార్మినార్, నల్గొండ, ముషీరాబాద్, సికింద్రాబాద్, అనే నాలుగు తాలూకాలు, ఎమ్‌సిహెచ్ ప్రాంతం,సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాత్రమే రూరల్ జిల్లాగా పరిగణించారు. హైదరాబాద్ రూరల్ జిల్లా తరువాత రంగారెడ్డి జిల్లాగా మార్చబడింది. ఆంధ్రప్రదేశ్ నుండి 10 జిల్లాలతో తెలంగాణ 2జూన్ 2014ఏర్పడింది. భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను తిరిగి తూర్పుగోదావరి జిల్లాకు ఇచ్చారు. 11 అక్టోబర్ 2016న 21 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగినది. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 31 చేరినది. హైదరాబాద్‌జిల్లా మినహా అన్నిజిల్లాలు 2 నుండి ఐదు జిల్లాలుగా విభజించబడ్డాయి. ములుగు,నారాయణపేట అనే రెండు కొత్త జిల్లాలు 17 ఫిబ్రవరి 2019 ఏర్పడినవి. ఈ జిల్లాల ఏర్పాటుతో తెలంగాణలోని జిల్లాల సంఖ్య 33కి చేరుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమం తర్వాత ఎపి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదించడం ద్వారా తెలంగాణ ఆవిర్భవించింది.





తెలంగాణ చుట్టూ ఉత్తరాన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక, దక్షిణ,తూర్పుదిశలలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. రాష్ట్రంలో హైదరాబాద్,వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్‌లు ప్రధాన నగరాలు. 119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపిలు కలిగినది తెలంగాణరాష్ట్రం.ముఖ్యంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదిజిల్లాలతో ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించే క్రమంలో పారదర్శకత, సమగ్రతకు అవకాశం ఇవ్వలేదని వాదనలు వినవచ్చాయి.జిల్లాల విస్తరణతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని భావించినప్పటికీ దీనివల్ల పెద్దగా లాభపడిన దాఖలాలు ఏమీ కనిపంచలేదు. ఈ అశాస్త్రీయమైన విభజన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు పనికివచ్చిందని అప్పట్లో ప్రజలు మేధావులు గగ్గోలు పెట్టినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒకజిల్లాగా ఏర్పాటుచేశారు. దీంతో ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ నుండి నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫరా, విద్యుత్‌మొదలైన శాఖలను సమన్వయపరచడంలో సులభతరం అవుతుంది. ప్రస్తుతం తెలంగాణలో ఒక ఎమ్మెల్యే పరిధి రెండు జిల్లాలోనూ, ఎంపి పరిధి ఐదు,ఆరు జిల్లాల్లోనూ ఉన్నది. ఒక ఎమ్మెల్యే ఇద్దరు కలెక్టర్లను సమన్వయపరుచుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచాలన్న, ఒక ఎంపి ఆరుగురు కలెక్టర్లను సమన్వయపరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కష్టంతో కూడుకున్న పని. దీనివలన నియోజకవర్గాల అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి జిల్లాకు ఒక పరిపాలన అధికారి ఇందుకు కావలసిన యంత్రాంగం ఎంతో ఖర్చుతో కూడుకున్న విధానం అనవసరపు ఖర్చులు తగ్గించాలి అన్న ఆలోచనలలో ప్రభుత్వంఉంది. కాబట్టి జిల్లాలను కుదించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేంద్రం కూడా 33 జిల్లాలను ఒప్పుకోకపోగా ప్రస్తుతంన అనుకుంటున్న ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఒక జిల్లాగా అంటే తెలంగాణలో 17 జిల్లాలకు సుముకుత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రాన్ని భౌగోళికంగా పునర్విభజన చేయవలసిన పరిస్థితులు మన ముందున్నాయి.అందుకే రాష్ట్రప్రభుత్వం పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దేందుకుజిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టడంతో నిమగ్నమైందని చెప్పాలి. ●

# జిడిపి పెరుగుదల ప్రజాసమస్యలకు పరిష్కారమా?

డా.కోలాహలం రామ్ కిశోర్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తన పదేళ్ల పాలనా కాలంలో సాధించిన ప్రస్థానాన్ని దేశం మొత్తం తిరిగి వివరించే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర మంత్రులు ఈ దిశగా తమ ప్రయత్నాలను ప్రారంభించారు. మనదేశ జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి) 7శాతం వృద్ధి రేటుతో ప్రగతి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు. అంతేకాక 2047 నాటికి గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో 3వఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యక్తం చేసింది కూడా. సాధారణంగా జిడిపి వృద్ధి రేటు ఏమేరకు పెరిగిందో చూడాలంటే అంతకుముందు సంవత్సరంతో పోల్చి ప్రస్తుత జిడిపి ఎంత పెరిగిందో ప్రకటిస్తారు. కానీ కేంద్ర ప్రభుత్వం 2021లో కొవిడ్ సందర్భంగా జిడిపి మైనస్ 5.8శాతం మాత్రమే నమోదయింది. దీనితోపోల్చి 2022-23లలో జిడిపి వృద్ధిరేటు ఏడు శాతానికిపైగా వృద్ధికి చేరిందనట్లుగా ప్రభుత్వం లెక్కలు కట్టింది. కానీ వాస్తవాలు పరిశీలిస్తే 2004-14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జిడిపి వృద్ధిరేటు సగటున 8.1 శాతంగా ఉండింది. అదే పదేళ్ల కాలంలో జిడిప కేవలం 5.4శాతం మాత్రమే ఉంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు జిడిపి ప్రగతి పథంలో ఉన్నట్లయితే ఆ అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజల నిత్య జీవన విధానంలో ప్రతిబింబించాలి. మరి వాస్తవంగా అలా ఉందా? ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని వెల్లడించింది. అలాగే ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ కూడా తన నివేదికలో గత దశాబ్దకాలంలో దేశంలోని సంపన్నుల ఆదాయం పదిరెట్లు పెరిగిందని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం వారి వార్షికాదాయం నేటి భారతదేశ బడ్జెట్ కంటే అధికమని కూడా తెలిపింది. కేవలం మనదేశ జనాభాలో ఒక్కశాతంగా ఉండే సంపన్న వర్గాలకే మొత్తం దేశ ఆదాయంలో సుమారు 73శాతం పోతుందనీ, ఇక 67 కోట్ల మంది సామాన్య ప్రజల ఆదాయం మాత్రంకేవలం ఒక్క శాతమే పెరిగింది అని పేర్కొంది. మరి దీన్ని ప్రగతి పథం అంటారా? దేశంలో అనునిత్యం విద్యా,వైద్య, నిత్యవసర వస్తువుల





ధరలు పెరిగాయి. ఖర్చులు భారమై కుటుంబాలు రుణ భారంతో ఒరిగిపోయాయి. వడ్డీలు చెల్లించలేక ఉన్న కొద్దిపాటి ఆస్తులు కూడా అమ్ముకుంటున్నారు. దేశంలో ప్రతి యేటా 6.3 కోట్ల మంది దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ స్పష్టంగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు దేశంలో జిడిపి వృద్ధి రేటు బాగా ఉంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి కదా! నిజానికి అలా పెరుగుతున్నాయా? కేంద్ర ప్రభుత్వ హామీ ప్రకారం యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ పాటికే ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి. మరి ఇచ్చారా? లెక్కలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగిత రేటు 10 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నిజానికి కొత్త కొలువులు రాకపోగా ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి. ఇప్పటికే దేశ జనాభా కుల, మత, ప్రాంత, లింగ వివక్షలతో కునారిల్లుతుంది. దానికితోడు ఈ ఆర్థిక అసమానతలు కూడా చేరడంతో భారత భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. 74.1 శాతం భారతదేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ తన నివేదికలో తెలిపింది. జిడిపి వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు,రైతుల జీవన స్థితిగతులు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదీలేదు.ప్రభుత్వ సంస్థల్లోకెల్లా అతిపెద్దదైన రైల్వేలతోసహా ఉద్యోగ నియామకాలను కేంద్రప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రతలేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజు కార్మికులు పని చేయవలసి వస్తోంది.కొద్దిగావస్తున్న కొద్దిపాటి ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాలనుండే వస్తుంది.వీరికి నెలకు పదిహేను వేలకుమించి ఆదాయం లేదు. మహిళాభివృద్ధి, బేటి పడావో అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ అంగన్‌వాడి,ఆశ, మిడ్ డే మీల్స్ వంటిరంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందికిపైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రతలేదు. వేతనాలు కూడా అత్యంత తక్కువ. అవి కూడా సకాలంలో విడుదల కావు. నేడు దేశం వికసిత భారత్ ఏమోకానీ అత్యధికపేద, మధ్యతరగతి ప్రజానీకాన్ని అభివృద్ధి ఫలాల నుండి గెంటివేసే భారత్‌గా రూపాంతరం చెందుతోంది. ఇది ఇలాగే కొనసాగితే 2047కల్లా భారతదేశం ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఆందోళన కలుగుతుంది. ●

# ప్రజావాక్కు



## ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్

**ఇప్పుడు** దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలిఅని.ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడంద్వారా జపాన్‌దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశవాసులు, కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్‌లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆదేశ ప్రభుత్వం ప్లాస్టిక్‌కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళ్లిందో మనంఇట్టే ఊహించవచ్చు. అంతకాదు ఒలింపిక్స్‌లో పాల్గొనే అథ్లెట్‌లకు పడుకునేందుకు కార్డ్‌బోర్డు మంచాలను, వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాప్ చెప్పి తీరాల్సిందే.ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా యేటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## బస్సుల సంఖ్యను పెంచాలి

**విజయవాడ** నుంచి రాయచూర్‌కుఎక్కువ బస్సులు నడుపుటకు చర్యలు తీసుకోవాలి.ప్రస్తుతం చాలాతక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి.కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలోఉన్న ప్రజలసత్సంబంధాలు దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడనుంచి అధిక బస్సులునడపాలి. ప్రజలు విజయవాడకుఎక్కువగా ప్రయాణంచేస్తారు.కాబట్టి రాయచూర్‌కు అధిక బస్సులు నడుపుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## నిధులు కేటాయించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో చాలా శాఖలు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం కార్యాలయ నిర్వహణ కూడా నిధులు అందుబాటులో లేవు. కొన్ని శాఖలలో స్టేషనరీ కొనుగోలకు అవసరమయ్యే కనీస నిధులను కేటాయించలేకపోతున్నారు. గతంలో ఎక్కువ నిధులతో నడిచిన శాఖలు ప్రస్తుతం నిధుల లేమితో ఉండటం బాధాకరం.

-ఎం.రాజేష్‌కుమార్, నల్గొండ జిల్లా

## అలుపెరగని పోరాటం

**రెండు** తెలుగురాష్ట్రాలలోవాణిజ్య,వ్యాపార కేంద్రాలు, మాల్స్, దుకాణాల నామఫలకాలు 70 శాతం తెలుగు అక్షరాలు కనపడాలన్న నిబంధనల చట్టంతేవాలి.అన్ని షాపులు మాతృభాషను హైలైట్ చేయాలి. మన సంస్కృతి, సంప్రదాయాల్ని ముందుకు తీసుకెళ్లాలి. ప్రాచీన హోదా కలిగిన తల్లిభాష మనుగడ కోసమై అహర్నిశలు అలుపెరగని పోరాటం చేసిన ఎందరో దిగ్గజాల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

## కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న

**బీహార్** జన్‌నాయక్ కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజి సిఎంగా పనిచేసిన ఆయన సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారు. విద్యార్థి దశ నుంచే సోషలిస్టు భావాలుకలిగిన ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఉపాధ్యాయులుగా వృత్తిజీవితాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రిగా ఎదిగారు. నిరాడంబరంగా జీవించి సామాన్య ప్రజలతో మమేకమై సమాజ న్యాయం కోసం పరితపిస్తూ ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి ఆయన విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పించారు. మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని సూచించారు. ఆయన పేరును పలుమార్లు భారతరత్నకు సిఫార్సు చేయగా కేంద్రం శతజయంతి వేళ భారతరత్న ప్రకటించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

**గత సుమారు** నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది.ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పుప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా, బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామార్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి. రైల్వే మెయిన్‌లైన్స్ ఆరంభం అయ్యేవరకు ప్రత్యామ్నాయంగా కాకినాడపోర్టు నుండి రైళ్లు నడపాలి.

-జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పార్లమెంటు ఎన్నికల తర్వాత
# రాహుల్‌ను అరెస్టుచేస్తాం




## ఇప్పడే చేస్తే రాజకీయం చేస్తారు: సిఎం హిమంత బిశ్వశర్మ
## ఎన్నికేసులైనా పెట్టుకోండి భయపడేదిలేదు...రాహుల్

**గువాహతి, జనవరి 24:** ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న అసోం భారత్ జోడో న్యాయ్ యాత్ర రానురాను ఉద్రిక్తంగాను, ఉత్కంఠభరితంగాను మారుతోంది. అసోం రాజధాని నగరంలోకి ప్రవేశిస్తే ట్రాఫిక్‌జామ్‌తోపాటు శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతాయని చెపుతూ యాత్రకు అనుమతినివ్వకపోవడంతో ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. బారికేడ్లనుసైతం తోసివేసి కార్యకర్తలు ముందుకురావడంతో లాఠీ ఛార్జిలు కూడా జరిగాయి. దీనిపై హిమంతబిశ్వశర్మ వెంటనే కేసు నమోదుచేయాలని, రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్‌నమోదుచేయాలని డిజిపికి ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై రాహుల్ స్వయంగా స్పందిస్తూ ఎన్ని కేసులయినా పెట్టుకోమనండి నాయాత్ర ఆగదు. అసోం ప్రజల సమస్యలపై పోరాటం ఆగదని బదులిచ్చారు. అసోం సిఎం హిమంత్‌బిశ్వశర్మ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టుచేయడం ఆగదని ప్రకటించారు. ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటే రాజకీయంగా దుమారం లేస్తుందని అందుకే ఎన్నికల తర్వాతనే రాహుల్‌పై చర్యలు తీసుకుంటామని అన్నారు. మార్గమధ్యంలో చాలా దేవాలయాలు సందర్శించలేదని, వాటిలో ప్రధానమైన కామాఖ్య దేవాలయం కూడా ఉందని హిమంత శర్మ గుర్తుచేస్తూ కేవలం వివాదాన్ని రేకెత్తించేందుకే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

అస్సాంలో శాంతికి భగ్నం కలిగించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని సిఎం మండిపడ్డారు. మేం ఒక సిట్‌ను ఏర్పాటు చేస్తామని, సిట్ ఈకేసు దర్యాప్తుచేసి ఎన్నికల తర్వాత రాహుల్‌ను అరెస్టుచేయడం తథ్యమని అన్నారు. ఇప్పటికిప్పుడే తీసుకుంటే రాజకీయం చేస్తారని అందుకే ఎన్నికల తర్వాత జరుగుతుందని సీఎం చెపుతున్నారు. కేసులు నమోదుచేయడం ద్వారా తనను భయపెట్టాలని అస్సాం సిఎం హిమంతబిశ్వ శర్మ చూస్తున్నారని, తాను కేసులకు భయపడేది లేదని, మరో 25 కేసులు పెట్టుకోండి నన్ను భయపెట్టలేరన్నారు.

బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఎంతమాత్రం తనను భయాందోళనలకు గురిచేయలేవని ఆయన అన్నారు. భారీ ఎత్తున అస్సాంలో అవకతవకలకు పాల్పడ్డారని, దేశంలోనే హిమంత్‌బిశ్వశర్మ అత్యంత అవినీతిపరుడని రాహుల్ గాంధీ మరోసారి స్పష్టంచేసారు. మీతో మాట్లాడుతూనే మీభూములు లాగేసుకుంటారని, మీరు వక్కలు నమిలితే సుపారి బిజినెస్ తీసేసు కుంటాడని, కజిరంగా నేషనల్ పార్కులో భూమిని కూడా లాగేసుకున్నాడని రాహుల్ ఆరోపించారు. ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు, అసోం సిఎం హిమంత బిశ్వశర్మల గుండెలనిండా మత విద్వేషాలతోనే ఉంటారని ఆరోపించారు. కాగా గువాహతి పోలీసులు రాహుల్‌పై సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



# అయోధ్య రామ మందిరంలో
# మరో రెండు రాముడి విగ్రహాలు

**అయోధ్య, జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహంతో పాటు మరో రెండు విగ్రహాలు కూడా కొలువుదీరనున్నాయి. కర్ణాటకకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్ల గ్రానైట్ రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించారు. అలాగే ఇప్పటి వరకు టెంట్‌లో పూజలందుకున్న అసలైన రాముడి చిన్న విగ్రహాన్ని కూడా గర్భగుడిలో ఉంచారు. కాగా, రామ మందిరంలోని గర్భగుడిలో ప్రతిష్టాపన కోసం మరో రెండు రామ్‌లల్లా విగ్రహాలు కూడా పోటీపడ్డాయి. మరో నల్లరాతి బాలరాముడి విగ్రహాన్ని శిల్పిగణేష్ భట్ చెక్కారు. కర్ణాటకలోని మైసూర్‌లో హెగడదవనా కోటే ప్రాంతంలోని వ్యవసాయ భూమిలో దొరికిన నల్లరాతితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కృష్ణశిల అని పిలిచే నల్లని రాతితో చెక్కిన ఈ రామ్‌లల్లా విగ్రహం కూడా ఎంతో ఆకట్టుకుంటున్నది. మరోవైపు రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ పాండే తెల్లటి పాలరాతితో మరో రాముడి విగ్రహాన్ని చెక్కారు. పాలరాతి నగలు, దుస్తులుధరించిన రామ్ లల్లా కూడా విల్లు, బాణాన్ని కలిగి ఉన్నాడు. అలాగే విష్ణువు అవతారాలను సూచించే చిన్న శిల్పాలతో ఈ విగ్రహం కూడి ఉంది. గర్భగుడిలో కొలువుతీరని ఈ రెండు రాముడి విగ్రహాలను రామ మందిరంలోని మొదటి, రెండో అంతస్తులో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

**అయోధ్యలో మరో 13 నూతన ఆలయాలు**

అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనిలో భాగంగా 13 నూతన ఆలయాలను నిర్మించనున్నారు. వీటిలోని ఆరు ఆలయాలు ప్రధాన మందిర సముదాయం లోపల, ఏడు ఆలయాలు వెలుపల నిర్మితం కానున్నాయి. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి స్వామి గురుదేశ్ గిరిజీ ఈ ప్రణాళిక గురించి తెలియజేశారు. ప్రధాన ఆలయాన్ని పూర్తి చేసే పనులతో సహా అన్ని ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ప్రధాన ఆలయంలో మొదటి అంతస్తు వరకు మాత్రమే నిర్మాణం పూర్తయిందని, రెండో అంతస్తు పనులు జరుగుతున్నాయని, అనంతరం శిఖరం, మధ్య గోపురం పనులు జరగాల్సి ఉందని గిరీజీ వివరించారు. రాముని కుటుంబానికి చెందిన అయిదు ప్రధాన ఆలయాల పనులు కొనసాగుతున్నాయని, రాముడు స్వయంగా విష్ణువు అవతారం అయినందున గణపతి, శివుడు, సూర్యదేవుడు, జగదంబ ఆలయాలు కూడా నిర్మితం కానున్నాయని తెలిపారు. ప్రధాన ఆలయానికి నలుమూలల్లో ఈ ఆలయాలు ఉండనున్నాయి. హనుమంతునికి ప్రత్యేక ఆలయం కూడా నిర్మితం కానుంది. ఇప్పటికే ఈ ఆలయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సీతా రసోయి సమీపంలో అన్నపూర్ణ దేవి ఆలయం నిర్మితం కానుంది. ఆలయ సముదాయం వెలుపల వాల్మీకి, వశిష్ట, విశ్వామిత్ర, శబరి తదితర ఆలయాలు నిర్మించనున్నారు.



# కుర్తా చిరిగిందని విరాళమిస్తే..
## కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను గుర్తుచేసుకున్న మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీహార్ రాష్ట్రంలో 'జన నాయక్'గా ప్రసిద్ధి పొందిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కర్పూరీ ఠాకుర్‌కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన విషయం విదితమే. బుధవారం ఆయన 100వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ తన బ్లాగ్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. 'సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడి కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్చిన జననాయక్ కర్పూరీ ఠాకుర్ శత జయంతి బుధవారం. ఆయనను ప్రత్యక్షంగా కలిసే అవకాశం నాకు ఎన్నడూ రాలేదు. కానీ ఆయన గురించి చాలా విన్నాను. అత్యంత వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ఆయన, ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఠాకుర్‌జీ తన జీవితాంతం నిరాడంబరత, సామాజిక న్యాయం అనే రెండు స్తంభాల పైనే నిలబడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా తన కుమార్తె పెళ్లిని సొంత డబ్బులతో జరిపించారు' అని ప్రధాని తెలిపారు.

ఈ సందర్భంగా కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను చాటిచెప్పే మరో సంఘటనను ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. 'అవి 1977లో జరిగిన సంఘటన. ఠాకుర్‌జీ అప్పుడే బీహార్ సిఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ పుట్టినరోజును జనతా నేతలు ఘనంగా నిర్వహించారు. పెద్ద పెద్ద నాయకులు హాజరైన ఆ వేడుకలో సిఎం ఠాకుర్‌జీ చిరిగిన కుర్తాతో కనిపించారు.

దీంతో అప్పటి జనతా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌జీ మాట్లాడుతూ, ఠాకుర్‌జీ కొత్త కుర్తా కొనుక్కొనేందుకు విరాళం ఇవ్వాలని తనదైన శైలిలో ప్రజలను అడిగారు. కానీ, ఠాకుర్‌జీ గురించి తెలుసు కదా! విరాళాన్ని అందుకున్న ఆయన ఆ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి ఇచ్చేశారు' అని ఆయన నిస్వార్థ సేవానిరతిని ప్రధాని కొనియాడారు.

# పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్
# పథకాల్లో కీలక మార్పులు!
## 2024-2025 మధ్యంతర బడ్జెట్‌లో వరాల జల్లు




**న్యూఢిల్లీ, జనవరి 24:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2024న ఆరవ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.అయితే ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త మంత్రివర్గ ఏర్పాటు అయిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. అయితే ఎన్నికల సమయం కావడంతో .. మధ్యంతర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు,నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. వాస్తవానికి .. మధ్యంతర ప్రకటనలో కీలక ప్రకటనలు ఏవీ ఉండబోవని గతంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.అయినప్పటికీ ..ఎన్నికల సీజన్ కావడంతో తప్పకుండా కీలక ప్రకటనలు వచ్చే ఛాన్సు ఉందని అంచనా వేస్తున్నారు. అనధికార సమాచారం ప్రకారం పలు పథకాల్లో మార్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం.. ప్రధాని జన్ ఆరోగ్యయోజన కింద ప్రజలకు అందిస్తున్న హెల్త్ కవరేజీ ప్రస్తుతం 5 లక్షల నుంచి 10లక్షలు చేసే ప్రతిపాదనపై కేంద్రం కసరత్తు చేస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1న ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కేన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు చికిత్సకు పెంచిన మొత్తం సపోర్టుగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. రూ.12,076 కోట్లు అదనంగా కేటాయించే అవకాశం ఉందంటున్నారు. ఉపాధి హామీ పథకం.. దీనికోసం కేంద్ర కేటాయింపులు 47 శాతం పెంచి ప్రస్తుతం ఉన్న రూ.60,000కోట్ల నుంచి రూ.8,000కోట్లకు పెంచే అవకాశం ఉందని, దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం కింద అధిక పని కల్పించే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో పథకం ప్రధానమంత్రి కిసాన్ యోజనా.. ఈ యోజన కింద ఒక్కోరైతుకు సంవత్సరానికి 6,000 చొప్పున ఇస్తుండగా.. ఇప్పుడు దానిని రూ.8,000కి పెంచాలని భావిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే దీని గురించి తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 16విడుద నిధులను ఫిబ్రవకి గానీ, మార్చిలో గాని విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే బడ్జెట్‌లో ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పథకం మూడవ దశ ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.దీనికి దాదాపు 12,500కోట్లు కేటాయించే అవకాశం ఉంది.



# అయోధ్యకు ఇప్పడే వెళ్లొద్దు
## కేంద్ర మంత్రులకు మోడీ సూచన

**న్యూఢిల్లీ, జనవరి 24:** అయోధ్య రామమందిర దర్శనానికి ఇప్పుడు వెళ్లొద్దని మంత్రి వర్గానికి ప్రధాని మోడీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో నూతనంగా బాలరాముడిని దర్శించుకునేందకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తడంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. రద్దీ దృష్ట్యా ప్రస్తుతానికి అయోధ్య దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో రద్దీ ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో విఐపి ప్రోటోకాల్స్ వారికి అసౌకర్యం కలిగిస్తాయి. అందువల్ల కేంద్ర మంత్రులు మార్చిలో బాలరాముడిని దర్శించుకుంటే మంచిదని భావిస్తున్నా. ప్రస్తుతానికి మీరు అక్కడికి వెళ్లొద్దు అని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మోడీ సూచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను అనుమతించడంతో అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా బుధవారం కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రద్దీని తగ్గించేందుకు లఖ్‌నవ్ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రైవేటు వాహనాలను అనుమతించడం లేదని తెలిపారు.

# ఫ్రెంచ్ జర్నలిస్టుకు భారత్ నోటీసులు



**న్యూఢిల్లీ, జనవరి 24:** భారత్‌లో ఉన్న ఫ్రెంచ్ జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్‌కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటీసులు జారీచేసింది. డౌగ్నాక్ పని తీరు జాతీయ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని పేర్కొంది. భారత్ పట్ల ప్రతికూల అవగాహనను పెంపొందించేలా ఉన్నాయని ఆరోపించింది. 'వెనెస్సా పాత్రికేయ కార్యకలాపాలు హానికరమైనవి. అవి భారతదేశంపై పక్షపాత భావనను సృష్టించేలా ఉన్నాయి. అంతేకాకుండా శాంతికి భంగం కలిగించే అవకాశం ఉంది' అని హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం పేర్కొంది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డును ఎందుకు ఉపసంహరించుకోకూడదో వెనెస్సా వివరణ ఇవ్వాలని కోరింది. శుక్రవారం జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ముఖ్య అతిథిగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత్‌కు రానున్న నేపథ్యంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. గ్రామీణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో నక్సలైట్ల తిరుగుబాటు వంటి సమస్యలపై డౌగ్నాక్ కథనాలు రాసినట్లు తెలుస్తోంది. డౌగ్నాక్ నివేదికలు అన్ని తప్పు అని వాటి ద్వారా సమాజంలో రుగ్మతలు రేకెత్తే ప్రమాదం ఉందని నోటీసులో పేర్కొన్నారు. అయితే వీక్లీ మ్యాగజైన్ లీ పాయింట్‌తో సహా పలు ఫ్రెంచ్ భాషా ప్రచరణలకు పాత్రికేయురాలిగా పనిచేస్తున్న డౌగ్నాక్, 22 యేళ్లుగా భారత్‌లోనే ఉన్నారు. ఈ సమయంలో అనేక సమస్యలపై ఆమె నివేదికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల తర్వాత నోటీసులు జారీ చేయడం విశేషం. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నోటీసులు రావడంపై జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్ స్పందించారు. 'భారత ప్రభుత్వం నుంచి నాకు నోటీసు వచ్చింది. కానీ నోటీసులో పేర్కొన్న ఆరోపణలన్నీ అవాస్తవం. వాటన్నింటినీ తిరస్కరిస్తున్నా. భారతదేశం నా ఇల్లు, నేను గాఢంగా ప్రేమించే, గౌరవించే దేశం. భారతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యల్లో ఎప్పుడూ పాల్గొనలేదు' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేసిన కర్పూరీ ఠాకూర్



## ఎన్నికలముందు ప్రకటించి సొమ్ముచేసుకుంటున్న బిజెపి
## 1988 నుంచే జెడియు భారతరత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తోంది: బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా,జనవరి 24:** దివంగత ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని 1988లో ఆయన కన్నుమూసినప్పటినుంచి తాము ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని బీహార్ సిఎం నితీష్‌కుమార్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలకు మూడునెలల ముందు ఎన్డీయే ప్రభుత్వం ఆయనకు ఇప్పటికయినా భారత రత్న ప్రకటించిందని సీఎం చెణుకులు విసిరారు. ఠాకూర్ కుమారుడు రామ్‌నాథ్‌తో కలిసి ఆయన 100వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించిన నితీష్ నిరుపేదలు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలకోసం ఎక్కువ పనిచేసారని, మద్యం నిషేధించారని, ఆయన చేసిన సేవలకు అనుగుణంగానే మనం ఆయన్ను స్మరించుకుంటున్నామని, ఆయన చూపించిన మార్గంలోనే ముందుకువెళుతున్నట్లు బీహార్ సిఎం వెల్లడించారు. ఆయన పదవిలో ఉన్నంతకాలం తన వారసుడిగా కుమారుడిని ప్రకటించలేదని, కనీసం ఆయన్ను మంత్రిగా కూడా చేయలేదని నితీష్‌కుమార్ గుర్తుచేసారు. నా సోదరుడు రామ్‌నాథ్‌ఠాకూర్ 2005నుంచి 2010వరకూ నామంత్రివర్గంలో సభ్యునిగా కొనసాగారని ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా ఉన్నారని అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు అవార్డు ఇవ్వడం ద్వారా ఆఘనత తామే కొట్టేయాలని ప్రధాని నరేంద్రమోడీ, ఆయన పార్టీ భావిస్తున్నాయని ఎద్దేవాచేసారు. అవార్డుప్రకటించిన తర్వాత ప్రధానిమోడీ ఆయన కుమారుడికి కాల్‌చేసారని చెప్పాడని, అయితే ప్రధానిమాత్రం ఇప్పటివరకూ తనకు కాల్‌చేయలేదన్నారు. అయితే బీహార్‌లోని బిజెపి ఇతర ఎన్డీయే మిత్రపక్షాలు మాత్రం దివంగత ఠాకూర్‌సేవలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని విమర్శించాయి. ఆర్జేడి నేత లాలూప్రసాద్‌యాదవ్ కూడా కర్పూరీ ఠాకూర్ సన్నిహితుడే మాజీ ముఖ్యమంత్రి కూడా జన్‌నాయక్‌కు ఈ పురస్కారం అంతకుముందే దక్కాల్సి ఉందన్నారు. లాలూ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రామ్‌ప్రసాద్ ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకుముందు మాత్రమే కర్పూరీ ఠాకూర్‌సేవలు బిజెపికి గుర్తుకు వచ్చాయని ఎద్దేవాచేసారు. ఠాకూర్ చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా కులగణనకు ఎందుకు వ్యతిరేకం అని ప్రశ్నించారు. 13.1 కోట్లమందిప్రజలు ఇప్పటికీ పూర్తి వెనుకబడిన కులాలకు చెందినవారే ఉన్నారన్నారు. కర్పూరీ ఠాకూర్‌పై నిజమైన గౌరవం ఉన్నట్లయితే కేంద్రం వెంటనే దేశవ్యాప్త కులగణన సర్వేకు ఆదేశించాలని రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. దేశానికి న్యాయం జరగాలని, ఏదో చేసామన్న రాజకీయాలు కాదని అన్నారు. విపక్ష విమర్శలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ నితీష్‌కుమార్, లాలూ యాదవ్‌లు కాంగ్రెస్ ఒడిలో ఏళ్లతరబడి ఉన్నారని, అప్పుడు ఎందుకు చేయలేకపోయారని వారు పట్టుబట్టారు. రాష్ట్రంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు ఏంచేసాయని కేంద్ర మాజీ మంత్రి రవి శంకర్‌ప్రసాద్ ప్రశ్నించారు.

# జోడోయాత్రలో ఉద్రిక్తతలు..
## రాహుల్ భద్రతపై కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో అస్సాంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ యాత్రలో ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాహుల్ భద్రతపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఇటీవల చోటు చేసుకున్న భద్రతాపరమైన లోపాలను దానిలో ఎత్తిచూపారు. భారత్ జోడో న్యాయ యాత్ర గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు భారీగా బారికేడ్లను అడ్డుపెట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో రెండు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. హింసాత్మక ఘటనలు, రెచ్చగొట్టడం, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించడం, పోలీసు సిబ్బందిపై దాడి వంటి చర్యలకు కారణమయ్యారంటూ రాహుల్, ఇతర నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలోనే కేంద్ర హోంమంత్రికి ఖర్గే లేఖ రాశారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పార్టీ పోస్టర్లను చించివేయడం, బిజెపి కార్యకర్తలు యాత్రను అడ్డుకోవడం, నేతలపై దాడి చేయడం వంటి అంశాలను లేఖలో ప్రస్తావించారు. సాక్ష్యాలు ఎదురుగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తుల్ని అదుపులోకి తీసుకోలేదని హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'ద్వేషం, భయాన్ని అస్సాం సిఎం వ్యాప్తి చేస్తున్నారు.

దేశంలో అత్యంత అవినీతిపరుడైన సిఎం ఆయన. ఆయన కోరుకునేదే మీడియా చూపిస్తోంది. ఈ రాష్ట్రాన్ని నడిపిస్తున్నది హిమంత కాదు. దీని రిమోట్ అమిత్‌షా చేతుల్లో ఉంది' అంటూ బుధవారం యాత్రలో భాగంగా రాహుల్ కార్యకర్తలతో మాట్లాడారు.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

25 గురువారం, జనవరి 2024



## ఐ ఆర్ బి కమాండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఎస్ పి స్వాతి సింగ్

**యానం జనవరి 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ కమాండెంట్ గా సీనియర్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అడిషనల్ చార్జ్ (క్రైమ్ ఇంటెలిజెన్స్) స్వాతి సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.




## వాడపల్లి వెంకన్న ఆలయ హుండీ ఆదాయం35 రోజులకు 1 కోటి 2 లక్షలు.

### - ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు.

**ఆత్రేయపురం, జనవరి 24( ప్రభాతవార్త)**



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 35 రోజులకు గాను ఆలయ హుండీల ఆదాయం మొదటిసారిగా 1 కోటి రెండు లక్ష ల 78 వేల663 రూపాయలకు లభించి నట్లు ఆలయి ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.బుధవారం ఆలయ హుండీలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారులుకే విజయలక్ష్మి,ఎం రాధాకృష్ణ,ఎన్వి ఎన్ఎస్వి ప్రసాద్ రాజు,ఇతర పెద్దల సమక్షంలో ఆలయ హుండీలను లెక్కించినట్లు తెలిపారు. కాగా ఆలయ ప్రధాన హుండీల ద్వారా 74 లక్షల29 వేల750రూపాయలు,అన్న ప్రసాదం హుండీ ల ద్వారా 28 లక్షల49 వేల913రూపాయలు లభించాయి.అలాగే 13 గ్రాముల బంగారం,739 గ్రాములు వెండి,పలు విదేశీ కరెన్సీ నోట్లు లభించాయి. అలాగే ఆలయ ఆవరణలో గల శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారికి హుండీల ద్వారా2 లక్షల54 వేలవేల 454 రూపాయలులభి%శీ% చాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్య కుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబ, ఏపుగంటి కనకారావు, శన గన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ సిబ్బంది అర్చకులు గ్రామ పెద్దలు వేది రేశ్వరం యూనియన్ బ్యాంక్, రావులపాలెం బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.



## యార్ర కోనేరు లో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర

**తుని (శంఖవరం) జనవరి 24 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర తుని నియోజకవర్గంలో కొనసాగింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది గుండెపోటుతో మరణించిన కుటుంబాలను ఆమె పరామర్శిస్తున్నారు. బుధవారం తుని నియోజకవర్గం తుని మండలంలోని యర్రకొనేరు గ్రామానికి చెందిన ఇసరపు నూకరాజు కుటుంబాన్ని టీడీపీ అధినేత చంద్రాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి గ్రామానికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి 3లక్షల రూపాయలు చెక్ ను అందచేశారు. పార్టీ అండగా ఉంటుందని ఆ ధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు , యనమల శివరామకృష్ణ పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి యస్ వీ ఎన్ ఎస్ వర్మ ,జ్యోతుల నవీన్ ,పంచుమర్తి అనురాధ, సుంకర పావని, పోల్నటి శేషగిరి, సుర్ల లోవరజు,అప్పన రమేష్,మరియు తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# బడ్జెట్ లో తప్పుడు తడకలు

### పిఠాపురం మున్సిపల్ 23 - 24 ముగింపు నిలవ రూ.29 75.66 లక్షలు

### 2024- 2025 అంచనా బడ్జెట్కు కౌన్సిల్ ఆమోదం

### అక్రమ కట్టడాలపై ఆగ్రహించిన కౌన్సిల్ సభ్యులు

**పిఠాపురం, జనవరి 24, ప్రభాతవార్త :**






పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో 2024 2025 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ సమావేశం జరిగింది. బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరుగగా కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ ఖాతా 130- 30- 01లో ఫంక్షన్ హాల్ అంచనా విలువను, ఖాతా 130 - 10- 03 లో గెస్ట్ హౌస్, కమ్యూనిటీ హాల్ పై అద్దె ల వివరాలు ఒకదానికొకటి బదులుగా మార్చడంతో బడ్జెట్ ఎజెండాలో తప్పుడు తడకలు బయటపడ్డాయి. ఖాతా 140-40-14లో భూ వినియోగ ఫీజులని, ఖాతా 140-15 -01 బిల్డింగ్ ఫెనలైజేషన్ ఫీజులని గత సంవత్సరపు అంచనాలుగా ప్రస్తుతం 23-24 సంవత్సరానికి అంచనాలుగా సున్నా సున్నాలుగా బడ్జెట్ అజెండాకు ఎందుకు వచ్చిందని అధికారులు చేసిన తప్పిదాలను కౌన్సిలర్ ప్రశ్నించారు. దానిపై అధికారులు స్పందిస్తూ తొందరపాటులో జరిగిన తప్పుదాలే తప్ప ఇతర కారణాలు ఏమీ లేవని బదులిచ్చారు. పిఠాపురం మున్సిపల్ బడ్జెట్ సమావేశం ప్రారంభమైన వెంటనే కౌన్సిల్ సభ్యురాలు బొజ్జా జగదీశ్వరి మాట్లాడుతూ జగ్గయ్య చెరువులో అభివృద్ధి పనులు చేయడంలేదని కౌన్సిల్ సభ్యులు కావడి పోసయ్య ఆందోళన చేపట్టారన్నారు. ఒక్క జగ్గయ్య చెరువు 21వ వార్డుకే కాకుండా అన్ని వార్డుల పరిస్థితి ఇదే విధంగా ఉంటుందని మిగిలిన కౌన్సిల్ సభ్యులంతా ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 -24 సంవత్సర పన్నులు, ఇతర సిబ్బంది జీతభత్యములు, పింఛన్లు ఉపాధ్యాయుల జీతభత్యములు, సామాజిక పింఛన్లు, వినోదపు పన్నులు, స్టాంప్ డ్యూటీ పై సర్చార్జి డిపాజిట్లు, అడ్వాన్సులు, గ్రాండ్లు మొదలైన ఆదాయ వనరుల నుండి మొత్తం రాబడి రూ. 4020.18 లక్షలుగా వివరించారు. 24- 25 సంవత్సరంకు సంబంధించి కార్యాలయ సిబ్బంది జీతభత్యాలు తదితర ఖర్చులు రూ.3254.28 లక్షలగా చూపించారు. 23- 24 ముగింపు నిల్వ 2975.66 లక్షలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. బడ్జెట్ చదువుతుండగా పట్టణంలో అక్రమ కట్టడాలుపై అపరాధ రుసుము ఎందుకు వెయ్యడంలేదని పట్టణ ప్రణాళిక విభాగ అధికారిని కౌన్సిలర్ జగదీశ్వరి నిలదీశారు. అలాగే సెల్ టవర్ చార్జీలు వసూలు చేయటం లేదని, అడ్వర్టైజ్మెంట్ టాక్స్ కలెక్షన్ లకు పన్నులు విధించడంపై వివరణ కోరారు. దీనికి టిపిఓ సునీత వివరణ ఇస్తూ ఇప్పటి వరకు సెల్ టవర్ చార్జీలు వసూలు చేయలేదని, ఆన్లైన్లో అక్రమ కట్టడాలు ఉన్నట్లు ఇప్పటివరకు నమోదు కాలేదని తెలిపారు. కంప్యూటరీకరణ చేయబడిన అక్రమ కట్టడాల జాబితా ఉన్నట్లయితే వసూలు చేయగలమని టిపిఓ సునీత తెలిపారు. అడ్వర్టైన్మెంట్ టాక్సు మార్చిలోగా వసూలు చేయవలసి ఉందని వివరించారు. అనంతరం సమావేశంలో మరో కౌన్సిల్ సభ్యుడు తలిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జెసిబి మున్సిపాలిటీ తరఫున కొనాలని కోరగా దీనిపై భవాని శంకర్ మాట్లాడుతూ ఎవరు ముందుకు రాకపోవడంతో ఆగ్రో ఏజెన్సీ ద్వారా వాహనం కొనుగోలుకు కొటేషన్ వచ్చినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం నుండి డబ్బులు వేసినట్లయితేనే వాహనం కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు. మరో కౌన్సిల్ సభ్యురాలు సోమరౌతు లలితదేవి మాట్లాడుతూ పట్టణంలో పార్కింగ్ లేకుండా షాపింగ్ మాల్స్ నిర్మిస్తున్నారని, డ్రైనేజీలపై అనధికారికంగా రాళ్లు వేసి పార్కింగ్ చేస్తున్న ఆయా దుకాణ యజమానులపై మున్సిపల్ అధికారులు తీసుకునే చర్యలు శూన్యమన్నారు. టిడిపి ఫ్లోర్ లీడర్ అల్లవరపు నగేష్ సమావేశంలో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఎలక్ట్రికల్ పోల్స్ కోసం అడుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన విద్యుత్ స్తంభాలు లేక వైర్లు రోడ్డుపై వేలాడుతున్నాయని ప్రమాదం జరిగితేగాని పట్టించుకోరా....? అనుకోని ఇబ్బంది జరిగితే దానికి ఎవరు బాధ్యులని నిలదీశారు. అలాగే మిరపకాయల వీధిలో కల్వర్టు శిథిలమైన పట్టించుకోవడంలేదని మున్సిపల్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికారులు నెలకి ఒకసారి కనబడుతున్నారని సభ్యులు ఫిర్యాదులు అధికారులకు ఏటీఎం కార్డు లాగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. పట్టణంలో ఆక్రమణలు మార్కెట్లో అక్రమ కట్టడాలపై అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మున్సిపల్ పరిపాలనపై మండిపడ్డారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారిని సునీత మాట్లాడుతూ అక్రమ కట్టడాలు గుర్తించిన వారిపై నోటీసులు జారీ చేసామని, చట్ట ప్రకారం ప్రజలు అడిగిన ఆర్టిఐ దరఖాస్తుకు సమాధాన వివరాలు తక్షణం ఇవ్వాలని చైర్పర్సన్ సూర్యావతి టౌన్ ప్లానింగ్ అధికారిని ఆదేశించారు.

## రాష్ట్రంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష,

### : కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 24 ప్రభాతవార్త**



ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చెయ్యడం సాధ్యం అవుతుందని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ స్పష్టం చేసారు. బుధవారం ఉదయం రాజానగరం మండలం లాలా చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (సి జి హెచ్ ఎస్) ను కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ సందర్శించడం జరిగింది. కేంద్ర మంత్రి వెంట కలెక్టర్ కె. మాధవీలత పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ద్వారా అందచేస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు తెలుసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు అందచేస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేపట్టి ఇంటింటి కి వెళ్లి ప్రజలకి వైద్య సేవలు అందించే కార్యక్రమం సమర్థవంతంగా చేపట్టడం పట్ల కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకుని వెళ్ళే ఆలోచన స్ఫూర్తి కల్పిస్తోందని ఎస్పీ బఘేల్ పేర్కొన్నారు. ఆమేరకు వైద్య సేవలు అందించడంతో పాటు, ఉచితంగా పరీక్షలు చెయ్యడం, మందులు అందించడం పట్ల తీసుకుంటున్న చర్యల నేపథ్యం లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చొరవను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య పరంగా తీసుకుంటున్న చర్యలకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేసేలా నిలుస్తాయని పేర్కొనడం గమనార్హం. జగనన్న కంటి వెలుగు లబ్దిదారునికి కేంద్ర మంత్రి కంటి అద్దాలు అందచేశారు. పి హెచ్ సి ద్వారా అందచేస్తున్న వైద్య సేవలు నిక్షిప్తం చెయ్యడం ద్వారా ఫాలో అప్ వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్య డేటా ఎంట్రీ చెయ్యడం జరుగుతున్నట్లు వైద్యాధికారులు వివరించారు. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేపట్టి ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకుని వెళ్ళడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత కేంద్ర మంత్రి కి వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఇంటింటి సందర్శన ప్రస్తుతం జరుగు తున్నట్లు , ఆరు నెలలు కు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. తొలి విడత ఆరోగ్య సురక్ష కింద 468 వైద్య శిబిరాలు నిర్వహించి, 231224 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలియ చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇంటి వద్దనే విద్య సేవలు అందించే క్రమంలో ఒక లక్ష 82 వేల గృహాలను సందర్శించినట్లు తెలియ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 108 , 104 అంబులెన్స్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టరు సి. యస్వంతకుమార్, డియంహెచ్ ఓడా. కే. వెంకటేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ డా ఎమ్. సనత్ కుమారి, స్థానిక నాయకులు సోము వీర్రాజు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధపడొద్దు మీకు టిడిపి పార్టీ అండగా ఉంది

### - కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ధైర్యం చెప్పిన నారా భువనేశ్వరి

### - నాలుగు కుటుంబాలను పరామర్శించిన భువనేశ్వరి

### - ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 24 (ప్రభాతవార్త):**




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుఖంలో మునిగిపోయిన కుటుంబాలను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులేనని,వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు జగ్గంపేట, పెద్దాపురం, తుని రూరల్, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో పర్యటించారు. మొదటగా జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త పడాల వీరబాబు(45) కుటుంబాన్ని పరామర్శించారు. వీరబాబు చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 19 న గుండెపోటుతో మరణించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, కుమార్తెలు ఆశాజ్యోతి, హర్షిణి, తల్లి సూర్యాకాంతం లను భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించి బాసటగా నిలిచారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో పార్టీ కార్యకర్త బుద్దాల సుబ్బారావు(70) కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు.

# రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శిగా 'బాలరాజు'..

**అంబాజీపేట,జనవరి 24, ప్రభాతవార్త..**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శిగా జల్లి బాలరాజు నియమితులయ్యారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామ సర్పంచిగా బాలరాజు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విజయవాడలో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర సర్పంచుల సమైక్య సదస్సులో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ ముత్యాలు బాలరాజును ఘనంగా సత్కరించి నియామక పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా బాబూ రాజేంద్రప్రసాద్,లక్ష్మీ ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాలలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమస్యలు,అధికారాలు, హక్కుల సాధన కోసం, పంచాయతీ రాజ్ ప్రభుత్వాల పటిష్టం కోసం, గ్రామీణ ప్రజల సంక్షేమం, పల్లెల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని బాలరాజుకు సూచించారు. బాలరాజు మాట్లాడుతూ గత మూడేళ్లుగా సర్పంచుల హక్కుల కోసం, పంచాయతీల అభివృద్ధి కోసం, 14,15ల ఆర్థిక సంఘం నిధులు కోసం ఎన్నో పోరాటాలు చేశామని, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఐదు రోజులు నిరాహారదీక్ష చేపట్టామని, ఉద్యమంలో భాగంగా తిరుపతి, విజయవాడలో అరెస్టయ్యామని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి, కార్యదర్శి రంబాల రమేష్ ల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసామన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుతో మంగళగిరిలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సమైక్య సమావేశం విజయవంతం చేయడంలో తన కృషిని గుర్తించిన రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ తనను రాష్ట్ర పదవికి ఎంపిక చేసిందని బాలరాజు తెలిపారు. తనకు సహకరించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సమైక్యకు ధన్యవాదాలు తెలిపారు.



# బిజెపి స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆముద యానంలో పర్యటన

**యానం జనవరి 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి బి.జె.పి స్టేట్ జనరల్ సెక్రటరీ ఆముద బుధవారం యానంలో పర్యటించారు. చింత వారి వీధిలో ఉన్న మహిళ మోర్చా కార్యాలయంలో యానం మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీబాయి ఆధ్వర్యంలో మహిళ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ శక్తి సంఘటిత కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక మహిళా పథకాలను వివరిస్తూ యానం మహిళా శక్తి సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు .అనంతరం బీచ్ రోడ్ నందు ఉన్న మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి ఉపాధ్యక్షుడు డి.సత్యనారాయణ,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కనకాల రామదాసు ,కనకాల నరసింహ మూర్తి యువ మోర్చా ప్రెసిడెంట్ నామ గోపి శ్రీనివాస్, ఓ.బి.సి మోర్చ్ ప్రెసిడెంట్ గోపీ సురేష్, జనరల్ సెక్రటరీ సబ్బతి లోకేష్ ,కిసాన్ మోర్చ్ సభ్యులు కంచుమర్తి హరి కృష్ణ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ యస్ గంగ పార్వతి, మహిళా మోర్చ్ సెక్రటరీ డి అనిత , వైస్ ప్రెసిడెంట్ కోన వేముకటేశ్వరి వెంకటేశ్వరి, టీజర్ యన్ జోత్యి , బి.జె.పి కార్యకర్తలు బడుగు ఎస్ యమ్ దుర్గారావు , గణపతి , కోప్పడి రాణి,కామాడి వనజ తదితరులు పాల్గొన్నారు.




## బాలికల హక్కులను ప్రతీ విద్యార్థినీ తెలుసుకోవాలి

### .. సి.డి.పి.ఓ దేవ మణి

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**

బాలికల హక్కులను ప్రతీ విద్యార్థినీ తెలుసుకోవాలని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల సి.డి.పి.ఓ ఎల్.దేవమణి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.నాగసుశీల అధ్యక్షతన ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.. భేటీ బచావో.. భేటీ పడావో అనే నినాదాలతో ర్యాలీని చేశారు . అనంతరం జరిగిన కార్యక్రమంలో. సిడిపిఓ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పించడం జరిగిందని అన్నారు. ఆడపిల్లలు ఎదుర్కొనే అసమానతలుపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు నేరమని అన్నారు. ఉద్యోగ, ఉపాధి, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా హక్కులు కల్పించడం జరిగిందని.అన్నారు. ప్రతీ విద్యార్థినీ పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం బి.నాగసుశీల, వార్డెన్ కె. పద్మావతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆరుణలత, ఉపాధ్యాయులు అలీషా, చిన్నికుమారి, శ్రీదేవి, చంద్రావతి, శిరోమణి, 138 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

**నేడు జడ్డంగిలో వైస్సార్ ఆసరా సంబరాలు.. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే రాక**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం జరిగే నాలుగో విడత వైస్సార్ ఆసరా సంబరాలకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైస్సార్సీపీ కన్వీనర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు.. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అందరూ పాల్గొనాలని కోరుతున్నారు..



# కాంగ్రెస్ పార్టీ పునర్జీవనం పొందే రోజు ఆసన్నమైంది..

## ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్..

**అంబాజీపేట,జనవరి 24, ప్రభాతవార్త..**

ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పునర్జీవనం పొందే రోజు ఆసన్నమైందని,రాబోయే ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందని ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. అంబాజీపేటకు చెందిన ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ మాచవరపు శివన్నారాయణ నివాసం వద్ద పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం బుధవారం జరిగింది. నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు బాబి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌతమ్ మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలుగా పార్టీ బాధ్యతలు చేపట్టిన వైఎస్. షర్మిల మొదటిసారిగా ఈనెల 25న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో నిర్వహించే పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా ఏర్పడిన ఏపీ రాష్ట్రంలో రెండు ప్రాంతీయ పార్టీల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిందన్నారు. పునర్విభజన చట్టంలో ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదాను సాధించలేక టిడిపి,వైసిపి ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి దాసోహమయ్యాయని విమర్శించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను అటకెక్కించడం, ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించలేక నిరుద్యోగుల శాతాన్ని పెంచడంలో ఆ రెండు పార్టీలు ముందు వరుసలో నిలిచాయని ఎద్దేవా చేశారు. దేశంలో అతి పెద్దదైన కాంగ్రెస్ పార్టీ మరో 28 పార్టీలతో 'ఇండియా కూటమి'గా ఏర్పడి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పోరాటం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఓడిపోబోతోందని, కాంగ్రెస్ పార్టీకి బలం ఏపీనే నాంది కావాలన్నారు. దీనిలో భాగంగానే దివంగత నేత, వైయస్.రాజశేఖర్ రెడ్డి తనయను ఏపీసీసీ అధ్యక్షురాలుగా పార్టీ అధిష్టానం నియమించిందన్నారు. వైయస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీలో నూతనుత్తేజం కనపడుతోందని,ఇప్పటికే వైసీపీకి చెందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ఎన్నికల సమీపించేసరికి ఇతర పార్టీలలోని మరింత మంది కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్ కొత్తూరి శ్రీను, పీసీసీ జనరల్ సెక్రెటరీ మహ్మద్ ఆరిఫ్, ఏఐసీసీ మెంబెర్ యార్లగడ్డ రవీంద్ర,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఒడ్డి నాగేశ్వరరావు,నాలుగు మండలాల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, అప్పన శ్రీరామ కృష్ణ, చిట్టాల రామ జోగేశ్వరరావు,లంకా వెంకట రామ శర్మ,ములపర్తి మోహనరావు, ఎండి. ఇస్మాయిల్, వాకపల్లి రాంబాబు,నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముషిణి లక్ష్మణ్,ఆదుర్తి నారాయణమూర్తి, బాబీ, నేలపూడి సుందర్రావు,మొల్లేటి వెంకటేస్వరరావు, నెల్లి నాగరాజు, నేలపూడి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ గానే వచ్చా....! ఇన్చార్జిగా కాదు...!

## ప్రజా సంక్షేమం కోసం పాటుపడదాం......

## ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ వెల్లడి

**పిఠాపురం, జనవరి 24, ప్రభాతవార్త :**

మనపై ఉన్న అభిమానంతో, ఆప్యాయతలతో ఉన్నప్పుడు ఎదుటి వ్యక్తి మన గురించి గొప్పగా మాట్లాడుతారు తప్ప దానిలో అంతర్లీనంగా తప్పులేమీ ఉండవని కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాధ్ తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలిత ఎంపీ గీత విశ్వనాధ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి, కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావులు కౌన్సిల్ ఏర్పడి రెండేళ్ల తర్వాత తొలిసారిగా వచ్చినందుకుగాను పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం సమావేశంలో కౌన్సిల్ సభ్యులు తలిశెట్టి వెంకటేశ్వరరావు ఎంపీ గీత విశ్వనాద్ ను పిఠాపురం పట్టణానికి ఉన్న సమస్యలన్నిటిని అధిగమించడానికి ఎంపీ నిధుల నుండి సాధ్యమైనంత వరకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పిఠాపురం ఇన్చార్జిగా పార్టీ నుండి బాధ్యతలు చేపట్టిన తమకు పట్టణాన్ని అభివృద్ధి చేస్తే రానున్న రోజుల్లో పార్టీ తరఫున ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. దాంతో ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ అల్లవరపు నగేష్ ఎం.పి వంగా గీత విశ్వనాథ్ ని పార్టీ తరఫున ఇన్చార్జి బాధ్యత తీసుకున్నందుకు వచ్చారా....? పార్లమెంటరీ సభ్యురాలై బడ్జెట్ సమావేశం కు ముఖ్యఅతిథిగా వచ్చారా...? ప్రశ్నల వర్షాన్ని సంధించి వివరణ ఇవ్వాలన్నారు. తోటి కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వరరావు ఎంపీగా ఉన్న తమపై ప్రేమతో పార్టీల కోసం, గెలుపు కోసం మాట్లాడుకోవడానికి చర్చించుకోవడానికి ఇది సరైన వేదిక కాదని ప్రశ్నిస్తూ బదులు ఇవ్వాలన్నారు. అనంతరం కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ పార్లమెంటు సముదాయంపెద్దది కావడంతో ఎక్కడికి వెళ్లాలన్నా సమయం అనుకూలించకపోవడంతో రాలేకపోయానని మున్సిపాలిటీల మండలాల కౌన్సిల్ సమావేశాలకు ఆహ్వానం ఉంటే కచ్చితంగా హాజరవుతానన్నారు. ముఖ్యంగా నియోజకవర్గాలు వృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల అభివృద్ధి బాగుంటేనే ప్రజాభివృద్ధి జరుగుతుందన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలకు సంబంధించి ప్రజలకు కనీస అవసరాలు అయినా తాగునీరు, లైటింగ్ వ్యవస్థ, పారిశుద్ధ్య వంటి పనులకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. అవి ముందుగా ప్రజలకు అందించినట్లయితే అటు కౌన్సిల్ సభ్యులకు ఇటు అధికారులకు ప్రజల నుండి మంచి పేరు లభిస్తుందన్నారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వరరావు అభ్యర్థించిన అంశాన్ని ప్రతిపాదనలో ప్రకారం బడ్జెట్లోకి తీసుకొచ్చి కౌన్సిల్ ఆమోదంతో తప్పనిసరిగా నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు అల్లవరపు నగేష్ అడిగిన ప్రశ్నలకు బదులుగా ఆమె చాలా సున్నితంగా సమాధానమిచ్చారు. ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు నగేష్ కాకినాడ ఎంపీగా వచ్చారా? పార్టీ ఇన్చార్జిగా వచ్చారా? అని అడగడం తప్పేమీ కాదన్నారు. ఎదుటివారికి మనపై ప్రేమ ఉండి అభిమానంతో మాట్లాడేటప్పుడు కొన్ని భావాలు అనుకోకుండా బయటపడుతుంటాయని అవేమీ నేరంగా పరిగనించకూడదన్నారు. అలా మాట్లాడడంలో తోటి సభ్యులకు రాజకీయ కోణాలు కానీ, పార్టీ విభేదాలు కానీ ఉండవన్నారు. ఆప్యాయతతో మాట్లాడిన మాటల తప్ప వేరే బేధం ఉండదన్నారు . కాకినాడ పార్లమెంటరీ పరిధిలో ఉన్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు, పిఠాపురం పట్టణాన్ని ఉన్నతంగా తీసుకెళ్లేందుకు విభేదాలు లేకుండా పార్టీలకతీతంగా అందరం కలిసే ముందుకు నడుద్దామని, ప్రజా సంక్షేమం కోసం పాటుపడదామని ఎంపీ వంగా గీత విశ్వనాథ్ కౌన్సిల్ సభ్యులందరినీ కోరారు.



# బడ్జెట్ లో తప్పుడు తడకలు

పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఫస్ట్ పేజీ ఎన్ని వర్కులు పూర్తి చేశారని కౌన్సిలర్ నగేష్ అధికారులను నిలదీయడంతో డి.ఈ.ఈ ఎస్.భవాని శంకర్, కోఆప్షన్ సభ్యుడు గండేపల్లి బాబీలు వివరణ ఇచ్చారు. ఇప్పటి వరకు ఫస్ట్ పేజ్ లో 72 వర్కులకు గాను 62 వరకు పూర్తయ్యాయని, రూ. 2.10 లక్షలు బిల్లులు చేయగా మరో రూ.90 లక్షల బకాయి ఉన్నాయన్నారు. అదేవిధంగా రెండో విడత 50 పనులకు గాను 40 వరకు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నట్లు వివరించారు. ప్రభుత్వం నుండి రూ.3.90 లక్షలు నిధులు రావాల్సి ఉందని కాంట్రాక్టర్లకు తగిన సమయంలో బిల్లులు రాక పనులు చేయడంలో కొంతమేర జాప్యం జరుగుతుందన్నారు. దీనిపై ముఖ్య అతిథి ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ జిజిఎంపి నిధులు త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పట్టణంలో ఎలక్ట్రికల్ పోల్స్ కు రూ.20 లక్షలు కేటాయించడం జరిగిందని, అంబేద్కర్ భవనమునకు గతంలో రూ.50 లక్షలు ఇవ్వగా మరో అరవై లక్షలు మౌలిక సదుపాయాల కొరకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బీసీ జనరల్ మైనార్టీ కమిటీ హాల్ త్వరలో నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో పైప్ లైన్లు రిపేరు లేకుండా త్రాగునీరు పుష్కలంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగదీశ్వరి మాట్లాడుతూ ఇటీవల వాటర్ పైప్లైన్ రిపేర్ లో పలు అవకతవక జరిగినట్లు గుర్తించామని అధికారులు దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు. నగేష్ ఎంపీని మీరు ఎంపీగా వచ్చారా? నియోజకవర్గ ఇన్చార్జిగా వచ్చారని అడగ వంగ గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ నేను ఎంపీ గా మాత్రమే వచ్చారని ఎంపీగా ఎక్కడ స్థానిక సంస్థల్లో అయినా పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. పట్టణ శివారు సీతారాంపురంలో త్రాగునీటి సమస్య ఉందని టిట్కో గృహాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసి ఉందని ఆమె వివరించారు. అధికారులు ప్రజల నుండి వస్తున్న సమస్యలపై స్పందించి త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, డి.ఈ.ఈ, టి.పి.ఓ, ఆర్.ఓ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# బాధపడొద్దు మీకు టిడిపి పార్టీ అండగా ఉంది

చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గత ఏడాది సెప్టెంబర్ 10 వ తేదీన గుండెపోటుతో మరణించారు.వారి భార్య చెల్లాయమ్మ, కుమారులు సూరిబాబు, రాజబాబులను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్బారావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం తుని రూరల్ నియోజకవర్గం తేటగుంట గ్రామంలో పార్టీ కార్యకర్త ఈసరపు నూకరాజు(63) కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. నూకరాజు కుమారులు రాజు, సత్తిబాబు, కుమార్తెలు నాగమణి, చిన్న నాగమణి, వరలక్ష్మిలను ఓదార్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నూకరాజు కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం కాకినాడ సిటీ నియోజకవర్గం 26వ వార్డులో పార్టీ కార్యకర్త చిక్కాల సత్యవతి(55) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో నియోజకవర్గంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భావోద్వేగానికి గురై గుండెపోటుతో సభావేదిక మీద ప్రాణాలొదిలారు.సత్యవతి కుటుంబ సభ్యలను భువనేశ్వరి కలిసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భువనేశ్వరిని చూసిన సత్యవతి భర్త చిక్కాల రామచంద్రరావు కుమారుడు మనోజ్ కుమార్ కుమార్తె నాగసాయిలక్ష్మి, కోడలు అలేఖ్య కన్నీరు మున్నీరుగా విలపించారు. వారిని భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు.నలుగురు పార్టీ కార్యకర్తల కుటుంబాల పరామర్శ అనంతరం అమలాపురం నియోజకవర్గం అమలాపురంలోని శ్రీ సత్యసాయి గార్డెన్స్ లో రాత్రికి బస చేశారు.

**భువనమ్మకు అడుగడుగునా మహిళలు నీరాజనాలు.**

నిజం గెలవాలి కార్యక్రమానికి వచ్చిన భువనేశ్వరిని కలిసేందుకు పార్టీ కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో పెద్దఎత్తున తరలివచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చారు. భువనమ్మా..మీకు మేమున్నాం...ధైర్యంగా ఉండండి అంటూ మహిళలు పెద్దఎత్తున స్పందించడం గమనార్హం. పురుషులను ప్రక్కకు నెట్టి మరీ మహిళలు ముందు వరుసలోకి వచ్చి భువనమ్మతో కరచాలనం చేసి సంఘీభావం తెలిపేందుకు పోటీ పడ్డారు. తనను చూసేందుకు వచ్చిన మహిళలను భువనేశ్వరి ఆప్యాయంగా పలకరించారు. తనకు ధైర్యం చెప్పిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగారు. జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఎత్తు పీటపై నిలబడి అందరికీ అభివాదం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు,పిల్లి అనంతలక్ష్మి, సుంకర పావని తిరుమల కుమార్, యనమల దివ్య, వరుపుల సత్యప్రభ రాజా తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.



# జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలీ-

## సామాజిక సమతా సంకల్పం ర్యాలి :

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 24, ప్రభాతవార్త**




14 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం వై జంక్షన్ నుంచి శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆకర్షణీయమైన, స్ఫూర్తిదాయకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ బూత్ స్థాయి అధికారుల సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే కార్యక్రమంలో భాగంగా భారత్ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బి ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ నేపథ్యంలో " సామాజిక సమతా సంకల్పం " మహోత్సవాలను పురస్కరించుకుని మారథాన్ రన్ – మానవహారం " నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించిన పరిపాలన అధికారి

**యానం జనవరి 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సంబంధించి షెడ్యూల్ను భారత ఎన్నికల సంఘం త్వరలో ప్రకటించనున్నారు .ఈ సందర్భంగా పరిపాలనాధికారి కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిపాలన అధికారి మునిస్వామి సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రకటనతో మోడల్ కోడ్ కాండక్ట్ అమల్లోకి రానుంది మోడల్ ప్రవర్తన నియమావళి పూర్తిగా అనుగుణంగా ఉండేలా యానం అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయిలో స్టాండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ స్టాండింగ్ కమిటీలో యానం సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మరియు గుర్తింపు పొందిన జాతీయ/ రాష్ట్ర పార్టీల నుండి ఒక్కొక్క ప్రతినిధి ఉంటారన్నారు.




# కడుపు నొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య.

**మామిడికుదురు.జనవరి 24 ప్రభాతవార్త.**



మామిడికుదురు గ్రామానికి చెందిన మెండా సుజాత(29) కడుపునొప్పి తాళలేక బుధవారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందింది.తాపీపని చేసుకుంటూ జీవనం సాగించే భర్త వెంకటేశ్వరరావు ఉదయం బయటకు వెళ్లిన తరువాత చీరతో ఫ్యానుకు ఉరి వేసుకుందని నగరం ఎస్.ఐ.పి.సురేష్ తెలిపారు.ఉరి వేసుకున్న విషయం భర్తకు ఫోన్ చేసి చెప్పగా అతను వచ్చి ఆమెను కిందకు దించి పేరూరు వై.జంక్షన్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందిందని ఎస్.ఐ. తెలిపారు. యానాం సమీపంలోని మల్లవరం గ్రామానికి చెందిన సుజాత కు మామిడికుదురు కు చెందిన వెంకటేశ్వరరావు తో ఆరేళ్ళ క్రితం వివాహం జరిగింది.వీరికి నాలుగేళ్ళ హేమసత్యసాయి, ఏడాదిన్నర వయసు కలిగిన నవదీప్ ఉన్నారు.మృతుని తల్లి గంగిరెడ్డి పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్.ఐ. సురేష్ తెలిపారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

# అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోండి

**సీతానగరం జనవరి 24 ప్రభటవార్త.**

మండలంలో నల్గొండ పరిధిలో కల గ్రావెల్ కొండను అక్రమంగా తవ్వకాలు జరుపుతూన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని చినకొండేపూడి గ్రామానికి చెందిన న్యాయవాది నకుల సురేష్ తాసిల్దార్ ను కోరారు. నకుల సురేష్ మాట్లాడుతూ నల్గొండ గ్రామంలో సర్వేనెంబర్ 241/3లో దళితులకు, గిరిజనులకు అందించిన కొండ భూమిలో అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదే అంశంపై గతంలో పిర్యాదు చేయడం జరిగినా చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ రోజు తవ్వకాలు జరుపుతున్న చోట వెళ్ళి చూడగా తవకాలు జరుపడమే కాకుండా లారీల్లో ఎగుమతులు చేస్తున్నారని తవ్విన పెద్ద గోతులను నింపుతూన్నరని అన్నారు. దళితుల భూముల్లో తవ్వకాలు జరుపుతున్న సందర్భంలో వారికి 51శాతం వారికి చెల్లించాలని ఇవేమీ లేకపోగా భూములను వారి వద్ద నుంచీ కొనుగోలు చేస్తున్నారని కావున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని లేనిచో గౌరవ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని సురేష్ తెలిపారు.



# ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ క్రికెట్ పోటీలు..

**అంబాజీపేట, జనవరి 24, ప్రభాతవార్త..**



ఆడుదాం ఆంధ్రా నియోజవర్గ స్థాయి క్రికెట్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ప్రారంభమయ్యాయి. క్రికెట్ క్రీడాకారులను ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ దొమ్మేటి సత్యమోహన్ లకు పరిచయం చేశారు. నియోజవర్గంలోని అంబాజీపేట, మామిడికుదురు, పి.గన్నవరం, అయినవిల్లి మండలాల నుండి ఎంపికైన నాలుగు జట్ల మధ్య పోటీలు నిర్వహించారు. తొలుత మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామ సచివాలయానికి చెందిన జట్టుతో తలడిన అంబాజీపేట మండలం మాచవరం సచివాలయం-1 జట్టు ఓటమిపాలైంది. అంబాజీపేట జట్టు పది ఓవర్లకు నాలుగు వికెట్లు నష్టపోయి 75 పరుగులు చేయగా, వికెట్లు నష్టపోకుండానే 79 పరుగులు చేసిన లూటుకుర్రు జట్టు విజయం సాధించింది.అలాగే అయినవిల్లి,పి.గన్నవరం జట్ల మధ్య జరిగిన పోరులో పి. గన్నవరం జట్టు విజయం సాధించింది. తుది పోరు ఈనెల 26న జరగబోయే మ్యాచ్లో నియోజకవర్గ విజేత ఎవరో తెలియాల్సిఉంది. మూడవ స్థానం కోసం అంబాజీపేట, అయినవిల్లి జట్ల మధ్య పోటీ జరిగింది. దీంట్లో అయినవిల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిఎస్డివో సురేష్ కుమార్, డిఎల్డివో ప్రభాకర్, ఎంపీడీవో కె. సత్యనారాయణమూర్తి, ఎంఈఓ 1, 2లు కె. వెంకటేశ్వరరావు,మోకా ప్రకాష్, హెచ్ఎం కదలి సాయిరామ్, స్థానిక నాయకులు సూదాబత్తుల రాము, పీడీలు పీఈటీలు పాల్గొన్నారు.

# బాలికలు... భావితరాల దీపికలు..

**అంబాజీపేట, జనవరి 24, ప్రభాతవార్త..**



బాలిక...ఈ సృష్టికి దేవుడిచ్చిన అమూల్యమైన బంగారు కానుక..అసలు బాలికలే లేకపోతే ఈ సృష్టి ఇక్కడితో ఆగిపోతుందిక...బాలికల సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందిక...ముఖ్యంగా ప్రభుత్వాలు,తల్లి దండ్రులు బాలికల పట్ల ఎంతో బాధ్యత గానూ, ప్రేమ గానూ మెలగాలిక..ఎందుకంటే సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు ఉంది కనుక..ప్రతీ ఇంటిలో బాలికలు ఉంటే ఆ ఇల్లు అవుతుంది ఆనందాల వేడుక..ప్రభుత్వాలు,చట్టాలు ఇప్పటికే బాలికా శిశు మరణాలు తగ్గించాయి ఇదో శుభ సూచిక..కానీ దేశంలో ఎంతోమంది బాలికలు బాల కార్మికులుగా మగ్గిపోతున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు రూపొందించాలి గట్టి ప్రణాళిక..ప్రతీ బాలికకు విద్య,వైద్యం అందించుటలో ప్రభుత్వాలు పోషించాలి ముఖ్య భూమిక..బాలికలపై మాన భంగాలు, హత్యాచారాలు చేసిన వారిపై చట్టాలు చేసి వారికి వెయ్యాలి కఠినమైన చురక..బాలికల సంరక్షణ బాధ్యత గురించి ప్రతీ ఒక్కరిలోనూ రావాలి కదలిక..బాలిక ఈ సృష్టికే వెలుగులు నింపే దీపిక..కనుక అంతరించిపోతే ఈ సృష్టికి తప్పదు మునక..ఎన్ని అనుకున్నా వ్యర్థం ఆనక..బాలిక లేకుంటే సృష్టికి మనుగడే లేదిక..ముఖ్యంగా తల్లిదండ్రులు బాలికల పట్ల వివక్ష చూపకూడదని నా ప్రగాఢ కోరిక..కనుక ప్రభుత్వాలు,చట్టాలు,మేధావులు బాలికల సంరక్షణ కొరకు ఇంకా మంచి ప్రణాళికలు,చట్టాలు చేసి కఠినంగా అమలు చేయాలిక..నేటి బాలికలే రేపటి భావి భారత పౌరుల వేదిక..బాలికలందరికీ నా ఆశీస్సుల అభినందన చందన మందార మాలిక..జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా...వెంకట్ పొలమూరి. అంబాజీపేట.

# మహిళా సాధికారతే ధ్యేయం.

## .మంత్రి విశ్వరూప్

**అమలాపురం,జనవరి 24, ప్రభాతవార్త**

మహిళా సాధికారతే ధ్యేయంగా వైయస్సార్ ఆసరా పథకం తోపాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ వెల్లడించారు. మంగళవారం అమలాపురం పురపాలక సంఘం పరిధిలోని జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్కాచెల్లెళ్లకు బాసట కార్యక్రమంలో భాగంగా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 79 లక్షల మంది అక్కాచెల్లెళ్లకు గత నాలుగున్నర సంవత్సర కాలంలో 25 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలో 7,98,395 పొదుపుసంఘాలుఉన్నాయన్నారు. వీటిలో 77,94, 169 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. అమలాపురం పట్టణ ప్రాంతంలో 642 గ్రూపులు ఉన్నాయని వీటిలో 6343 మంది సభ్యులుగా ఉన్నారన్నారు.వీరికి ఇప్పటికే 21 కోట్ల రూపాయలు ఆసరా పథకం కింద అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాల వలన అర్హులైన ప్రతి గృహిణి 4 నుండి 5 లక్షల రూపాయల వరకు లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు.అమ్మ ఒడి పథకం ద్వారా 15 వేల రూపాయలు అందించడం ద్వారా ప్రతి ఒక్కరికి చదువుకొనే అవకాశాలు వచ్చాయన్నారు.అదేవిధంగా నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి పరిచి విద్యాబోధనలో వినూత్నమైన మార్పులను ముఖ్యమంత్రి తీసుకొని వచ్చారన్నారు.జగనన్న విద్యా కానుక ద్వారా స్కూలు యూనిఫామ్,బూట్లు,టై, పుస్తకాలు,బ్యాగ్ ఇవ్వటం ద్వారా ఆయా వర్గాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని ముఖ్యమంత్రి ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి విశ్వరూప్ పేర్కొన్నారు. శాసన మండలి సభ్యులు కూడుపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని, అందులో భాగంగా మహిళలకు ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల ప్రజలకు వెసులుబాటు కల్పించే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తొలితిగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మెప్మా ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాల్ను మంత్రి ప్రారంభించారు.అదేవిధంగా ఆహా క్యాంటీన్ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాలుగో విడత కింద లబ్ధిదారులకు 6343 మందికి 5 కోట్ల 20 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పురపాలక సంఘం చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు,మెప్మా పీడీ ప్రియంవద, వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాధర్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, నేతలు చెల్లుబోయిన శ్రీనివాస్, వంటెద్దు వెంకన్నాయుడు, మట్టపర్తి నాగేంద్ర,కొల్లాటి దుర్గాబాయి,చిట్టూరి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిరునామా భాజపా

## - వీరన్న చౌదరి.

**సీతానగరం జనవరి 24 ప్రభాతవార్త.**

రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ అభివృద్ధి, సంక్షేమం అంటే కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమేనని రాజానగరం నియోజకవర్గ అసెంబ్లీ కౌన్సిలర్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. మండలంలో రఘుదేవపురం పంచాయతీ అవరణలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని చిన్నారులు,రైతులు, మహిళలు, వృద్ధులు ఇలా ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడేలా సుమారు 114 పదకాలు అమలు చేస్తున్నదని అన్నారు. ఈ పదకాలన్నీ ప్రజలకు వివరించే కార్యక్రమమే వికసిత భారత్ అని అన్నారు. కేంద్రం కోట్లాది రూపాయలు పేద ప్రజలకు సంక్షేమం ద్వారా అందిస్తోన్న దానిని అమలు చేసే సందర్భంలో రాష్ట్రాలు కేంద్రం పాత్రను తెలియ చెప్పకపోవడం వల్ల కొంత మంది కేంద్రం ఏమీ చేయడం లేదు అనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదేళ్లుగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక సంస్కరణలు, విదేశాలతో సత్సంబంధాలు, అంతరిక్ష ప్రయోగాల్లో ప్రగతి, రవాణా రంగంలో విప్లవాత్మకమైన అభివృద్ధి చేస్తోన్న సందర్భంగా రాబోయే అతి తక్కువ కాలంలో భారత దేశం ప్రపంచంలో అగ్రగామి దేశంగా అవతరించబోతున్నదని కావున మనమంతా కేంద్ర ప్రభుత్వానికి మన మద్దతు తెలిపి భారత్ పురోభివృద్ధిలో భాగస్వాములుగా అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందుగుమిల్లీ చంద్రలీల, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఖండవెల్లి సాయి, కార్యవర్గ సభ్యులు బాలయోగి భాజపా నాయకులు పంచాయితీ హౌసింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# దాతల కోసం.. దేవుళ్ళ ఎదురుచూపులు..

**గోకవరం జనవరి 25 ప్రభాత వార్త**

గోకవరం మండలంలోని బాబూజీపేట గ్రామ సమీపంలో రోడ్డుకి ఆనుకొని ఉన్న శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో గత 35 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతూ.. కొన్ని సంవత్సరాల క్రితం అనాధ పిల్లలకు ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యాభ్యాసాన్ని అందించిన అలాజంగి రామకృష్ణ, క్రియానంద క్రియ యోగ సాధకులు బుధవారం మీడియాతో మాట్లాడుతూ బిఎ బి ఈ డి రాజమండ్రిలో టీచర్ గా పనిచేస్తూ 1990 జనవరి నెలలో ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ పెట్టి అనాది పిల్లలకి విద్యను అందించాలని గోకవరం మండలం బాబుజి పేట సమీపంలో ఉన్న అష్టలక్ష్మి ఆలయం 10 సంవత్సరాలుగా అనాధ పిల్లలకు విద్యను అందించడం జరిగిందని అన్నారు. వినాయకుని ఆలయం నిర్మించాలని భక్తులు ముందుకొచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని దాతల దయతో మళ్లీ పునరావతం అవ్వాలని నిత్యం దీపారాధనతో ఆలయం ఉండాలని ఆలయ వ్యవస్థాపకులు రామకృష్ణ అన్నారు. 35 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ ఆలయానికి అభివృద్ధి పనులకు దాతలు ఆదుకోవాలని కరోనా సమయంలో ఆర్థిక ఇబ్బందులు వల్ల అభివృద్ధి చేయలేకపోయామని రామకృష్ణ తెలిపారు. అనాథ పిల్లలకు విద్యను బోధిస్తూ.. ఎన్నో సేవా కార్యక్రమాలను గతంలో నిర్వహించామని, తెలిపారు. ఇప్పుడు వాటన్నిటికీ అంతరాయం కలిగిందని మళ్లీ అమ్మవారి భక్తులు దాతలు ఆదుకోవాలని ఆయన కోరారు.





# తాడికోనలో నూరుశాతం కుల సర్వే పూర్తి

**అల్లవరం, జనవరి 24 (ప్రభాతవార్త) :**

మండలంలోని తాడికోన సచివాలయం పరిధిలో నూరు శాతం కుల సర్వే పూర్తి చేశారని ఎంపీడీవో కృష్ణమోహన్ తెలిపారు. తాడికోన సచివాలయం లో సిబ్బంది, వాలంటీర్స్ ప్రస్తుతం నిర్వహిస్తున్న కుల సర్వే లో జిల్లాలోనే ప్రథమంగా నూరుశాతం పూర్తి చేశారన్నారు. 547 కుటుంబాల వివరాలు యాప్ లో నమోదు చేసారు. నూరు శాతం లక్ష్యం జిల్లాలో మొదట సాధించిన సచివాలయం గా నిలిచిన తాడికోన కార్యదర్శులు రాజా, వీరబాబు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ ను వృత్తి పట్ల వారి అంకిత భావంను గుర్తించి ఈ రోజు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి బి లక్ష్మణ రావు, కార్యదర్శులు రాజా, వీర బాబు తాడికోన సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు



# గోకవరంలో ఘనంగానేషనల్ ఓటర్ దినోత్సవ కార్యక్రమం

**గోకవరం జనవరి 25 ప్రభాత వార్త**

గోకవరం అచ్చియపేటలో ఉన్న శ్రీ సీతారామ యుపి స్కూల్ ఆధ్వర్యంలో సుమారుగా 100 మంది విద్యార్థిని విద్యార్థులచే ఓటు మన జన్మ హక్కు అనే నినాదంతో.. విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి నినాదాలు చేస్తూ ఓటు మన హక్కు అంటూ తహసిల్దార్ కార్యాలయం వరకు చిన్నారులు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ.. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ ఎంఈఓ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. మనిషి మనుగాడకు ఓటు ఎంతో విలువైనదని అలాంటి ఓటును అమ్ముకోకూడదని సరైన నాయకుడికి ఓటు వేసి అభివృద్ధి దిశగా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గౌరమ్మ, పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు, పులపర్తి బుజ్జి, పంచాయతీ సిబ్బంది అబ్రహం, స్కూల్ ప్రిన్సిపాల్ విజయ రాజారత్నం, టీచర్స్ పాల్గొన్నారు.



# రహదారి భద్రత, నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలి..

## ఎంవి ఐ శ్రీనివాస్

**శంఖవరం జనవరి 24 ప్రభాతవార్త**



వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా రహదారి భద్రత, నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బొక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని కత్తిపూడి లో గల కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 35వ రహదారి భద్రత మాసోత్సవాలు ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ , ప్రమాదాలను నివారించేందుకు ద్విచక్ర వాహనము నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించేటట్లుగా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు .రోడ్డు ప్రమాదాలపై యువతకు అవగాహన కల్పిస్తూ రహదారి భద్రత, నియమ నిబంధనలు పాటించేలా చూడడంతో పాటు, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పాఠశాలలు, కాలేజీ విద్యార్థులకు, లారీ యూనియన్ ఆఫీసులలో లారీ డ్రైవరులకు, స్కూల్, కాలేజీ పిల్లలను తీసుకువెళ్లే డ్రైవర్లు్కు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని , వివిధ సమన్వయ శాఖల సహకారంతో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో వివిధ కార్యక్రమములు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. కార్యాలయం పరిధిలో గల మండలాల్లో మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు

# సంక్షేమం అభివృద్ధి అజెండాగా వైసిపి పాలన

## ప్రత్తిపాడు ఇన్చార్జి వరుపుల

**శంఖవరం జనవరి 24 ప్రభాతవార్త**

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని పత్తిపాడు వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు మండలంలోని . జగ్గంపేట కొత్తూరు. గ్రామాల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గతంలో మాదిరిగా అరకొరగా కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛనును అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేద అవ్వా తాతలకు ప్రతి నెలా ఒకటో తేదీన తలుపుతట్టి పింఛను అందించేందుకు చక్కటి వాలంటీర్ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి కోసం ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా.. రాష్ట్ర ప్రభుత్వమే గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను చేరువచేసిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, ,పర్వత వివేక్ ,మండల కన్వీనర్ నరాల శ్రీనివాస్ గొంది కొత్తపల్లి సర్పంచ్ ఈగల విజయ దుర్గ రవికుమార్ ,వజ్ర కోటం సర్పంచ్ సకురు గుర్రాజు , వైసీపీ నాయకులు ఈగల గంగ ,కోన బాబ్జి ,ఎడ్ల సత్యనారాయణ , ఈగల రాజబాబు ,అడపా సోమేశ్ సర్పంచులు ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరైనారు.



# పేదరికం విద్యార్థికి శాపం కాకూడదు

## మానవతా ఛైర్మన్ బలుసు సత్యనారాయణ

**దేవరపల్లి జనవరి24(ప్రభాతవార్త):**

సమాజంలో పేదరికం అనేది ఏ విద్యార్థికి శాపం కారాదనే లక్ష్యంతో ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నామని మండల మానవత ఛైర్మన్ మరియు శివాలయం కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ అన్నారు. పల్లంట్ల గ్రామానికి చెందిన విద్యార్థిని ఏ. నిర్మలకు ఆర్థిక సహాయం అందిస్తున్న సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఏలూరు,సి. ఆర్ .రెడ్డి ఉమెన్స్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థినికి గ్రామానికి చెందిన మానవతా సంస్థ సభ్యులు రిటైర్డ్ సి. ఆర్ .రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని ప్రసాద్ అరుణలు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిర్మలకు 40 వేల రూపాయలు కాలేజీ ఫీజు మరియు హాస్టల్ ఫీజు కట్టి తోడ్పాటునందిస్తున్న దాత ఎంతో అభినందనీయులని అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు చేయూతనివ్వడానికి మానవతా సంస్థ సభ్యులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. విద్యార్థి సహాయానికి సహకరించిన ఏలూరు మానవతా సంస్థ చైర్ పర్సన్ అడుసుమిల్లి నిర్మలకు అభినందనలు తెలియజేశారు.,ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు బలుసు విజయలక్ష్మి ,నల్లమాటి లలిత, కె .గీత తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం కోసం జనసేన టిడిపిని గెలిపించండి

## యనమల కృష్ణుడు

**తొండంగి (శంఖవరం) జనవరి 24 ప్రభాత వార్త**

అభివృద్ధి సంక్షేమం కోసం జనసేన టిడిపిని గెలిపించాలని టిడిపి పార్టీ కార్యదర్శి యనమల కృష్ణుడు కోరారు. తొండంగి మండలం లో గల పార్టీ కార్యాలయంలో బుధవారం దానవయ్యపేట, ఒంటిమామిడి పంచాయతీల నుండి వైసీపీ పార్టీ నుండి పలువురు టిడిపిలో చేరారు. కారుకొండ నాగు బుట్ట తాతారావు, నేమల శ్రీనివాస్, బుద్దాల చంటి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పార్టీలో చేరారు వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కోసం రెండు పార్టీలు అనేక జనరంజక పథకాలను రూపొందిస్తున్నాయని అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం జనసేన పార్టీలను గెలిపించాలని కోరారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని రాబోయేది తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో,చొక్కా అప్పారావు, పేకెటి హరికృష్ణ, ,వెన్నా మురళి కృష్ణ, తెలుగుదేశం జనసేన గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కామనగరువులో రైల్వేలైన్ ఏర్పాటుపై నిరసన

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త జనవరి 24**

కోటిపల్లి..నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా అమలాపురం మండలం కామనగరువు గ్రామంలో స్థల సేకరణను స్థానికులు నిరసించి రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్నారు. కామనగరువు దసరా బుల్లోడు మేజర్ డ్రైన్ ను ఆనుకుని రైల్వేలైన్ కు స్థలాన్ని సేకరించడం వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్ట పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మేజర్ గ్యాస్ పైపు లైన్ల మధ్యలో రైల్వేలైన్ కు స్థలాన్ని సేకరించే తీరును నిరసించారు. తహశీల్దార్ పరమట శ్రీపల్లవి ఆ ప్రాంతానికి చేరుకుని రైతులతో స్థానిక నాయకులతో చర్చించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజులపూడి.భీముడు, నక్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## - ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం, జనవరి 24 (ప్రభాతవార్త) :**

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం గ్రామంలో స్థానిక పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద బుధవారం నాలుగో విడత వై.ఎస్.ఆర్ ఆసరా (డ్వాక్రా రుణ మాఫీ) వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు విందు ఏర్పాటు చేసి, లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమం చూసి ఇంతకు మించి మనమేం చేయగలం అని తెలుగు దేశం పార్టీ వాళ్ళు భయపడుతున్నారని ఎద్దేవా చేసారు. ప్రతీ గడపకు తిరిగి తాము అందించిన సంక్షేమాన్ని వివరించామని, కానీ తెలుగుదేశం పార్టీ గతంలో ఏం చేసిందో వాళ్ళ నాయకులకే తెలియదన్నారు. మళ్ళీ ప్రజలను మోసం చెయ్యడానికి బూటకపు హామీలతో బయలుదేరారని విమర్శించారు. వై.ఎస్.ఆర్.ఆసరా పథకంలో నాలుగు విడతలుగా కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో రూ.41.02 కోట్లు, రావులపాలెం మండలంలో రూ.54.86 కోట్లు, కొత్తపేట మండలంలో రూ. 63.34 కోట్లు, ఆలమూరు మండలంలో రూ.60.08 కోట్లు వెరసి నియోజకవర్గంలో మొత్తం 63,330 మంది లబ్ధిదారులకు రూ.219.60 కోట్ల మేర లబ్ది చేకూర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సాకా ప్రసన్న కుమార్, బొక్కా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, ఎంపీడీవో జి. రాజేంద్రప్రసాద్, గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు బావితరాల నిర్మాతలు

**యు.కొత్తపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :**

బాలికలు బావితరాల నిర్మాతలని పిఠాపురం ఇంచార్జీ సిడిపిఓ నిహారిక అన్నారు. వాకతిప్ప జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జాతీయ బాలిక సంరక్షణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలకు వకృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించారు. బాలికలను ఎవరు తాకరాదనిఅలా తాగితే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని వివరించారు. కార్యక్రమంలో బాలిక శిశు సంరక్షణ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఎంఈఓ వేణుగోపాల్, సెక్టార్ సూపర్వైజర్ అనంతలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు ఆనందకుమార్ తదితరులు ఉన్నారు.




# మన మహిళలు లక్షాధికారులు

## ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో పూర్తిగా రుణ మాఫీ :

## మంత్రి వేణుగోపాలకృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 24 ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు వారి అభివృద్ధికి ఆసరాగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక భరోసాను కల్పిస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు ఆటోగ్రాఫి శాఖా మంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం కడియం మండలం కడియం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన నాలుగో విడత ఆసరా కార్యక్రమానికి మంత్రి వేణుగోపాలకృష్ణ, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా, అధికారులు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూడా ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ కుల మతాలు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ ఆసరా పథకం కింద 4 వ విడతలో 7,98,398 గ్రూపులోని 79 లక్షల మంది సభ్యులకు రు. 6, 395 కోట్ల రూపాయలు ఆసరా గా స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు డ్వాక్రా రుణాలను పూర్తిగా చెల్లించి ఆర్థిక భరోసాను కల్పించామన్నారు. ఒక్క కడియం మండలంలోనే గత నాలుగు విడతలుగా ఆసరా పథకం క్రింద 1538 స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లోని 15 వేల 123 మంది సభ్యులకు రు. 44 కోట్ల 23 లక్షల రూపాయలు వైయస్సార్ ఆసరా ద్వారా ఆసరాగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్క నాలుగో విడతలోనే మండలంలో రు.11 కోట్ల 5 లక్షల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో స్వయం సహాయ సంఘాల గ్రూపు సభ్యులకు పావలా వడ్డీ అందిస్తే, నేడు ముఖ్యమంత్రి జగనన్న ఆసరా పథకం ద్వారా పూర్తి రుణమాఫీ చేశారని మంత్రి పేర్కొన్నారు. మహిళల్లో ఆర్థిక చైతన్యాన్ని తీసుకొచ్చే దిశగా పీవీ నరసింహా రావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వెస్ట్ బెంగాల్లో మైక్రో ఫైనాన్స్ సిస్టం ఏర్పాటు చేసి మహిళలు పొదుపు చేసే సంస్కృతిని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో రాజానగరం శాసన సభ్యుడు జక్కంపూడి రాజా, ఎంపీడీవో కే. రత్న కుమారి డిపిఎం వై. జనార్ధన్ రావు, ఏరియా కోఆర్డినేటర్ బి. అప్పలకొండ, స్థానిక నాయకులు గిరిజాల వీర్రాజు (బాలు ) పి వీరభద్రరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యానందం...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త..**

విశ్వకర్మ యోజన పథకంను చేతివృత్తుల వాళ్ళందరూ వినియోగించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తును పెంపొందించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అన్నారు. వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కొత్తపేటలో సర్పంచ్ బూసి విజయలక్ష్మి అధ్యక్షతన చేతివృత్తుల వారికి అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ఆయా సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలూరి సత్యానందం మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న వారు, ప్రతి పంచాయతీలోని వారి వృత్తికి సంబంధించిన దరఖాస్తు పెట్టుకోవాలన్నారు. దరఖాస్తు పెట్టుకున్న చేతివృత్తుల వారందరికీ మండలంలో 15 రోజులు శిక్షణతో పాటు అనుభవ పత్రాన్నిచ్చి రూ. 15 వేల విలువ గల ఆ వృత్తి నైపుణ్యాన్ని బట్టి వృత్తికి సంబంధించిన పరికరాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వారు బ్యాంకులో లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని తీసుకోని, 18 నెలల్లో తిరిగి చెల్లిస్తే మరల వారికి రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు ఆర్థిక సహకారం అందుతుందన్నారు.ఇది కేవలం మన ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న అపూర్వ అవకాశమని ,ఈ అవకాశాన్ని చేతివృత్తుల పని వాళ్ళందరూ కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి దంగేటి సుబ్బారావు,పంచాయతి కార్యదర్శి రామన్,వాడపాలెం సర్పంచ్ సామా ఆదినారాయణ,వానపల్లి సర్పంచ్ పల్లి బీమారావు,భారతీయ జనతాపార్టీ నాయకులు గోలకోటి వెంకటేశ్వరరావు, పాలాటి మాధవస్వామి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాశ్ నారాయణ,ఉప సర్పంచులు కంఠంశెట్టి శ్రీనివాసరావు,వీరేష్,అన్యం సత్యనారాయణ, కుడూపూడి దావీదు, పంచాయతి కార్యదర్శి హరిబాబు తదితరులు పాల్గొన్నారు .





సింగూరు నుంచి నీటిని విడుదల చేసిన దృశ్యం

## సింగూరు నుంచి ఘనపూర్‌కు నీరు

**పుల్కల్, జనవరి 24 ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టునుంచి బుధవారం మంజీరా బ్యారేజీకి (ఘనపూర్ ఆయకట్టు) నీటినివిడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ సింగూరు ప్రాజెక్టు అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెన్‌కో ఔట్‌ఫ్లో 2667 క్యూసెక్కులని అధికారి వివరించారు. ప్రాజెక్టునుంచి నీటిని విడుదల చేసినందున మంజీరా పరీవాహక ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, పశువుల, గొర్రెల, మేకల కాపర్లు, చేపలవేటకు వెళ్లే వారు నదిలోకి వెళ్లకూడదని సూచించారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

### డిప్యూటీ సిఎంకు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల వినతి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కను రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. ఈమేరకు బుధవారం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి. చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు వారి మూలపెన్షన్ నుంచి 1శాతం సొమ్మును మినహాయించి పూర్తిస్థాయిలో వైద్యసదుపాయం కల్పించేందుకు పిఆర్‌సి కమిటి సూచించిన విధంగా గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 3డిఆర్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని 85శాతం పెన్షనర్లు సభ్యులు గా ఉన్న తమ సంఘ భవన నిర్మాణానికి జిహెచ్‌ఎంసి పరిధిలో వెయ్యి గజాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారావు, పబ్లిక్‌సిటీ సెక్రటరీ ప్రహల్లాద్‌రావు, నల్గొండ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు ఇందర్ సింగ్, రంగారెడ్డి అధ్యక్షులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందచేస్తున్న పెన్షనర్ల సంఘం ప్రతినిధులు

## రక్త హీనతపై తల్లిదండ్రులు అవగాహన ఏర్పరచుకోవాలి: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** రక్త హీనతపై తల్లిదండ్రులు అవగాహన ఏర్పరచుకోవాలనీ, తద్వారా పిల్లలకు ఈ లోపం లేకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 13నుంచి 18 సంవత్సరాల బాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే అందరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బుధవారం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్త హీనత లేని భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, డీఎంహెచ్‌వో డా. వెంకటి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి పాల్గొన్నారు. రక్త పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం రోజు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రక్తహీనత లేని తెలంగాణ కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాను 8 భాగాలుగా విభజించారని చెప్పారు. ఆరోగ్యకరమైన బలమైన ఆహారం తీసుకోవాలనీ, ఆకు కూరలు, పండ్లు, విటమిన్లు లభించే ఆహారం తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో ఇప్పుడు 51 వేల మందికి రక్తహీనత ఉందనీ, వచ్చే సంవత్సరానికి 20 వేలకు తగ్గించాలని సూచించారు. ప్రభుత్వం అవసరమైన మందులు తయారు చేస్తుందనీ, భవిష్యత్తులో ఎవరూ మందులు వాడే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.

### క్రికెట్ అభిమానులకు టిఎస్ఆర్టీసి శుభవార్త

## ఉప్పల్ స్టేడియంకు ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** క్రికెట్ అభిమానులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త తెలిపింది. ఉప్పల్‌లో జరిగే టెస్ట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ఎక్స్‌వేదికగా ప్రకటించారు. ఈనెల 25 నుంచి ఐదురోజుల పాటు ఉప్పల్ వేదికగా భారత్ ఇంగ్లండ్‌జట్ల మధ్య క్రికెట్ టెస్ట్ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు సిద్ధపడుతున్న అభిమానుల రాకపోకలను సులభతరం చేసేందుకు ఐదురోజుల పాటు ఉప్పల్ స్టేడియంకు 60 ప్రత్యేక బస్సులను నడపనుంది. స్టేడియం మీదుగా ఉప్పల్‌కు సాధారణ సర్వీసులతో పాటు మ్యాచ్ కోసం ఈ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతున్నట్లు సజ్జన్నార్ వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి స్టేడియంకు ప్రతీరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమై తిరిగి సాయంత్రం 7 గంటలకు స్టేడియం నుంచి బయలుదేరతాయి. మ్యాచ్‌ని వీక్షించేందుకు ఈ ప్రత్యేక బస్సులను ఉపయోగించుకోవాల్సిందిగా క్రికెట్ అభిమానులను టీఎస్ఆర్టీసీ అభ్యర్థిస్తోందని సజ్జన్నార్ తన పోస్ట్ ద్వారా ప్రకటించారు.

## టిబెట్ సమగ్రత సార్వభౌమత్వానికి కాంగ్రెస్ మద్దతు

### దురాక్రమణలు ప్రోత్సహించని పంచశీల సూత్రాలకు కట్టుబాటు

### టిబెట్ ఎంపిలకు ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రి పొంగులేటి హామీ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** టిబెట్ సమగ్రత సార్వభౌమత్వానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని టిబెట్ ఎంపిలకు ఏఐసిసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ హామీ ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో టిబెట్ ఎంపిలు తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్ లను కలిసి టిబెట్‌లో చైనా దురాగతాలను వివరించారు. చైనా దురాక్రమణ చేసిన ప్రాంతాల్లో కనీస పౌరహక్కులు కూడా లేకుండా నియంతృత్వవైఖరిని అవలంభిస్తున్నారని వారు తెలిపారు. మాట్లాడటానికి కూడా అక్కడ హక్కులేదని, పత్రికా స్వేచ్ఛ వుండదని వారు తెలిపారు. చైనా దురాక్రమణలో అత్యంత దయనీయమైన నిర్బంధాల మధ్య చైనా ఆక్రమిత టిబెట్ ప్రజలు జీవిస్తున్నారని సభ్యసమాజం ఈ చైనా పోకడను ఖండించాలని అక్కడి ప్రజల పోరాటాలకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షి మాట్లాడుతూ పంచశీలను ప్రపంచానికి నెహ్రూ బోధించారని శాంతియుత సహజీవనం కాంగ్రెస్ మూల సిద్ధాంతమని ఆమె తెలిపారు. పొరుగు దేశాలపై దురాక్రమణకు దిగకుండా సమానత్వం ఉమ్మడి ప్రయోజనాలు పెంపొందించుకోవాలనే సంకల్పం కాంగ్రెస్ పార్టీ విధానమని అన్ని రాజ్యాల ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లకు చైనా దురాక్రమణలో టిబెట్ బాధలు వివరించే పుస్తకాన్ని అందించారు.

## అత్యంత అవినీతి శాఖలో అబ్కారీ విభాగం

### ఎసిబి చీఫ్ ఆనంద్ ట్వీట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అబ్కారీ విభాగంపై ఎసిబి బాస్ సి.వి ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అత్యంత అవినీతిగా మారిన సర్కారీ విభాగాలలో అబ్కారీ శాఖ కూడా చేరిందని బుధవారం ఆయన తన ట్విటర్‌లో తెలిపారు. పోలీసు, రవాణా, రెవెన్యూ విభాగాలు ఇప్పటికే అత్యంత అవినీతి విభాగాలుగా ముద్రపడగా ఇప్పుడు అబ్కారీ కూడా ఇందులో చేరిందని ఎక్స్ వేదికగా సి.వి. ఆనంద్ తెలిపారు. ఇంతకు ముందు సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, సిటీ పోలీసు విభాగం అధిపతిగా, పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా పనిచేసి తనదైన ముద్రవేసిన ఆనంద్ అబ్కారీ విభాగంపై ఈ తరహా కామెంట్ చేయడం సంచలనం రేపుతోంది. అబ్కారీశాఖ పర్యవేక్షకుడుగా ఒక ఐఎఎస్ అధికారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి మరో ఐపిఎస్ అధికారిని సర్కారు నియమించడం తెలిసిందే. వీరిద్దరు సీనియర్ బ్యూరోక్రాట్లే కావడం గమనార్హం. ఈ క్రమంలో అబ్కారీ శాఖపై ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆ శాఖ అధికారులు జీర్ణించుకోలేక పోతున్నారు.

## యూరియా సరఫరాలో కోత

### కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వ్యవసాయ పంట భూములను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్రాలకు యూరియా సరఫరాను తగ్గించాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల్లో యూరియా వినియోగం భారీగా జరుగుతుండటంతో భూసారం తగ్గిపోతోంది. ఫలితంగా దాని ప్రభావం పంటల దిగుబడిపై తీవ్రంగా చూపుతోంది. ఈ నేపధ్యంలో రాష్ట్రాలకు సరఫరా చేసే యూరిలో కోత పెట్టనుంది. ఈ విషయాన్ని రాష్ట్రాలకు తెలియచేస్తూ సాధ్యమైనంత వరకూ వ్యవసాయంలో పంటల సాగుకు సంబంధించి యూరియా వాడకాన్ని వీలైనంత వరకూ తగ్గించేలా చూడాలని తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలను ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ ఆదేశించింది. రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రీయ ఎరువులు వినియోగించాలని సూచించింది. ఇదే సమయంలో యూరియా వినియోగం తగ్గించితే ఆమేరకు ప్రోత్సాహకాలు ఇస్తామని స్పష్టం చేసింది.

## వచ్చే బడ్జెట్లో రూ.40 వేల కోట్లు కేటాయించండి

### ఉద్యాన శాఖకు రూ. వెయ్యి కోట్లు

### ఆర్థిక శాఖకు వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రానున్న 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో వ్యవసాయానికి 40 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆర్థికశాఖకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు సమర్పించింది. ప్రస్తుత 2023-24 ఆర్థి సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేసీఆర్ సర్కార్ 26,831 కోట్ల రూపాయలను కేటాయించింది. రైతు బంధు పథకం కింద ఏడాదికి వానాకాలం, యాసంగి సీజన్లకు ఎకరానికి 10వేలరూపాయలను రైతులకు గత ప్రభుత్వం పెట్టుబడి సాయంగా అంద చేసింది. అయితే రేవంతరెడ్డి ప్రభుత్వం దాన్ని 15 వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాల్సి ఉంది. అంతేకుండా వ్యవసాయ రుణాలను 2 లక్షల రూపాయల వరకూ మాఫీ చేస్తామని మ్యానిఫేస్టోల్లో స్పష్టం చేసింది.

గత ప్రభుత్వం లక్ష రూపాయ లను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా, అంతంత మాత్రంగానే అమలు చేసింది. దాదాపు 22 వేల కోట్ల రూపాయల చొప్పున పంట రుణాలను మాఫీ చేయల్సి ఉండగా, ఐదేళ్లలో 13 వేల కోట్ల రూపాయలను మాత్రమే చేసింది. ప్రస్తుత ప్రభుత్వం వీటిని 2 లక్షల రూపాయలకు రద్దు చేయాల్సి ఉండటంతో పాటు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపా యలు, వరి పంటకు బోనస్‌గా 500 రూపా యలు ఇస్తామని వాగ్దానం చేసింది. అంతేకా కుండా ఇప్పటికే రైతు బీమా అమల్లో ఉండగా, కొత్తగా వానాకాలం నుండి పంటల బీమా పథకాన్ని కొత్తగా అందుబాటులోకి తీసుకురావా లని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. దీంతో వీటన్నింటికీ మరింత భారం కానున్న నేపధ్యంలో 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో గత బడ్జెట్ కంటే అదనంగా మరో 14 వేల కోట్ల రూపాయ లతో మొత్తం 40వేల కోట్ల రూపాయలను కేటాయించాలని వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు చేసింది. ఇక ఉద్యానవన శాఖ వెయ్యి కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, ఇందులో ఆయిల్ పామ్ సాగుకు 481 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొంది.

## శ్రీ నిధి ఎండి పదవికి ఐఎఎస్

### సర్కార్‌కు స్త్రీనిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం లేఖ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండి పదవికి ఐఎఎస్‌ను నియమించాలని స్త్రీ నిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌సింగ్ ఒక ప్రకటనలో గత కొన్ని సంవత్సరాల నుండి నాబార్డ్ రిటైర్డ్ అధికారి విద్యాసాగర్‌రెడ్డి ఎండీగా కొనసాగుతున్నారని తెలిపారు. ఆయనపై నిధుల మళ్లింపు వంటి అభియోగాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఎండీతో సహా మరో 6గురు రిటైర్డ్ అధికారులు ఉన్నత పదవుల్లో ఏళ్లతరబడి కొనసాగుతున్నారని వివరించారు. దీంతో సీనియర్ అధికారులకు పదోన్న తులు రాకుండా పదవీ విరమణ చేస్తున్నారన్నారు. అలాగే స్త్రీ నిధిలో పనిచేస్తున్న 300 మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీనిధి ఫెడరేషన్‌లో 5గురు ఎండిలు మారినా, తెలంగాణలో మాత్రం 2011సంవత్సరంనుండి ఎండిగా విద్యాసాగర్ రెడ్డిఒక్కరే వ్యవహరిస్తున్నారు. రెండేండ్ల కాంట్రాక్టుపై వచ్చిన ఆయన 2022లో పదవీ విరమణ వయస్సు దాటినా అదే పదవిలో కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రత్యేక అజెండా హైకోర్టు తరలింపు వద్దు

### ప్రచారం ప్రారంభించిన అభ్యర్థులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వచ్చే మార్చిలో జరగనున్న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ సారి గతం కంటె భిన్నంగా అత్యంత ఆసక్తికరంగా జరగనున్నాయి. మునుపు జరిగిన ఎన్నికలు న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా జరిగేవి. అభ్యర్థులు తామేం చేస్తామో చెబుతూ ప్రచారం చేసే వారు. కానీ, ఈ సారి అజెండా పూర్తిగా మారింది. ఇప్పుడున్న హైకోర్టును తరలించకుండా అడ్డుకునే వారికే ఓటు అంటూ నినాదం తెరపైకి వచ్చింది. హైకోర్టును రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేలకు తరలింపుకు నిర్ణయం తీసుకోవడంతో పాటు 100 ఎకరాలు కేటా యిస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేయడం ప్రధాన అంశంగా మారనుంది. హైకోర్టు తరలింపును ప్రస్తుత అడ్వకేట్స్ అసోసియేషన్‌తో పాటు మెజారిటి బార్ కౌన్సిల్ మెంబర్స్ సమర్థిస్తున్నారు. ఈ రెండు ప్రధాన సంఘాలు అభ్యంతరం చెప్పక పోవడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే హైకోర్టు తరలింపుపై వేగంగా నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో రెండు దఫాలు చర్చించి భూకేటాయింపులు జరిపేందుకు కృషి చేశారని అంటున్నారు. హైకోర్టుకు భూకేటాయింపులు జరపడంతో న్యాయవాదుల్లో చీలిక వచ్చింది. తరలింపును సమర్థించే లాయర్లు, వద్దనే అడ్వకేట్లుగా విభజన రేఖ ఏర్పడింది. హైకోర్టును తరలించరాదని చెబుతున్న న్యాయవాదులు ఏకంగా హైకోర్టు పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే పలు దఫాలు హైకోర్టును తరలించరాదని ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేశారు. నల్ల బ్యాడ్జీలు తరలించి నిరసన ప్రకటించారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి న్యాయవాదుల ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాక, త్వరలో జరగబోయే బార్ అసోసియే షన్ ఎన్నికల్లో హైకోర్టు తరలింపును నిలిపివేసేం దుకు కృషి చేసే వారినే గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో పోటి చేయాలని నిర్ణయం తీసుకుని ప్రచారం చేస్తున్న అభ్యర్థులు కొందరు ఇప్పటికే ఉన్నత న్యాయస్థానాన్ని తరలించకుండా అడ్డుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. అసోసియేషన్ ఎన్నికల్లో 15 పోస్టులకు ఎన్నికలు జరుగుతాయి. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మూడు కార్యదర్శులు పోస్టులు ( ఒకటి క్రీడా విభాగం ), కోశాధికారి, సంయుక్త కార్యదర్శి, 8 ఎగ్జిక్యూటివ్ కమిటి (ఈసి) పోస్టులు ఉంటాయి. ఈసీ పోస్టుల్లో ఒకటి మహిళలకు రిజర్వు చేశారు. మొత్తం 5 వేలకు పైగా సభ్యులున్నారు. ఇదిలా ఉండగా, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన భూములను హైకోర్టుకు కేటాయించరాదని సంబంధిత వర్సిటీల విద్యార్థులు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే.

## బిఆర్‌ఎస్‌ను చంపి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించిన కాంగ్రెస్

### మోడీ వద్ద మెప్పుపొందేందుకు రాహుల్ అడ్డుకుంటున్న అస్సాం సిఎం

### అద్వానీ త్యాగం గుర్తించని బిజెపి

### బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటుందనేది భ్రమ

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్‌ను చంపి ప్రజాస్వామ్యంను కాంగ్రెస్ బ్రతికించిందని, ప్రతిపక్షాల గొంతు బిఆర్‌ఎస్ నొక్కేస్తే మేం ప్రజాస్వామ్యయుతంగా అందరికి మాట్లాడే స్వేచ్ఛ ఇస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటుందని భ్రమలో ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు గతంలో సిఎంను కలిసే ఛాన్స్ లభించేది కాదు అందుకే వారు ఇప్పుడు అవకాశం కల్పించిన ముఖ్య మంత్రిని కలిసేందుకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వచ్చారని అన్నారు. తొమ్మిదేళ్ళలో దక్కని అవకాశం సిఎం రేవంత్‌రెడ్డి రెండు నెలలోనే వారికి కల్పించాడని అన్నారు. రేవంత్‌గురించి మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదు. రాహుల్‌గాంధీ న్యాయ యాత్రపై అస్సాం ముఖ్యమంత్రి ఆంక్షలు పెట్టడం మోడి మెప్పు పొందడానికే అని ఆయన ఆరోపించారు. అయోధ్య గుడికోసం అద్వాని దేశమంతా తిరిగారని రామాలయం కట్టాలని ప్రచారం చేశారని అలాంటి అద్వానిని కనీసం ఎందుకు సన్మానించలేదని ఆయన ప్రశ్నించారు. సొంత పార్టీ నేతలు అద్వాని త్యాగం గుర్తించేదు ఇక కాంగ్రెస్ నాయకుల త్యాగం గుర్తిస్తుందా అన్నారు.

## మేడారం జాతరకు చురుగ్గా ఏర్పాట్లు : గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** మేడారం సమక్క, సారక్క జాతరకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం చేపట్టిన పనుల్లో వేగం పెంచి, త్వరతగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్ అధికారులకు సూచించారు. క్యూలైనట్లు, తాగు నీరుత తదితర పనులును పర్యవేక్షించారు. మేడారంలో జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. సివిల్ పనులు మరో ఏడు రోజుల్లో పూర్తవుతాయని, రద్దీ నిర్వహణపై కేంద్రీకరించాలని పేర్కొన్నారు. జంపన్నవాగులో లోతైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా పటిష్టచర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్యం కోసం ఎక్కువ సంఖ్యలో మినీ అంబులెన్స్ వంటి వాటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు.

## లోక్‌సభ ఎన్నికల్లో యుత్‌కాంగ్రెస్ క్రియాశీలంగా పనిచేయాలి

### తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు క్రియాశీలంగా పనిచేయాలని దేశంలో 2024 ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ తెలంగాణ నుంచి రావడానికి తోడ్పడాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కోరారు. గాంధీ భవన్‌లో బుధవారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేసినవారికి సర్టిఫికెట్ ఆమెపంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ పార్లమెంట్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి ఒక యూత్ నాయ కుడిని ఇంచార్జీగా నియమిస్తామని తెలిపారు. గ్రామాల్లో యువతకు దేశంలో జరిగే పరిస్థితి తెలుపాలని కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో చేంజ్‌ఏ జెంట్లుగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పనిచే యాలని ఆమె కోరారు. 2024 లోక్‌సభ ఎన్ని కలకు దిశను నిర్ధేశనం చేశారు.



ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ నాసర్, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ పాల్గొన్నారు.

## రిజర్వాయర్లలో సోలార్ విద్యుత్ కేంద్రాలు వద్దు

### ప్రభుత్వానికి ఫిషరీస్ ఫెడరేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న వివిధ జలాశయాలపై నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయవద్దని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అటువంటి ప్రతిపాదనలను విరమించుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 130 రిజర్వాయర్లలో దాదాపు 2 లక్షల మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. వీటిపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే మత్స్యకారుల చేపల వేటకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

## మాకు న్యాయం చేయండి

### సీఎం రేవంత్‌కు తొలగించిన ఆర్టీసీ ఉద్యోగుల మొర

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించిన తమను ఆదుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికులు మొర పెట్టుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్నచిన్న కారణాలతో తమను ఉద్యోగాల నుంచి తొలగించారంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 1500 మంది కార్మికులు బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి వచ్చారు. తమ గోడు చెప్పుకునేందుకు సీఎంను కలవాలని సెక్యూరిటీ సిబ్బందిని కోరగా వారు నిరాకరించారు. సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు అన్యాయం జరిగిందనీ, న్యాయం చేయాలని కోరారు. తమ సమస్యపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలోనే ఉద్యోగాలు వస్తాయన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా కార్మికులు వ్యక్తం చేశారు.

## అణగారిన వర్గాల ఆర్థికాభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దానికి అనుగుణంగా పార్టీపరంగా నేను ప్రభుత్వ పరంగా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క విధానాలు రూపొందించి అమలు చేస్తామని ఎస్సీ ఎస్టీ, బిబిసి మైనార్టీ వర్గాల రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అధ్యక్షతన బుధవారం టిపిసిసి దళిత కాంగ్రెస్ ఓబిసిసెల్ మైనార్టీ సెల్ చైర్మన్‌లతో ఆయన సమావేశమైనారు. ఈ సమావేశంలో బిసి సెల్‌చైర్మన్ నూతి శ్రీకాంత్, డిసిసి అధ్యక్షుడు సమీరుల్లా పాల్గొన్నారు. అనతంరం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో 85శాతం మంది ఎస్సీఎస్టీ బిసి మైనార్టీలే అని ఆయన తెలిపారు. ఆ తరగతులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామిలు అమలు చేస్తాం అని ఆయన వివరించారు.

## తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు కృషి

### ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షణకు కేంద్రం నుంచి అనుమ తులు వెంటనే తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పనిచేస్తామని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి అన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నా పదవి స్వీకరణకు అందరు రావాలనికోరారు. జాతీయ స్థాయిలో పాలమూరు రంగారెడ్డి క్లియరెన్స్ చేయాల్సి వుంది దానికి ప్రాధాన్యత ఇస్తాను. ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు డిఫెన్స్‌క్లియరెన్స్ పనులు విభజనహామిలు పైస్పష్టత తీసుకొచ్చేలా కృషిచేస్తా అని తెలిపారు. తెలంగాణకు శబరీహౌజ్, పటౌడీ హౌజ్ భూమికేటాయింపులు సెంట్రల్‌మినిస్టర్‌వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వాటి కోసం ప్రయత్నిస్తామని తెలిపారు.

## నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

### విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త :** గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలను నిలుపుదల చేస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8 కి వాయిదావేసింది. నామినేటెడ్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరి నియామకానికి సంబంధించిన ఫైలును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపగా ఆమె తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్ , కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం మరోమారు విచారించింది. గవర్నర్ చర్య రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆర్టికల్ 171 ప్రకారం మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నిలిపివేయడానికి వీలుకాదని న్యాయవాది విన్నవించారు. గవర్నర్‌తన పరిధి దాటి వ్యవహరించారని తెలిపారు. వెంటనే ఆ ఇద్దరి నియామకాలను ఆమోదించాలని అభ్యర్థించారు. గవర్నర్ నియామ కంపై స్టే ఇవ్వాలని కోరారు. ఆ తర్వాత గవర్నర్ తరపు న్యాయవాది వాదిస్తూరాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం పిటిషన్‌కు విచారణార్హత లేదని విన్నవించారు. నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియామకాలకు సంబంధించి కొన్ని మార్గద ర్శకాలు ఉంటాయని, వాటి ప్రకారమే గవర్నర్ తిరస్కరించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇదిలాఉండగా , నామినేటెడ్ ఎమ్మెల్సీల ఫైలును నిరుడు సెప్టెంబర్ 19న గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

## పార్లమెంట్ ఎన్నికలపై మంత్రులతో చర్చలు

### పొంగులేటి ఇంటికి వెళ్లిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటికి బుధవారం వెళ్ళారు. పొంగులేటి ఆమెను అతిథి మర్యాదలతో సత్కరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై వారిద్దరు చర్చించారు. ముఖ్యంగా తెలంగాణలో సమకాలిన రాజకీయాలు కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితులు కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్త పరచడం అంశంపై వారిద్దరు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేలా కార్యకర్తలను తయారిస్తామని శ్రీనివాసరెడ్డి హామి ఇచ్చారు. శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు ఆమె ఆయన నివాసంకు వెళ్ళారు.

## పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగి కీలక స్థానాల్లో పనిచేసి ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లనిస్తూ ప్రభుత్వం ఉతనతర్వులు జారీ చేసింది. 1997 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఎన్ శ్రీధర్‌ను ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. అదేవిధంగా డి. అమోయ్‌కుమార్‌ను పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించగా, టి వినయ్ కృష్ణారెడ్డిని వైద్యఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న హారీష్‌ను ఆర్ అండ్ బీ జాయింట్ సెక్రటరీగా, పి కాత్యాయనీదేవిని టీఎస్ఐఆర్డీ సీఈవోగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న మరో నాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి సుశీల్‌కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమిసూనత సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# సేంద్రియ విధానంలో కూరగాయల సాగు..



మార్పుకోరుకుంటే రాదు.. ప్రయత్నం తోనే సాధ్యం అన్న మాటల్ని ఆచరణలో నిరూపించారు **అనిత.** తాను నేర్చుకరున్న విద్యను నలుగురికీ నేర్పి వందల మందిని ఉపాధిబాటలో నడిపించారు. తాజాగా ఇంటి పైనా, పాలీహౌస్ సాగుతోనూ సేంద్రియ విధానంలో కూరగాయల సాగు చేపట్టి అందరిలోనూ స్ఫూర్తి నింపుతున్నారు.

ఏదో సాధించాలనే తపన, అది పదిమందికీ ఉపయోగపడితే బాగుంటుందనే ఆలోచనలే నా ప్రయాణాన్ని, లక్ష్యాన్నీ నిర్ణయించాయి. మాది హైదరాబాద్, పది తర్వాత ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా చేశా. ఓ ఎలక్ట్రానిక్స్ సంస్థలో వివిధ పరికరాల అసెంబ్లింగ్, రిసెర్చ్ డెవలప్‌మెంట్ నిర్వహించేదాన్ని. ఆరోజుల్లో మా ప్రాంతంలో కొందరు బధిరుల్ని చూశా. ఎవరికైనా ఆధారపడకుండా బతకగలరని భావించి మాకంపెనీ సాయంతో వారికి నేర్పించా. 2001లో కొత్తగూడెంలో ఓ ప్రైవెట్ కళాశాలలో పనిచేస్తోన్న చక్రపాణితో వివాహమైంది. ఖాళీ సమయాల్లో మా అత్తగారి దగ్గర పెయింటింగ్, కుట్లు, అల్లికలు నేనూ సరదాగా నేర్చుకున్నా. తర్వాత మా వారి ఉద్యోగరీత్యా భద్రాచలంలో ఉన్నాం. అప్పుడక్కడి గిరిజనుల జీవితాలు చూసి చలించి పోయా. ఆ ఇంటి మహిళల్ని సమీకరించి కుట్లూ, అల్లికలూ నేర్పిస్తే స్వయం ఉపాధి పొందగలరనీ, తద్వారా ఆ కుటుంబాలు ఆర్థిక ఇక్కట్లను అధిగమించగలవని భావించా. మొదట ఎవరూ ఆసక్తి చూపించలేదు. దాంతో నెలకు రూ.250 స్టైపెండ్ ఇచ్చి మరీ నేర్పించా. వారు తయారు చేసిన వాటికి మార్కెటింగ్ మార్గాలు చూపించి 250 మందికి ఉపాధి కల్పించా. ఇంతలో కొవిడ్ విజృంభణతో నా భర్త పనిచేసే కాలేజీ మూతపడింది. ఉపాధి కోసం తిరిగి హైదరాబాద్ రావాల్సొచ్చింది. తర్వాత చిన్న ఉద్యోగం చేసినా బాబు చదువురీత్యా సాధ్యపడక మానేశా.

**హేళన చేసినా...** ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. రసాయనిక మందుల వినియోగంతో పండించిన పంటల దుష్ఫలితాల గురించి తరచూ మా ఇంట్లో చర్చ జరిగేది. దాంతో నేనే ఇంటికి సరిపడా కూరగాయల్ని మిద్దెపై పండించాలనుకున్నా. దీనిపై నాకు కనీస అవగాహన లేకపోవడంతో ఉద్యానశాఖలో శిక్షణ తీసుకున్నా. ఇదంతా చూసి కొందరు 'ఎందుకీ పనికిరాని పనులంటూ' హేళన చేశారు. కానీ, నేను వెనకడుగు వేయలేదు. అది మొదలు..కాలనీలో చాలామంది నన్ను అనుసరించడం సంతోషంగా అనిపించింది. ఈ క్రమలోనే మా బంధువులమ్మాయి కూరగాయల్ని మీ వరకు పండించుకోవడమే కాదు.. పాలీహౌస్ వ్యవసాయంతో ప్రజలకూ అందించొచ్చని సూచించింది. దీంతో 5 ఎకరాల విస్తీర్ణం లీజుకి తీసుకుని రూ.10 లక్షల పెట్టుబడితో సేంద్రియ పద్ధతిలో సాగు ఆరంభించా. వీటిని కొనేందుకు వివిధ కార్పొరేట్ సంస్థలు ఆసక్తి చూపించినా, లాభాలకంటే ప్రజా ఆరోగ్యమే ముఖ్యమనుకున్నా. అందుకే చౌటుప్పల్, బోయిన్‌పల్లి, మూసాపేట మార్కెట్లకూ, వివిధ కాలనీలకూ వీటిని తక్కువ ధరకే అందిస్తున్నా. బిగ్‌బాస్కెట్‌కీ సరఫరా చేస్తున్నా. ప్రస్తుతం నెలకు రూ.2లక్షల సరకుని సరఫరా చేస్తున్నా. ఇప్పటివరకూ పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చింది. ప్రతి మహిళా పెరటితోటల పెంపకంతో ఇంటిల్లిపాది ఆరోగ్యాన్నీ కాపాడుకునేందుకు గ్రామాలకు వెళ్లి పాలీహౌస్ సాగు గురించి అవగాహన కల్పిస్తా. ❑

# మనల్ని చూసే పిల్లలూ..



ఇంట్లో పిల్లలు మనం చెప్పినప్పుడు బుద్ధిగానే వింటారు. కానీ ఆచరణలో ఎంతవరకూ పెడతారనేది చెప్పలేం. సహజంగా పిల్లలు పెద్దవారిని చూసి నేర్చుకునేదే ఎక్కువగా ఉంటుంది. చిన్నారుల నుంచి మనమేమన్నా కోరుకుంటే.. అంతకంటే ముందే ఆ అలవాట్లని మనం అలవరుచుకోవాలి.

❖ చీటికీమాటికీ మనం బయట భోజనం చిరుతిళ్లవైపు మొగ్గుచూపాం అనుకోండి. పిల్లలు అదే అలవాటు చేసుకుంటారు. బదులుగా మీరు రోజూ వ్యాయామం చేస్తూ, మంచి డైట్‌ని ప్రణాళిక బద్ధంగా తీసుకుంటే పిల్లలూ దాన్నే అలవాటు చేసుకుంటారు.

❖ అసలు ఏదైనా నేర్చుకోవాలి అనే జిజ్ఞాస పిల్లల్లో కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే! అలాకాకుండా అది నేర్చుకో, అలా చేయొచ్చు కదా.. వాళ్లు చూడు ఎలా చేస్తున్నారో అంటూ ఆదేశాలను జారీ చేయడం, పోలికలు పెట్టడం సరికాదంటున్నారు నిపుణులు. ఈ వయసులో నేనేం చేయగలను అని మనం అనుకోకుండా నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూ ఉన్నారనుకోండి. పిల్లల్లోనూ అదో అలవాటుగా మారిపోతుంది.

❖ పిల్లలతో మీ చిన్ననాటి అనుభవాలని పంచుకోండి. మీరు కష్టపడి ఎదిగిన వైనం, అన్నదమ్ములతో.. అక్కాచెల్లెళ్లతో కలిసున్న తీరు వంటివన్నీ చెప్పండి. వాటిని ఆసక్తిగా వినడమే కాదు. అలాంటి అనుభవాల్లో నుంచీ పాఠాలూ నేర్చుకుంటారు. ఇంట్లో పెద్దవాళ్లతో మనం ఎంత మర్యాదగా ప్రవర్తిస్తామో.. అంత మర్యాదగా పిల్లలు మన పట్ల ఉంటారు. పెద్దవాళ్ల పట్ల మనం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మనకి దక్కేదీ అదే. ❑

## చెలి చిట్కా

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడి వస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.



# పప్పుల పొడి

**కావలసి నవి ...**
ఎండు మిర్చి- 30.
కొబ్బరి తురుము: 4,
టీస్పూన్లు ఉప్పు : తగి
నంత, చింతపండు: టేబుల్‌స్పూను, సెనగపప్పు-2,
టేబుల్‌స్పూన్లు, పెసరపప్పు, -2 టేబుల్‌స్పూన్లు,
మినపప్పు:2 టేబుల్‌స్పూన్లు, పంచదార: టీస్పూను,
నెయ్యి: 2 టీస్పూన్లు, కరివేపాకు : కొద్దిగా.

**తయారు చేసే విధానం...** బాణలిలో ఎండుమిర్చి, కొబ్బరి వేసి ఐదు నిమిషాలు వేయించిన పక్కన ఉంచాలి. తరువాత సెనగపప్పు, పెసర పప్పు, మినప్పప్పు వేసి వేయించి చల్లార నివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి. బాణలిలో నెయ్యివేసి కాగాక కరివేపాకు వేసి వేయించి పొడిలో కలిఎ నిల్వ చేయాలి. ❑



# వెదురుతో నయా ఫ్యాషన్





కాలుష్య రహితం, పర్యావరణహితం కావడంతో.. సౌందర్య రంగంలో 'వెదురు' నయా ఫ్యాషన్ మంత్రంగా మారింది. ఒకప్పుడు వెదురు అంటే ఇంటి పైకప్పు, ఫర్నిచర్ మాత్రమే గుర్తుకువచ్చేది. కానీ ఇప్పుడు అందమైన బ్యాగులు, వెదురు బుట్టలు, పర్సులు గుర్తుకొస్తున్నాయి. నేటి తరాన్ని ఆకట్టుకొనేందుకు లెదర్, ముత్యాల సొగసులని జోడిస్తున్నారు. కాలేజీ అమ్మాయిలైతే వీటిని ముచ్చటపడి మరీ వార్డ్‌రోబుల్లో చేర్చుకుంటున్నారు.








# అందానికి అద్భుత ఔషధం మునగ



మునగాకు ఆరోగ్యానికి మంచిదని తెలుసు. కానీ ఇది అందానికీ అద్భుత ఔషధమని తెలుసా ?

- చెంచా మునగపొడికి రెండు చెంచాల తేనె కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖం మీద మాస్క్‌లా అప్లై చేసి, ఆరాక కడిగేస్తే సరి. ముఖం మృదువుగా మారుతుంది.
- మునగ నూనెలో కొద్దిగా రోజ్‌హిప్ ఆయిల్, లావెండర్ ఆయిల్‌ని చేర్చి ముఖానికి రాసుకోండి. ఇందులోని స్మూతింగ్ గుణాలు చర్మాన్ని మృదువుగా, కాంతిమంతంగా చేస్తాయి. చర్మానికి లోపల నుంచి పోషణ నిచ్చి, వృద్ధాప్య ఛాయలు దరిచేరనివ్వవు.
- చెంచా మునగపొడికి, రెండు చెంచాల ఓట్స్, చెంచా తేనె చేర్చి మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకుని రుద్ది, అరగంటాగి కడిగేస్తే సరి. మృతకణాలు తొలగి, చర్మం నిగనిగలాడుతుంది.
- . మునగ పొడి, ముల్తానీ మట్టిని.. సమపాళ్లలో తీసుకొని అందులో కొన్ని చుక్కలు రోజ్‌వాటర్ కలిపి మాస్క్‌లా వేసుకోవాలి.

మునగాకులో మెండుగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, మిటమిన్లు ముఖచర్మంపై పేరుకున్న మురికిని తొలగించి, చర్మం మెరిసేలా చేస్తాయి. ❑

# చికిత్సతో తపన తగ్గుతుంది..

**ప్రశ్న** : మా అక్క శూర్పణఖలాగా తయారయ్యింది. తన కోర్కెలు తీర్చుకోవడానికి అన్నయినా, తమ్ముడయినా ఒకటే అన్నట్టు వ్యవహరిస్తోంది. మా ఆయనను వలలో వేసుకున్నది. ఆ బావకళ్లు కప్పి, మా ఆయనతో తిరుగుతున్నది. ఆయనపై అనుమానం వచ్చి ఒక కన్నేసి వారి భాగోతం కనిపెట్టాను. నేనే నేరుగా నిలదీస్తే కష్టాలు తప్పవని భయపడి మా బావకు చెప్పాను. ఆయన బయటికి వెళ్ళగానే మా అక్క తయారై మా షాపు వద్దకు వెళ్లిపోతుంది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి సినిమాలు, షికార్లకు వెళతారు. సరదాలు తీరాక మా ఆయన మా అక్కను ఇంటివద్ద దిగబెట్టి షాపుకు వెళ్ళిపోతారు. ఈ విషయాలు తెలిసిన తరువాత మా బావ ఒక రోజు బయటికి వెళ్తున్నట్టు ఇంటిలో చెప్పి వీధి చివర్లో ఉన్నారు. ఆయన అలా వెళ్ళిన అర్ధగంటకు మా అక్క అందంగా తయారై బయటికి వచ్చి ఆటో ఎక్కింది ఆ బావ దూరం నుంచి చూసి ఆమె కంట బడకుండా వెంబడించారు. ఆ విషయం నాకు చెప్పి షాపు దగ్గరకు రమ్మన్నారు. ఇద్దరం అక్కడికి చేరుకునే టప్పటికి మా అక్క, మావారు కలిసి కారులో బయలుదేరారు. ముందుగా మా బావ వెళ్లి కారుకు అడ్డంగా స్కూటర్ నిలిపి, వారిద్దరినీ నిలదీశారు. అంతలో నేను అక్కడికి వెళ్ళాను. రోడ్డుపై రగడ ఎందుకని మావారు, మా అక్క గబగబా మా షాపులోకి వెళ్లిపోయారు. నేరుగా తనగదిలో కూర్చున్నారు. నేను మా బావ వెళ్లి సున్నితంగా మాట్లాడాము. మీకు మేము ఏమి కొరత చేశాము. ఎందుకిలా తయారు అయ్యారు అంటూ ప్రశ్నించాము. మరిదిని బిడ్డలాగా భావించే మన సమాజంలో ఇంతగా ఎందుకు దిగజారావు అంటూ నేను మా అక్కను అడిగాను. మొదట ఇద్దరూ ఏదో ఒకటి చెప్పి బుకాయించే ప్రయత్నం చేశారు. ఒక గంట సేపు మాట్లాడిన తరువాత నిజం ఒప్పుకున్నారు. తెలిసో తెలియకో తప్పు చేశామని, ఇక ఒకరిని ఒదిలి ఒకరు ఉండలేమని స్పష్టంగా చెప్పారు. ఆ చర్చ చిలికి చిలికి గాలి వానయ్యింది. మా అక్క, బావ విడి విడిగాకాపురాలు పెట్టారు. మా బావ తమ ఇల్లు మా అక్కకు వదిలిపెట్టి, ఆయన మరొక అద్దె ఇంటిలో ఉంటున్నారు. మా అక్క ఒక్కతే ఇంటిలో ఉంటున్నది. ఆ వారికి ఎదురులేని స్వేచ్ఛ దొరికింది. నేను విధిలేక సర్దుకుని బ్రతుకుతున్నాను. మాకు ఒక బాబు, పాప ఉన్నారు. మా అక్కకు ఇద్దరు కూతుళ్లు ఇద్దరూ బిటెక్ చదివారు. ఒక్కరు ముంబాయి, మరొకరు బెగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఇద్దరికీ పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. విషయం తెలిసి ఎవరూ ముందుకు రావడం లేదు. సమాజం కోసం అయినా భార్యా భర్తలు ఒక ఇంటిలో ఉండమని ఎంత చెప్పినా ఆ అక్క వినడం లేదు. ఈ జన్మలో ఇక తన భర్తతో కలిసి ఉండనని చెపుతున్నది. తన కూతుళ్ల కోసం తాను మారలేనని మొండిగా వాదిస్తున్నది. కూతుళ్ళకు అవసరం అయితే వారే ఎవరినో ఒకరిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటారని అంటున్నది. ఎవరు, ఎన్ని విధాలుగా నచ్చచెప్పినా మాట వినడం లేదు. గత కొంత కాలంగా ఆమె తలనొప్పి, నిద్రలేమితో బాధపడుతున్నది. కొంత డిప్రెషన్ కూడ కనిపిస్తున్నది. మా అక్క వయసు 50 ఏళ్ళు, బావకు 55 సంవత్సరాలు. ఈ వయసులో ఆమె ఎందుకు అలా వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదు. ఆమెను మార్చడానికి తగిన మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, గుంటూరు.**




**జావాబు :** అమ్మా, మీ కుటుంబ సమస్య అర్థం అయ్యింది. మన సమాజంలో రక రకాల వ్యసనాలు ఉన్నాయి. అందులో తాగుడు, మాదక ద్రవ్యాలు, జూదం లాంటివి అందరికీ తెలుసు. అయితే శృంగార వ్యసనం ఒకటి ఉందంటే ఎవరూ నమ్మరు. సాధారణంగా అందరికీ తెలిసిన వ్యసనాలు ప్రభావం ఎలా ఉంటుందో చూస్తుంటాము. తాము వ్యసనానికి బానిస అయ్యామని తెలిసినా వారు దాని నుండి బయపడలేరు. కొందరు ప్రయత్నించి విఫలం అవుతుంటారు. అతి కొద్ది మంది కౌన్సెలింగ్ ద్వారా మారుతుంటారు. ఎక్కువ మందికి డి-అడిక్షన్ చికిత్స అవసరం అవుతుంది. వ్యసనాలకు బానిసలు అయిన వారు విపరీతంగా ప్రవర్తిస్తుంటారు. సమయానికి అది అందుబాటులోకి రాకుండా తపించి పోతారు. తమ వ్యసనాల కోసం అబద్దాలు చెప్పడం చేస్తుంటారు. దొంగ తనాలకు పాల్పడుతుంటారు. అతి కొద్ది సందర్భాలలో నేరాలకు పాల్పడుతుంటారు. అంటే వ్యసనపరులు వివేకం, విజ్ఞాత కోల్పోయి వ్యవహరిస్తుంటారన్నది అర్థం చేసుకోవాలి. అలాగే మన సమాజంలో అతికొద్ది మందిలో సెక్స్ అడిక్షన్ (శృంగార వ్యసనం) అలవాటు అవుతుంది. వీరిలో మితి మీరిన లైంగిక కోర్కెలు ఉంటాయి. వాటిని నియంత్రించుకోలేరు. ఈ సమస్యను హైపర్ సెక్సు వాలిటి, కంపల్సివ్ లైంగిక ప్రవర్తన అంటుంటారు. ఇలాంటి వారు సమాజంలో మూడు నుంచి ఐదు శాతం ఉంటారని అంచనా ఇందులో స్త్రీలకంటే పురుషులు నాలుగురెట్లు అధికంగా ఉంటారని నిపుణుల భావన. పురుషులకు ఎక్కువ స్వేచ్ఛ అనుకూలతలు ఉన్నందువల్ల వారిలో స్త్రీలకంటే ఎక్కువగా ఉంటుంది. దీనికి ప్రధానంగా హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. అలాగే ప్రవర్తన, వ్యక్తిత్వం కూడ ప్రభావం చూపుతుంది. బైపోలార్ డిజార్డర్, స్కిజో ఫ్రెనియా అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, నింఫో మ్యూనియా, తదితర మానసిక రుగ్మతలు ఉన్నవారిలో కొందరికి ఈ సమస్య కూడా ఉంటుంది. కాబట్టి మీ అక్కకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి. కొంత తీవ్రత తగ్గిన తరువాత కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

వ్యధ

# గరుడ గమన రారా !



**సాయి సూచనలను** ఇచ్చుచునే ఉంటాడు. భక్తితో కూడిన మనసు దానిని గ్రహిస్తుంది. స్వామీజీ కేశవయ్యగారు సాయి భక్తులందరకు సుపరిచితులే. ఆయన భార్యకు గత రెండు కాన్పులకు శస్త్ర చికిత్స జరిగినది. ఈ మూడవ కాన్పుకైనా శస్త్ర చికిత్స జరుగ కూడదని ఆయన వాంఛ. ఈసారి ప్రసవము మామూలుగా, సహజంగా ఉండాలని ఆయన సాయినాథుని పూజించాడు. ఒకనాటి రాత్రి స్వప్నంలో సాయిబాబా దర్శనమిచ్చి తీర్థమును ప్రసాదించారు. ఇది శుభ సూచకమైన స్వప్నము. మరొకసారి స్వప్నము. మరొకసారి స్వప్నములో ఆయన భార్య చనిపోయినది. శవమునకు బదులుగా పుష్పములు ఉన్నట్లు ఆయనకు గోచరమయ్యెను. మరొకసారి సాయి ఆయనకు స్వప్నములో కనిపించి షిరిడికి పది రూపాయలు పంపమనిరి. ధోవతుల జత కొత్తది తెప్పించి, పీలికలు చేసి దానము చేయమని సాయి సూచించారు. స్వామీజీ అదే విధముగా చేశారు. ఈ స్వప్నములన్నియు సాయిబాబా తన భార్యను మృత్యువు బారి నుండి కాపాడగలరని భావించారాయన. ప్రసవ కాలం సమీపించుచున్నది. ఒక స్వప్నములో తన భార్య చుట్టూ అగ్ని జ్వాలలు ఆవహించినట్లు, సాయి ఆకస్మాత్తుగా ప్రత్యక్షమై ఆ మంటలను చల్లార్చినట్లు కల వచ్చింది. ఇంకను మరొక రోజున స్వప్నమున సాయి ప్రత్యక్షవ్వగా, స్వామీజీ సాయి పాద పద్మములకు నమస్కరించెను. ఇది తన భాగ్యమని స్వామీజీ భావించెను. ఇక ప్రసవ దినము వచ్చినది. అది ఏప్రిల్ 21వ తేదీ. రాత్రి 3 గంటలకు ఆమెకు ప్రసవ వేదన ఆరంభమైనది. ఆమె వేదనను, ఆవేదనను స్వామీజీ చూడలేక పోయారు. 13 గంటలు ఆమె బాధను అనుభవించింది. ఆ భార్య పడుచున్న వేదనతో ఆయన భక్తికి బీటలు వారినట్లనిపించింది. సాయి ఏడి? సాయి వడి వడిగా రాడేమి? ఆ గరుడ గమనుడైన సాయి రక్షణలో నత్త వలె నడకను సాగించు చున్నాడేమి? ఇక సాయి సాయము చేయడని ఆయన నిర్ణయానికి వచ్చాడు. సాయి పటము ముందు నుంచి లేచెను. ఆ క్షణమే ఆమె సుఖముగా ప్రసవించిందన్న వార్త వచ్చినది. ఇందులో సాయి పొరపాటు, ఆలస్యము లేదు. సాయి సూచనల నిచ్చుచునే ఉన్నారు. తక్షణము సాయము చేయవలయునను కోరికను ప్రక్కకు పెట్టి, సాయి చెప్పిన ఓరిమిని పాటించాలి. ఓరిమిని బట్టే ఆ గరుడ గమనుని వేగము.



**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా స్టార్ రికార్డుల జోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా యువతి కిన్వెన్‌జెంగ్ చెలరేగింది. టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 12వ సీడ్‌గా ఉన్న 21 ఏండ్ల జెంగ్ మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా బుధవారం ముగిసిన మహిళల సింగిల్స్ రెండో క్వార్టర్స్‌లో నెగ్గి సెమీఫైనల్స్‌కు అర్హత



పొందింది. క్వార్టర్స్‌లో చైనాయువతి 6-7, 6-3,6-1 తేడాతో అన్‌సీడెడ్ రష్యా క్రీడాకారిణి అన్నా కలిన్స్కియాను ఓడించింది. ఈ విజయంతో జెంగ్ తొలిసారి గ్రాండ్ స్లామ్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన యుఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరడమే. క్వార్టర్స్‌లో నెగ్గడంతోజెంగ్ పలు రికార్డులు బ్రేక్‌చేసింది. గ్రాండ్ స్లామ్ చరిత్రలో సెమీస్‌చేరిన నాలుగో చైనాటెన్నిస్‌క్రీడాకారిణిగా నిలిచింది. అంతకుముందు జెంగ్‌జీ, లినా, పెంగ్‌షుయ్‌లు మాత్రమే ఈరికార్డుసాధించారు. అత్యంత పిన్నవయస్కురాలిగా మరో రికార్డుసాధించింది. కిన్వెన్ సెమీస్‌చేరడంతో ఆసియానుంచి పురుషులు,మహిళల గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 22 ఏళ్లకంటేముందే సెమీస్‌చేరిన నాలుగోటెన్నిస్ ప్లేయర్‌గా నిలిచింది. అంతకుముందు కజుకో సవమత్సు(జపాన్), దక్షిణకొరియాకు చెందిన చుంగ్ హియోన్, జపాన్‌కు చెందిన నవోమి ఒసాకాల తర్వాత కిన్వెన్ నిలిచింది. క్వార్టర్స్‌లో గెలిచిన జంగ్ సెమీస్‌లో ఉక్రెయిన్ ప్లేయర్ దయానా యెస్ట్రెమ్‌స్కతో తలపడుతుంది. మరో సెమీస్‌లో నాలుగో సీడ్ కోకోగాఫ్ రెండోసీడ్ డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో ఢీకొడుతుంది.

# ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌కు టీమిండియా రెడీ!

## నేడు ఉప్పల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్

ఆట




**హైదరాబాద్:** సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ సమంచేసి ఆప్ఘన్‌ను 3-0తో చిత్తుచేసిన రోహిత్‌సేన మరో పోరుకు రెడీ అయింది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నేటినుంచి తొలిటెస్టుప్రారంభం అవుతుంది. అయితే భారత్‌లో భారత్‌ను ఓడించాలంటే ఏజట్టు కయినాకష్టమే. పుష్కరాలనుంచి టీమిం డియాకు తిరుగు లేదు. చివరిగా మన జట్టు ఓడింది ఇంగ్లండ్‌చేతిలోనే. ఇంగ్లండ్ బాజ్‌బాల్ విధానం భారత్‌లోని స్పిన్ పిచ్‌లపై ఎలా పనిచేస్తుందని క్రికెట్ ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఇంగ్లండ్ ఈసారి వ్యూహాత్మ కంగా బరిలోకి దిగుతోంది. తొలిటెస్టు ప్రారంభంకు ఒకరోజు ముందే తుదిజట్టు ప్రకటించింది. ఒకే ఒక్క పేసర్‌తోముగ్గురు స్పిన్నర్లతో ఆడుతుంది. 1962 తర్వాత ఒకపేసర్‌తో బరిలతోకి దిగడం ఇదేప్రథమం. వ్యక్తిగత కారణాలపై కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం కావడంతోభారత జట్టు కూర్పుగురించే అందరి ఆలోచన. గతంలోలాగా కెప్టెన్ రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్‌లు ఓపెనర్లుగా వస్తున్నారు. గిల్ మూడోస్థానంలో వస్తాడు. కోహ్లీప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగొచ్చు. స్పిన్‌లో సమర్థవంతంగా బ్యాటింగ్‌చేస్తాడు. దీనితోశ్రేయస్ నాలుగో స్థానం సుమారు ఖరారయినట్లే. కెఎల్‌రాహుల్ ఐదోప్లేస్, కీపర్‌గా కెస్‌భరత్ తుదిజట్టులో ఉండొచ్చని అంచనా. ధ్రువ్‌జురేల్‌కూడా కీపర్‌గా అందుబాటులోఉంటాడు. ఆరోస్థానంలో భరత్, ఏడెనిమిదిస్థానాల్లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ బరిలోకి వస్తారు. మూడో స్పిన్నర్‌గా జట్టులో చోటుకోసం అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లమధ్య పోటీ ఉంది. ఇద్దరు పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు బరిలోకి వస్తున్నారు. తుదిజట్టుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్,కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లుంటారు. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఒల్లీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రెహ్మాన్ అహ్మద్,మార్క్‌వుడ్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌లుంటారు.




## ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్ జట్టు తొలిటెస్ట్‌కు రెడీ

**హైదరాబాద్:** ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్‌జట్టు భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తొలిటెస్టుమ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. ఉప్పల్ స్టేడియంలోజరిగే తొలిటెస్టుకు పిచ్‌స్పిన్‌కు అనుకూలించే ఛాన్స్ ఉందని ముగ్గురు స్పిన్నర్లకు ఫైనల్ ఎలెవన్‌లో చోటుఇచ్చింది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్‌జేమ్స్ ఆండర్సన్ తోపాటు రాబిన్సన్‌కూడా బెంచ్‌కే పరిమితం కానున్నారు. బెన్‌స్టోక్స్ సేన తరపున ఒక్కడే స్పెషలిస్టుపేసర్‌ను ఎంచుకోడం అందుకు మార్క్‌వుడ్‌ను ఎంపికచేయడం గమనార్హం. స్పిన్‌కు అనుకూలం అంచనాలతో బెన్‌స్టోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌ను తుదిజట్టులో ఉంచాడు. జాక్‌లీచ్‌కు భారత్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. అహ్మద్ రెండేళ్లక్రితమే టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. 24 ఏళ్ల టామ్ హార్ట్లీ నేటి టెస్టుతోనే అరంగేట్రంచేస్తున్నాడు. జట్టులో జోరూట్‌కూడా పార్ట్‌టైమ్ స్పినర్‌గా వచ్చేఛాన్స్ ఉంది. ఇక స్పెషలిస్టు బానయటర్లుక్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టోలు ఉన్నారు. ఆల్‌రౌండర్‌గా బెన్‌స్టోక్స్, వికెట్‌కీపర్‌బ్యాటర్ బెన్‌ఫోక్స్, ముగ్గురు స్పిన్నర్లు ఒకనకపేసర్‌తో ఉప్పల్‌లో బజ్‌బాల్‌మోగించనుంది. తొలిటెస్టుకోసం మ్యాచ్‌ముందు రోజుమాత్రమే ఇసిబి జట్టుప్రకటించింది. జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో,బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్‌వుడ్, జాక్‌లీచ్‌లుంటారు.

## పిసిబి తాత్కాలిక ఛైర్మన్‌గా షాఖవార్



**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తాత్కాలిక ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు న్యాయవాది షాఖవార్ నియమితులయానయరు. షాఖవార్ పీసీబీ ఎన్నికల కమిషనర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈనెల 20వతేదీ పీసీబీ ఛైర్మన్ పదవికి జకా అష్రఫ్ రాజీనామాచేసారు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్‌కమిటీనుంచి అష్రఫ్ వైదొలిగారు. ఆతడి స్థానాన్ని షాఖవార్ భర్తీచేయనున్నారు. పాక్ తాత్కాలిక ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ ఆదేశాలు జారీచేసారు. వచ్చేనెలలో జరగనున్న పీసీబీ ఎన్నికలవరకూ షాఖవార్ ఈ పదవిలో కొనసాగనున్నారు. పీసీబీ కొత్త అధ్యక్షుడి రేసులో పంజాబ్‌ప్రావిన్స్ తాత్కాలిక ముఖ్యమంత్రి మొహ్సిన్ నఖ్వీముందంజలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌క్రికెట్ జట్టు విషయానికి వస్తే గత కొన్నిరోజులుగా దారుణప్రదర్శన కనబరుస్తోంది. వన్డే వరల్‌నడకప్ 2023నుంచి పాకిస్థాన్ చెప్పుకోదగ్గప్రదర్శన చేయలేదు. ప్రపంచ కప్ తర్వాత ఆస్ట్రేలియా, విండీస్ పర్యటనల్లోను ఘోర ఓటమిలను చవిచూసింది.



## టెన్నిస్ స్టార్ బోపన్నకు అరుదైన రికార్డు

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్‌స్టార్ రోహాన్ బోపన్న రికార్డు సాధించాడు. పురుషుల డబుల్స్ టెన్నిస్ చరిత్రలో ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు పొందాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్‌ముగిసిన అనంతరం తాజా ర్యాంక్‌లను అధికారికంగా ప్రకటిస్తారు. ఆసీస్ ఓపెన్‌లో మెన్స్ డబుల్స్‌లో మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి రోహాన్ బోపన్న బరిలోకిదిగాడు. తన కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అయిన మూడో స్థానంతో ఈగ్రాండ్‌స్లామ్‌లోకి వచ్చాడు. తన భాగస్వామితో వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లోనూ ఈ జోడీ అదరగొట్టింది. అర్జెంటీనా జంట మాక్సిమో గొంజాలెజ్, ఆంద్రూ మోల్టెనిపై బోపన్నజోడి 6-4, 7-6 వరుస సెట్లతో ఆధిపత్యం చెలాయించారు. 46 నిమిషాలపాటు సాగిన ఈపోరులో ప్రత్యర్థికి బోపన్నజోడీ ఛాన్స్ ఇవ్వకుండా సెమీఫైనల్స్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బోపన్న ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును అందుకున్నాడు. అయితే డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించిననాలుగో భారతక్రీడాకారుడిగా రోహాన్ బోపన్న రికార్డుసాధించాడు. అంతకుముందు భారత్‌తరపున లియాండర్‌పేస్ మహేశ్‌భూపతి, సానియా మీర్జాలు ఈ ఘనత సాధించారు. సెమీస్‌కు చేరడంతో మాథ్యూ ఎబ్డెన్‌కూడా తన ర్యాంకు మెరుగుపరుచుకున్నాడు. రెండో ర్యాంక్‌కు చేరాడు.

## బంగ్లాబౌలర్ మరుఫ్‌మ్రిదాకు ఐసిసి ఝలక్

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ బౌలర్ మరుఫ్ మ్రిదాపై ఐసిసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. జనవరి 20న మాంగాంగ్ ఓవల్‌లో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో మరుఫ్ ఐసిసి నిబంధనలోని 2.5 అధికరణాన్ని ఉల్లంఘించాడు. ఈప్రకారం బ్యాటర్‌ను ఔట్‌చేసినపుడు వారిని అవమానించేలా ప్రవర్తించినా దూకుడుగా స్పందించినా అసభ్యకరమైన భాష వాడినా చర్యలు తీసుకుంటారు. భారత ఇన్నింగ్స్‌లోని 44వ ఓవర్‌లో వికెట్‌కీపర్ అరవెల్లి అవినాశ్‌ను ఔట్‌చేసిన తర్వాత మరుఫ్‌మ్రిదా వాడిన అసభ్య పదజాలంపై అంపైర్లు ఐసిసికి ఫిర్యాదుచేయగా ఆతడు తప్పును అంగీకరించడంతో విచారణలేకుండానే చర్యలు తీసుకుంది. గడచిన 24 నెలల్లో ఇది మొదటి ఉల్లంఘన కావడంతో ఒక డీమెరిట్‌పాయింట్‌ను ఆతనికి జోడించినట్లు ఐసిసి ప్రకటించింది. ఈమ్యాచ్‌లో మరుఫ్ మ్రిదా ఐదు వికెట్లు తీసినా ఇండియా ఏడు వికెట్లనష్టానికి 251 పరుగులుచేసింది. ఛేదనలో బంగ్లా టీమ్ 167 పరుగులకే కుప్పకూలింది.




## వాణిజ్యం

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ బ్యాంకు లోన్ స్కామ్..

### నిందితులకు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 24:** దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్), దాని మాజీ ప్రమోటర్లు కపిల్ వాధ్వాన్, దీరజ్ వాధ్వాన్‌పై సిబిఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. యూనియన్ బ్యాంకు నేతృత్వంలోని కన్సార్షియాన్ని రూ.34,615 కోట్ల మేర డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసగించిందన్న అభియోగాలపై సిబిఐ గతంలో కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కపిల్, ధీరజ్‌లకు ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. జస్టిస్ బేల ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయడంలో హైకోర్టు, ట్రయల్ కోర్టు ఇంకాస్త మెరుగ్గా స్పందించాల్సిందని సుప్రీంకోర్టు తెలిపింది. డిహెచ్ ఎఫ్‌ఎల్ లోన్ స్కామ్‌కు సంబంధించి సమగ్ర దర్యాప్తు జరిపిన సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌పిసి ప్రకారం 90 రోజుల దర్యాప్తు గడువు లోపు క్రిమినల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంలో విఫలమైతే నిందితులకు బెయిల్ మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 88వ రోజు సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, ట్రయల్ కోర్టు నిందితులకు కోర్టు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. దాన్ని సవాలు చేస్తూ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ తీర్పు వెలువడినట్లు తెలిసింది.




అసలేం జరిగిందంటే, డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసాలు 2019 జనవరి నుంచి వెలుగులోకి రావడం మొదలైంది. ఈ సంస్థ నిధులు మళ్లిస్తోందంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. డిహెచ్‌ఎఫ్‌ఎల్‌పై 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలంటూ కెపిఎమ్‌జి సంస్థను 2019 ఫిబ్రవరి 1న బ్యాంకులు నియమించాయి. 2015 ఏప్రిల్ 1-2018 డిసెంబరు మధ్యకాలానికి, ఆ సంస్థ ఖాతా పుస్తకాలపై సమీక్ష నిర్వహించాలని కెపిఎమ్‌జిని అప్పట్లో కోరారు. కపిల్, ధీరజ్ వాధ్వాన్‌లు దేశం విడిచిపెట్టకుండా ఉండేందుకు 2019 అక్టోబరు 18న ' లుక్‌అవుట్ సర్క్యులర్'లను బ్యాంకులు జారీచేశాయి. కెపిఎమ్‌జి నిర్వహించిన ఆడిట్‌లో రుణాలు, అడ్వాన్సులు పొందిన తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెందిన సంస్థలు, వ్యక్తులు, డైరెక్టర్ల ఖాతాలకు నిధుల మళ్లింపు జరిగిందని తేలినట్లు యూనియన్ బ్యాంకు పేర్కొంది.

## ఉద్యోగులపై మితిమీరిన నిఘా..

### అమెజాన్‌కు భారీ జరిమానా

**పారిస్, జనవరి 24:** ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌కి ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ సిఎన్‌ఐఎల్ భారీ జరిమానా విధించింది. ఉద్యోగుల పనితీరుపై మితిమీరిన నిఘా ఉంచినందున 32మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.280కోట్లు చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జిడిపిఆర్) ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై వారి అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు సిఎన్‌ఐఎల్ ఆరోపించింది. దీనిపై ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపింది. వినియోగదారులు ఆర్డర్ చేసే ఉత్పత్తుల వివరాలను నమోదు చేసే స్కానింగ్ యంత్రాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపింది. పది నిమిషాల కంటే ఎక్కువ సమయం అవి పనిచేయకుంటే యాజమాన్యానికి అలర్ట్ మెసేజ్ పంపుతాయని, వాటి ఆధారంగా ఉద్యోగి పనితీరుని విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది. దాంతోపాటు పని ప్రదేశంలో ఉద్యోగులు ఎంతసేపు ఉంటున్నారనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా నిఘా వల్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వెల్లడించింది. కాగా దీనిపై అమెజాన్ తనచర్యలను సమర్థించుకుంది. వినియోగదారులకు మెరుగైన సర్వీసులను అందించేందుకు, డెలివరీలో నిఘా వ్యవస్థ తప్పని సరిగా ఉండాలని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఉద్యోగులపై నిఘా కోసం ఈ డేటా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు.

### టెక్ మహీంద్రా లాభం 510.4 కోట్లు

**ముంబయి, జనవరి 24:** కార్పొరేట్ ఐటి సేవల సంస్థ టెక్ మహీంద్రా నికరలాభాల్లో క్షీణత నమోదయింది. నికరలాభం 510.4 కోట్లుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ పనితీరు ఎంతమాత్రం ఆశాజనకంగా లేదు. మహీంద్రాగ్రూప్ కంపెనీ అయిన టెక్ మహీంద్రా నికరలాభం 1296.6 కోట్లుగా గత ఏడాది ఉంది. అలాగే గత త్రైమాసికంలో 493.9 కోట్లుగా నమోదయింది. మొత్తం కార్యకలాపాలనుంచి రాబడులు 4.6శాతం క్షీణించి 13,101 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 13,734 కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్చేంజీలకు నివేదిక ఇచ్చింది. నిర్వహణ లాభంలో కూడా భారీ క్షీణత ఉంది. మార్జిన్ గత ఏడాది 12శాతం నుంచి 5.4శాతానికి దిగజారింది. కంపెనీ షేర్లు 3.09శాతం పెరిగి 1407.05 చొప్పున బిఎస్‌ఇలో ట్రేడ్ అయ్యాయి.

### జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఓకే!

**ముంబై, జనవరి 24:** చాలా కాలంగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆటోమోటివ్ రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్నట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన చట్టపరమైన అనుమతులు లభించాయి. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంజీ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్‌ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ సుమారు 38 శాతం వాటా మూలధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించింది. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ అనేది జెఎస్‌డబ్ల్యూ ఇంటర్నేషనల్ ట్రేడ్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. భారతదేశంలో విలీనం చేయబడిన ఎంజి మోటార్ ఇండియా ప్రాథమికంగా 'ఎంజి' బ్రాండ్ కింద ప్యాసింజర్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, విక్రయాల్లో నిమగ్నమై ఉంది. గత యేడాది నవంబర్‌లో చైనాకు చెందిన సయిక్ మోటార్, జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్‌ను ప్రకటించాయి. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎంటి మోటార్ ఇండియాలో 35శాతం వాటాను దక్కించుకుంది. ఇండియాలో ఎంజి మోటార్ వృద్ధి, పరివర్తనపై దృష్టిసారించడం, ఆటోమొబైల్స్‌లో వనరులను, కొత్త సాంకేతికతను ఒకచోట చేర్చడం అనే లక్ష్యంతో జాయింట్ వెంచర్ సంతకం చేయబడింది. స్థానికంగా సోర్సింగ్, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉత్పత్తి సామర్థ్యం విస్తరణ, గ్రీన్ మొబిలిటీకి ప్రాధాన్యతనిస్తూ విస్తృత శ్రేణి వాహనాలను ప్రవేశపెట్టడంపై దృష్టిసారించాలని నిర్ణయించారు.





## బీమా రంగంలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీమా రంగం నుంచి రానున్న కాలంలో మరికొన్ని కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ కావొచ్చని, విలీనాలు, కొనుగోళ్ల లావాదేవీలు చోటు చేసుకుంటాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. 2022-23లో బీమా రంగంలో రూ.1,930 కోట్ల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. భారత్ మెరుగైన వృద్ధి అవకాశాలు బీమా కంపెనీల నిధుల సమీకరణకు మద్దతునిస్తోందని, దీంతో బలహీన అండర్ రైటింగ్ లాభదాయకతను అవి అధిమించగలుతున్నాయని తెలిపింది. 2022-23లో బీమా రంగం చెల్లించిన మూలధనం రూ.75,300 కోట్లకు పెరిగిందని, 2021-22 నాటికి ఇది రూ.73,400 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. 2.6 శాతం వృద్ధి చెందింది. ఇదే తరహాలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు, ఐపిఒలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు, దీంతో భారత బీమా రంగం కేపిటల్ అడెక్వెసీ, ఆర్థిక సౌలభ్యత మెరుగుపడుతుందని తెలిపింది. విదేశీ బీమా సంస్థలు భారత భీమా మార్కెట్లో తమ పెట్టుబడులను కొనసాగిస్తాయని, ఇప్పటికే భారత కంపెనీలతో ఉన్న జాయింట్ వెంచర్లలో వాటా పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తాయని అంచనా వేసింది.




## అంచనాలను అధిగమించిన బజాజ్ ఆటో

**ముంబై, జనవరి 24:** బజాజ్ ఆటో నికరలాభాలు 37శాతం పెరిగాయి. మార్కెట్ అంచనాలను సైతం అధిగమించాయి. దేశీయ మార్కెట్‌లో జరిగిన టూ వీలర్ అమ్మకాలు ఎగుమతులు తగ్గినా కొంత మద్దతునిచ్చాయి. కంపెనీ నికరలాభం 37శాతం పెరిగి 2042 కోట్లుగా ఉంది. మార్కెట్ సర్వే ప్రకారంచూస్తే 1932 కోట్లు వస్తుందన్న అంచనాలను అధిగమించింది. రాబడులు 30శాతం పెరిగి 12,113.5 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 11,777 కోట్లుగా ఉంది. నిర్వహణ లాభం కూడా 37 శాతం పెరిగి 2430 కోట్లకుచేరింది. గతంలో ఈ లాభం 2285కోట్లుగా మాత్రమే ఉంది. నిర్వహణ మార్జిన్ కూడా 19.07శాతం నుంచి 20.05శాతానికి పెరిగింది. దేశీయ మార్కెట్లలో టూవీలర్ సేల్స్ భారీగా పెరిగాయి. బజాజ్ ఆటో టూవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 10.4 లక్షల యూనిట్లు ఈ త్రైమాసికంలో అమ్మకాలు జరిగాయి. దేశీయంగా అమ్మకాలు 44 శాతం పెరిగితే ఎగుమతులు 3శాతం దిగజారాయి. త్రీవీలర్ బిజినెస్‌లో కూడా దేశీయ డిమాండ్ భారీగానే ఉంది. మొత్తం త్రీవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 1.61 లక్షల యూనిట్లకు చేరాయి. ఈ త్రైమాసికంలోనే 38శాతం పెరిగాయి. ఎగుమతులు మాత్రం 12శాతం క్షీణించాయి. ఇపుడు విద్యుత్ త్రీవీలర్లకు డిమాండ్ పెరగడంతో ఆ రంగంవైపు బజాజ్ ఆటో ఫోకస్ పెంచింది. త్రైమాసిక ఫలితాలు ఆశించినస్థాయిలో ఉండటంతో బజాజ్ ఆటో 1.55శాతం షేర్లు పెరిగి 7205.75 చొప్పున ట్రేడ్ అయ్యాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ ఒకటిశాతం పెరిగితే బజాజ్ 1.55 శాతం పెరిగింది.



## వేడుక్కుతున్న డిస్నీ-రిలయన్స్ డీల్..


**ముంబై, జనవరి 24:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ సోనీ గ్రూపుల భారతీయ వ్యాపార విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత ఇప్పుడు డిస్నీ స్టార్ రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్‌పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది డిస్నీ విలువపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కోసం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్




ద్వారా 1.5 బిలియన్ డాలర్ల సబ్-లైసెన్సింగ్ ఒప్పందంపై వివాదం రిలయన్స్ డిస్నీ స్టార్‌ను డౌన్ గ్రేడ్ చేయడంపై ఆందోళన రేకెత్తించింది. డిస్నీ స్టార్‌తో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఐసిసి ఒప్పందం సందిగ్ధంలో ఉంది. డిస్నీ స్టార్ 2024 నుంచి 2027 వరకు భారతదేశం కోసం ఐసిసి టివి, డిజిటల్ హక్కులను 3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే. సబ్-లైసెన్స్‌కు బదులుగా డిస్నీకి అవసరమైన బ్యాంకు గ్యారెంటీని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వలేదని ఇటీవల నివేదించబడింది. సోనీ-జెడ్ విలీన వివాదాన్ని ఐసిసి టివి డీల్‌కు సంబంధించిన డిస్నీ స్టార్ వాల్యుయేషన్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపే దృష్ట్యా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిశితంగా పరిశీలిస్తోందని సోర్సెస్ తెలిపింది. డిస్నీ స్టార్ కోసం రిలయన్స్ రెండు వాల్యుయేషన్ అవుట్‌లుక్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు కంపెనీలు కామెంట్ చేసేందుకునిరాకరించాయి. ఇటీవల రిలయన్స్-డిస్నీ భారతీయ వ్యాపార విలీనానికి గ్లోబల్ ఎంటర్‌లైన్‌మెంట్ కంపెనీ వాల్ట్ డిస్నీతో నాన్-బైండింగ్ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందంలో 51శాతం నగదు చెల్లింపు రూపంలో మిగిలిన 49శాతం వాటా బదిలీ ఉంటుంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు, ఆయా షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి బుధవారం కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 689.76 పాయింట్లు పెరిగి 71,060.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 215.15 పాయింట్లు పెరిగి 21,453.95 పాయింట్ల పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.12గా ఉంది. టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లోనే ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.88 డాలర్ల వద్ద, బంగారం ధర 2033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోనీతో డీల్ రద్దవ్వడంతో మంగళవారం నష్టాపోయిన జీ ఎంటర్‌టైన్ మెంట్ షేర్లు ఇవాళ కాస్త కోలుకున్నాయి. ఎన్ఎస్ఇలో జీ షేర్లు 6.28 శాతం పెరిగి 165.75 వద్ద ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.